



మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162



విలేకరులు కావలెను

(నంది) తెలుగు పత్రికలో పని చేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్న వారికి ఆహ్వానం పలుకుతుంది

సంప్రదించాల్సిన చిరునామా

సెల్ : 9849499960,9059696959



ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 190 | ఆదివారం 06-07-2025 | పేజీలు : 12 | వెల-3


## క్వాంటమ్‌తో నవశకం



క్వాంటమ్ వ్యాలీతో
సరికొత్త విప్లవానికి నాంది
క్వాంటమ్ పరిశ్రమను
శాసించే దిశగా ఏపీ
వైద్య, సాంకేతిక రంగాల్లో
చరిత్రాత్మక మార్పులు
ఈ టెక్నాలజీతో మారనున్న
దేశ ముఖచిత్రం



# అమరావతికి మరో 20,494 ఎకరాలు

భూసమీకరణకు ప్రభుత్వం నిర్ణయం
4 అంతర్జాతీయ కన్వెన్షన్ కేంద్రాలు
హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్‌కు ఆమోదం
ప్రభుత్వ ఆఫీసులు, ప్రైవేటు సంస్థలకు భూమి
రాజధాని పనులకు కృష్ణా నుంచి ఇసుక
అల్లూరి, అమరజీవి స్మారక చిహ్నాలు
చంద్రబాబు అధ్యక్షతన సీఆర్‌డీఏ అథారిటీ
సమావేశంలో 7 అంశాలకు ఆమోదం

రాజధాని అమరావతిలో 20,494 ఎకరాలను భూసమీకరణ ప్రక్రియ ద్వారా తీసుకోవాలని ప్రభుత్వం నిర?యించింది. శనివారం ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సీఆర్‌డీఏ 50వ అథారిటీ సమావేశంలో రాజధాని నిర్మాణానికి సంబంధించి కీలక నిర?యాలు తీసుకున్నారు. మొత్తం ఏడు అంశాలకు ఆమోదం తెలిపారు. పల్నాడు జిల్లా అమరావతి మండలంలోని వైకుంఠపురం, పెదమద్దూరు, యండ్రాయి, కార్లపూడిలేమల్లే, గుంటూరు జిల్లా తుళ్లూరు మండలంలోని వడ్డమాను, హరిశ్చంద్రపురం, పెదపరిమి గ్రామాల్లో భూసమీకరణ చేయాలని నిర?యించారు. మందడం, రాయపూడి, పిచుకులపాలెంలో ఫైనాన్స్, స్పోర్ట్స్ సిటీలోని దాదాపు 58

## చదువు కోసం కమిషనర్‌ను వేడుకున్న చిన్నారులు...

చలించిపోయిన మంత్రి నారా లోకేశ్



చదువు చెప్పించాలని
కమిషనర్‌ను వేడుకున్న
నెల్లూరు చిన్నారులు
వారి దీనస్థితిపై స్పందించిన
మంత్రి నారా లోకేశ్
పిల్లల విద్యాభ్యాసానికి
ఏర్పాట్లు చేయాలని
అధికారులకు ఆదేశం
పేదరికాన్ని జయించే
ఆయుధం చదువేనని వ్యాఖ్య
చిన్నారుల కలలు సాకారం
చేసేందుకు అండగా
ఉంటామని హామీ



## సీతక్కకు బెదిరింపు లేఖ.

మంత్రి సీతక్కకు బెదిరింపు లేఖపై తీవ్ర దుమారం
వారం క్రితం వైరల్ అయిన మావోయిస్టుల పేరిట లేఖ
తాజాగా తెరపైకి వచ్చిన మరో సంచలన లేఖ
ఆ లేఖ తాము రాయలేదని స్పష్టం చేసిన మావోయిస్టు పార్టీ





# కీలక శాఖలో సెటిల్మెంట్లు, దందాలు..

మంత్రి నివాసమే ఆయన అడ్డా
కీలక శాఖలో సెటిల్మెంట్లు, దందాలు.. పోస్టింగ్‌లపై బేరసారాలు, వసూళ్లు
రూ.50 కోట్లతో డెస్క్ టాప్‌లకు 'టెండర్'.. నచ్చిన కంపెనీకే దక్కేలా పావులు
సంబంధిత అధికారికి 'పోస్టింగ్' ఆఫర్.. ఈ వ్యవహారంపై ఇప్పటికే 'నిఘా' నివేదిక

గోదావరి జిల్లాలకు చెందిన సూర్యాభాయ్ అక్కడ పెద్ద రింగ్ మాస్టర్. గతంలో ఒక సీనియర్ నేత అనుచరుడిగా ఉండేవాడు. తూర్పు గోదావరి జిల్లాలో పలు ఇసుక ర్యాంపులు తన నియంత్రణలోనే పెట్టుకున్నాడు. ఇసుక అక్రమ రవాణాలో రింగ్ మాస్టర్‌గా వ్యవహరిస్తూ... లారీలను అడ్డుకుంటే మిమ్మల్ని తొక్కించేస్తా అంటూ స్థానికుల్ని బెదిరించిన చరిత్ర అతనిది! అలాంటి వ్యక్తికి ప్రస్తుత ప్రభుత్వంలోని ఒక



# ఆత్మీయ భరోసా ఇంకెప్పుడు?

ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూస్తున్న అర్హులు
- జిల్లాలో 19,082 మంది గుర్తింపు

ఈ వర్షాకాలానికి సంబంధించి పంటల సాగుకు భూమి కలిగిన ప్రతీ రైతుకు రాష్ట్రప్రభుత్వం రైతు భరోసా పేరిట ఎకరాకు ఆరువేల రూపాయల చొప్పున బ్యాంకు ఖాతాలకు పెట్టుబడి సాయం అందజేసింది. జిల్లాలో ఈ పథకం కింద 1.21 లక్షల మందికి పైగా రైతులు లబ్ధి పొందారు. దీంతో రైతులు పంటల సాగులో బిజీగా మారారు. మరో వైపు భూమి లేని నిరు పేదలకు ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూస్తున్నా రు. అర్హుల జాబితా ఇప్పటికే రూపొందించినా ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన లేకపోవడంతో అర్హులు నిరాశ చెందుతున్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు...

కరపత్రాలతో ప్రజల్లోకి వెళ్లిన మంత్రి అచ్చెన్నాయుడు



'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు
శ్రీకాకుళం జిల్లాలో ఇంటింటికీ వెళ్లి ప్రజలతో ముఖాముఖి
కూటమి ప్రభుత్వ ఏడాది పాలన విజయాలను వివరించిన మంత్రి
సూపర్ సిక్స్ హామీలను దాదాపుగా నెరవేర్చామని వెల్లడి
రాష్ట్రానికి పరిశ్రమలను తిరిగి తీసుకువస్తున్నామని స్పష్టీకరణ

**బొమ్మాలి చీఫ్ బ్యూరో జూలై 5 నంది పత్రిక** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రజల్లోకి వెళ్లారు. ప్రభుత్వం చేపట్టిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ఆయన శ్రీకాకుళం జిల్లా, కోటబొమ్మాళి మండలంలోని చిన్న బమ్మిడి గ్రామంలో పర్యటించారు. ఈ సందరరేగా మంత్రి స్వయంగా ఇంటింటికీ తిరుగుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో చేసిన అభివ ృద్ధి పనులను ప్రజలకు వివరించారు.

# అర్జెంటీనాలో అడుగుపెట్టిన ప్రధాని మోదీ..

అర్జెంటీనా పర్యటనకు వెళ్లిన
ప్రధాని నరేంద్ర మోదీ
బ్యూనస్ ఎయిర్స్‌లో ప్రవాస
భారతీయుల ఘన స్వాగతం
'మోదీ-మోదీ' నినాదాలతో
హోరెత్తించిన హోటల్ ప్రాంగణం
57 ఏళ్ల తర్వాత అర్జెంటీనాకు
వెళ్లిన భారత ప్రధాని



## మంగళగిరి ఎయిమ్స్ లో ర్యాగింగ్... 13 మందిపై కఠిన చర్యలు

మంగళగిరి ఎయిమ్స్‌లో ర్యాగింగ్‌పై కఠిన చర్యలు
13 మంది సీనియర్ విద్యార్థులను దోషులుగా నిర్ధారణ



# అమరావతికి మరో 20,494 ఎకరాలు

ఎకరాల్లో హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్, మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణానికి ఆర్ఎఫ్‌పీని ఆహ్వానించేందుకు అనుమతించారు. అలాగే అమరావతిలో నిర్మించే ఫైవ్‌స్టార్ హోటళ్లకు సమీపంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం సీఆర్‌డీఏ చేసిన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. మందడంలో వివంతా, హిల్టన్ హోటల్స్, తుళ్లూరులో హయత్, లింగాయపాలెం నోవాటెల్ సమీపంలో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి రెండున్నర ఎకరాల చొప్పున కేటాయిస్తూ నిర?యం తీసుకున్నారు.

**ఇసుక డీసిల్టేషన్‌కు అనుమతి** రాజధాని అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనులకు క ృష్ణా? నది నుంచి ఇసుకను డ్రెడ్జింగ్ చేసుకునేందుకు సీఆర్‌డీఏ అథారిటీ సమావేశంలో అనుమతి మంజూరు చేశారు. ప్రస్తుతం రాజధానిలో రూ.49,040 కోట్ల విలువైన పనులు జరుగుతుండటంతో రానున్న రెండేళ్లలో వివిధ ప్రాజెక్టులకు 160 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరమవుతుందని సీఆర్‌డీఏ అంచనా వేసింది. రాజధాని నిర్మాణానికి అవసరమయ్యే ఇసుకను ప్రకాశం బ్యారేజీ ఎగువన డీసిల్టింగ్ చేసుకునేందుకు అనుమతివ్వాలని జలవనరుల శాఖను కోరింది. రెండేళ్ల పాటు రాజధాని ప్రాజెక్టులకు అవసరమైన ఇసుకను తవ్వుకునేందుకు సమావేశంలో అనుమతించారు. ఇసుక డీసిల్టేషన్ ప్రక్రియకు రూ.286 కోట్ల మేర వ్యయం కానున్నట్లు అధికారులు తెలిపారు.

**వివిధ సంస్థలకు భూకేటాయింపులు** అమరావతి రాజధానిలో వివిధ సంస్థలకు భూకేటాయింపులపై మంత్రుల సబ్ కమిటీ తీసుకున్న నిర?యాలకు సీఆర్‌డీఏ అథారిటీ సమావేశంలో ఆమోదం తెలిపారు. సీబీఐకు 2 ఎకరాలు, జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాకు 2 ఎకరాలు, స్టేట్ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు 5 ఎకరాలు, ఆంధ్రప్రదేశ్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్‌కు 0.495 ఎకరాలు, పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీకి 12 ఎకరాలు, ఎంఎస్‌కే ప్రసాద్ ఇంటర్నేషనల్ క్రికెట్ అకాడమీకి 12 ఎకరాలు కేటాయించేందుకు అంగీకరించారు. అలాగే ఆదాయ పన్ను శాఖకు 2 ఎకరాలు, ఏపీ గ్రామీణ బ్యాంక్‌కు 2 ఎకరాలు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు 0.40 ఎకరాలు, ఎస్‌బీఐకి 0.50 ఎకరాలు, కిమ్స్ ఆసుపత్రి, మెడికల్ కళాశాలలకు 25 ఎకరాలు, బీజేపీ కార్యాలయ నిర్మాణానికి 2 ఎకరాలు, బాసిల్ ఉడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు 4 ఎకరాలు కేటాయించేందుకు ఆమోదం తెలిపారు. గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, అంబికా గ్రూప్‌లకు గతంలో కేటాయించిన 1.40 ఎకరాలను రద్దు చేస్తూ నిర?యం తీసుకున్నారు. మంగళగిరి సమీపంలో ఈ-15 రహదారిపై నాలుగు లేన్ల ఆర్ఓబీ నిర్మాణానికి ఆమోదం తెలిపారు.

**అల్లూరి, అమరజీవి స్మారక చిహ్నాలు** రాజధాని అమరావతిలో స్ఫూర్తి ప్రదాతల స్మారక చిహ్నాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు, అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలను ఏర్పాటు చేయాల్సిందిగా అధికారులకు సూచించారు. వివిధ ప్రాంతాల్లో నిర్మించే ఎకో పార్కులకు మంచి పేర్లు పెట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కొత్త ప్రాజెక్టుల కోసం అధికారులు ఎలాంటి భేషజాలు లేకుండా ప్రయత్నాలు చేయాలని సూచించారు. అమరావతి రాజధాని రాష్ట్ర ప్రజల సెంటిమెంట్ అని, గతంలో రాష్ట్ర సచివాలయాన్ని రికార్డు సమయంలో నిర్మించామని, అదే స్ఫూర్తితో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అమరావతిలో ఎయిర్‌పోర్టు నిర్మాణం విషయంలో కేంద్రంతో సంప్రదింపులు చేయాలని అధికారులకు సూచించారు. రాజధానిలో నిర్మించతలపెట్టిన ఏ ప్రాజెక్టూ ఆలస్యం కాకుండా చూడాలన్నారు. కొత్తగా వచ్చే ప్రాజెక్టులకు అనుమతులను త్వరితగతిన ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. నిర్మాణ పనులు సరిగా చేయని సంస్థలకు నోటీసులిచ్చి వివరణ తీసుకోవాలని, గడువులోగా పూర్తి చేసేలా నిర్దేశించాలని చంద్రబాబు సూచించారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, సీఆర్‌డీఏ ఏడీసీ, ఆర్థిక శాఖ, సీసీఎల్ఏకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. అనంతరం మంత్రి నారాయణ సీఆర్‌డీఏ అథారిటీ సమావేశంలో తీసుకున్న నిర?యాలను వెల్లడించారు.

**రాజధానికి భూములివ్వం** పొన్నెకల్లు గ్రామసభలో ఆందోళన రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చే ప్రసక్తే లేదని గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామ రైతులు తేల్చి చెప్పారు. శనివారం తాడికొండ మండలం గరికపాడు, పొన్నెకల్లు, నిడుముక్కల గ్రామాల్లో ల్యాండ్ పూలింగ్ రెండో దశకు సంబంధించి గ్రామ సభలను నిర్వహించారు. పొన్నెకల్లు గ్రామసభను రద్దు చేయాలని రైతులు ఆందోళనలు చేపట్టారు. ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, ఆర్‌డీవో శ్రీనివాస్, ఇతర అధికారులు స్టేజ్‌పైకి రాగానే రైతులు ఒక్కసారిగా అక్కడికి వచ్చి గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. రైతులు శాంతించకపోవడంతో తాత్కాలికంగా గ్రామసభను రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.

**క్యాన్సర్ బాధిత కార్యకర్తకు సీఎం వీడియో కాల్**

**చంద్రబాబును చూడాలన్న కోరిక మేరకు ఫోన్** క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న టీడీపీ కార్యకర్త కోరికను సీఎం చంద్రబాబు తీర్చారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గం మోరంపూడి జంక్షన్‌కు చెందిన ఆకుల క ృష? క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. క ృష? తొలి నుంచీ టీడీపీ అభిమాని. చంద్రబాబు అంటే అమిత ఇష్టం.

తన ఆరోగ్యం క్షీణిస్తుండటంతో చంద్రబాబుతో ఒక్కసారైనా మాట్లాడాలని క ృష? కోరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న చంద్రబాబు శనివారం స్వయంగా క ృష?కు వీడియో కాల్ చేసి మాట్లాడారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, అన్ని విధాల ఆదుకుంటామని క ృష? కుటుంబానికి భరోసా ఇచ్చారు. చంద్రబాబు ఫోన్ చేయడంపై క ృష? సంతోషం వ్యక్తం చేశారు.

# సూర్యా భాయ్ దందా

కీలక మంత్రి ఆశ్రయమిచ్చారు. అతను తన పరిధిని గోదావరి జిల్లాలను దాటి అమరావతికి విస్తరించుకున్నాడు. ఎక్కువ సమయం మంత్రి ఇంట్లోనే ఉంటూ అమాత్యుడి ఆదాయం కోసమే పనిచేస్తుంటాడనే పేరుంది. ఆ శాఖకు సంబంధించిన బదిలీలు, సెటిల్మెంట్లను అతనే చూసుకుంటున్నాడు. ఇప్పుడు రూ.50 కోట్ల కొనుగోళ్ల ప్రాజెక్టు తాను చెప్పిన వాళ్లకే దక్కేలా చేసేందుకు సూర్యా భాయ్ రంగంలోకి దిగాడు. 'ఈ డీల్ చేస్తే మనకు మంచి లాభం వస్తుంది' అని మంత్రిని ఒప్పించాడు. అదే సమయంలో ఆ శాఖలోని కీలక అధికారికి కూడా 'ఆఫర్' ఇచ్చాడు. "ఆ కొనుగోలు ప్రాజెక్టు మాకు ఇవ్వండి. బాగా కీలకమైన పోస్టింగ్ మీకు ఇప్పిస్తా" అని బేరం పెట్టుకున్నట్లు తెలుస్తోంది.

**ఏమిటీ డీల్...** టెక్నాలజీకి అధిక ప్రాధాన్యం ఇచ్చే చంద్రబాబు పాలనలో ఒక శాఖ... కంప్యూటర్ స్థాయి నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) వినియోగం దిశగా దూసుకెళుతోంది. అంతకుముందే రాష్ట్రంలోని 26 యూనిట్ల పరిధిలోని 1019చోట్ల కంప్యూటర్లు పెట్టి మొత్తం సమాచారాన్ని ఆన్‌లైన్‌లోకి తెచ్చింది. అయితే... గత ప్రభుత్వం ఆ వ్యవస్థను దాదాపు నీరు గార్చేసి తిరోగమనంలోకి తీసుకెళ్లింది. కూటమి ప్రభుత్వం ఏర్పడగానే మొత్తం కంప్యూటర్లను మార్చాల్సి ఉందని, సుమారు రూ.50 కోట్లు ఖర్చు అవుతాయని కీలకశాఖలోని ఉన్నతాధికారులు ప్రతిపాదనలు పంపారు. అందుకు కేంద్రం నుంచి రూ.40 కోట్లు రాగా రాష్ట్ర ప్రభుత్వం మరో 10కోట్లు ఇచ్చింది. ఈ మొత్తంతో భారీ సంఖ్యలో డెస్క్‌టాప్ కంప్యూటర్ల కొనుగోలుకు ఆ శాఖలోని టెక్నికల్ విభాగం ప్రక్రియ మొదలు పెట్టింది. ఇదే అవకాశంగా భావించిన లాబీయిస్ట్ సూర్యా భాయ్... కీలక మంత్రికి మంచి ఆఫర్ ఉందని చెప్పాడు. డెస్క్‌టాపల కొనుగోలు ఆర్డర్ హైదరాబాద్‌కు చెందిన ఒక కంపెనీకి ఇప్పిస్తే ప్రతిఫలం భారీగా ఉంటుందని ఆశ పెట్టాడు. సంబంధిత కంపెనీ ప్రతినిధులను మంత్రితో మాట్లాడించి డెస్క్‌టాపల కొనుగోలు వ్యవహారాలు చూసే అధికారిని సైతం లైన్‌లో పెట్టాడు. ఆ మంత్రి కూడా సంబంధిత అధికారితో మాట్లాడి... ఎలాగైనా తాను సిఫారసు చేసిన కంపెనీకి డెస్క్‌టాప్ కంప్యూటర్ల ఆర్డర్లు ఇవ్వాలని ఒత్తిడి చేశారు.

**ఆ అధికారికి పోస్టింగ్ ఆశ...** ప్రధాని మోదీతో సైతం పేరు పెట్టి పిలిపించుకునే... రాష్ట్ర ప్రభుత్వంలోని ఒక పవర్‌ఫుల్ నాయకుడిని ఆ అధికారి గతంలో బాగా ఇబ్బంది పెట్టారు. అప్పటి నుంచి ఆ అధికారిపై ఆ నాయకుడు కోపంగా ఉన్నారు. ఈ క్రమంలో ఆ ఆఫీసర్‌కు మంచి పోస్టింగ్ కూడా దక్కడంలేదు. అదే సమయంలో... తాము సూచించిన కంపెనీకి డెస్క్‌టాపల కొనుగోలు ఆర్డర్ ఇస్తే, 'మంచి పోస్టింగ్' ఇస్తామంటూ మంత్రి తరఫున సూర్యా భాయ్ ఆఫర్ ఇచ్చినట్లు తెలిసింది. ఇప్పుడు ఆ శాఖలో ఇదో పెద్ద చర్చనీయాంశంగా మారింది. నిజానికి... ఆ మంత్రి వ్యవహారం ఇప్పటికే ప్రభుత్వ పెద్దల ద ృష్టిలో పడిం ది. శాఖలో ఓ మోస్తరు హోదా ఉండే అధికారుల బదిలీలను కూడా చేయించుకోలేకపోయారు. పోస్టింగ్‌లకు 'ధర' నిర?యించారని సమాచారం అందడంతో... ప్రభుత్వం ఈ విషయంలో నిక్కచ్చిగా వ్యవహరించింది. మరోవైపు... సదరు మంత్రి ఇటీవల దుబాయ్ పర్యటనలూ చేస్తున్నట్లు సమాచారం అం దింది. ఈ నేపథ్యంలో... 'డెస్క్‌టాప'ల డీల్ మాట ఎలా ఉన్నా సదరు అధికారికి మాత్రం మం చి పోస్టింగ్ లభించే అవకాశమే లేదని చెబుతున్నారు. సూర్యా భాయ్ వ్యవహారంపై నిఘా విభా గం ఇప్పటికే ప్రభుత్వానికి నివేదిక ఇచ్చినట్లు తెలిసింది.

# క్వాంటమ్‌తో నవశకం

భారత్‌లో ఇప్పుడు ఎక్కడ చూసినా క్వాంటమ్ కంప్యూటింగ్ పేరు మార్మోగిపోతోంది. భవిష్యత్తులో క్వాంటమ్ పరిశ్రమను భారత్ శాసించబోతుందా.. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయనున్న క్వాంటమ్ వ్యాలీతో దేశ, రాష్ట్ర ముఖచిత్రమే మారనుందా..? అనే ప్రశ్నలకు అవుననే సమాధానం వినిపిస్తోంది. దేశంలోనే మొట్టమొదటి క్వాంటమ్ వ్యాలీని అమరావతిలో ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం తీసుకున్న నిర?యాన్ని గేమ్ చేంజర్‌గా నిపుణులు అభివరి?స్తున్నారు. ఈ క్వాంటమ్ వ్యాలీ అందుబాటులోకి వస్తే టెక్నాలజీ రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు జరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. మన దేశ సైబర్ సెక్యూరిటీ వ్యవస్థ ఎవరూ ఛేదించలేనంత పటిష‘ంగా మారుతుందని, వైద్య రంగంలో నయంకాని ఎన్నో రోగాలకు వ్యాక్సిన్లు, మందులు అందుబాటులోకి వస్తాయని, వాతావరణంలోని మార్పులను, ప్రక ృతి వైపరీత్యాలను కూడా ముందే పసిగట్టవచ్చని, దేశ రక్షణ కోసం శక్తిమంతమైన ఆయుధాలను అభివ ృద్ధి చేయవచ్చని చెబుతున్నారు. అయితే ఇవన్నీ.. ఒక్క క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుతో ఎలా సాధ్యమవుతాయో.. వివరంగా తెలుసుకుందాం.

**క్వాంటమ్ కంప్యూటర్ తయారీ..** 1990 నుంచి 2000 మధ్యలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఐటీ సెక్టార్‌లో ఎవరూ ఊహించని అభివ ృద్ధిని అందుకుంది. అయితే ఈసారి ఐటీ పరిశ్రమకు బదులుగా క్వాంటమ్ ఇండస్ట్రీలో ఆ అభివ ృద్ధిని తీసుకురావాలని ప్రస్తుత ప్రభుత్వం భావిస్తోంది. దీనికోసం అమరావతిలోని 50 ఎకరాలలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు కోసం ఇప్పటికే భూమిని కేటాయించింది. అయితే ఈ క్వాంటమ్ వ్యాలీని ముందుకు నడిపించేది క్వాంటమ్ కంప్యూటర్. ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సంస్థలు కలిసి త్వరలోనే భారతదేశపు చరిత్రలోనే అత్యంత శక్తిమంతమైన క్వాంటమ్ కంప్యూటర్‌ను తయారు చేయబోతున్నాయి. క్వాంటమ్ సిస్టమ్-2గా భావిస్తున్న ఇది 156 క్యూబిట్ల సామర్థ్యం ఉండే హెరాన్ ప్రాసెసర్ ద్వారా పనిచేస్తుంది.

**క్వాంటమ్ టెక్నాలజీ అంటే ఏమిటి..?** క్వాంటమ్ టెక్నాలజీ అనేది భౌతికశాస్త్రం, ఇంజనీరింగ్ విభాగాల కలయిక. ప్రస్తుతం మనం వాడే సాధారణ కంప్యూటర్ల కన్నా సూపర్ కంప్యూటర్స్ చాలా పవర్‌ఫుల్‌గా పనిచేస్తాయి. కానీ.. ఆ సూపర్ కంప్యూటర్ల కన్నా లక్షల రెట్లు ఎక్కువ సామర్థ్యంతో పనిచేసేవే ఈ క్వాంటమ్ కంప్యూటర్లు. దీనికి కారణం మనం వాడే సాధారణ కంప్యూటర్ల బైనరీ మీద ఆధారపడి పనిచేస్తే.. ఇవి క్వాంటమ్ మెకానిక్స్ సూత్రాల ఆధారంగా పనిచేస్తాయి. బైనరీ సిస్టమ్‌లో 0, 1 అనే రెండు బిట్స్ ఉంటాయి. ఇక్కడ జీరో అంటే ఆఫ్ అని.. వన్ అంటే ఆన్ అని అర్థం. అదే క్వాంటమ్ కంప్యూటర్స్‌లో మాత్రం క్వాంటమ్ బిట్స్ ఉంటాయి. వీటినే క్యూబిట్స్ అని కూడా అంటారు. ఈ క్యూబిట్స్ ప్రత్యేకత ఏమిటంటే.. ఇవి ఒకేసారి జీరోగానూ, వన్‌గానూ ఉండగలవు. దీనినే క్వాంటమ్ ఫిజిక్స్‌లో క్వాంటమ్ సూపర్ పొజిషన్ అని అంటారు. ఈ సూపర్ పొజిషన్ సాయంతో సాధారణ కంప్యూటర్‌లో రెండు బిట్లు చేసే పనినే క్వాంటమ్ కంప్యూటర్‌లో ఒక బిట్ మాత్రమే పూర్తి చేయగలదు. ఇలా క్యూబిట్స్ సంఖ్య పెరిగేకొద్దీ కంప్యూటర్ ప్రాసెసింగ్ పవర్ అనేది విపరీతంగా పెరుగుతుంది. రెండు క్యూబిట్స్ ఉన్న కంప్యూటర్ నాలుగు పాజిబుల్ వ్యాల్యూసని కనుక్కోగలిగితే 20 క్యూబిట్స్ ఉన్న కంప్యూటర్ 10 లక్షల కన్నా ఎక్కువ వ్యాల్యూసని గుర్తించగలదు.

**తయారీ అంత ఈజీ కాదు** నేషనల్ క్వాంటమ్ మిషన్‌లో భాగంగా ఇటీవల బెంగళూరుకు చెందిన క్యూపై ఏఐ అనే కంపెనీ భారతదేశపు మొట్టమొదటి క్వాంటమ్ కంప్యూటర్‌ను తయారు చేసింది. ఇది 25 సూపర్ కండక్టింగ్ క్యూబిట్స్ సహాయంతో పనిచేస్తుంది. ఇక అమరావతిలో నిర్మించబోయే క్వాంటమ్ కంప్యూటర్ అయితే.. 156 క్యూబిట్‌ల ప్రాసెసింగ్ పవర్‌తో పనిచేయనుంది. అందుకే దీన్ని భారతదేశపు అత్యంత శక్తిమంతమైన క్వాంటమ్ కంప్యూటర్ అని పిలుస్తున్నారు. ప్రస్తుతం అమెరికాలో ఆల్గరిథమ్స్‌ను రాయడానికి ఏ హార్డ్‌వేర్‌ను అయితే ఉపయోగిస్తున్నారో ఇది కూడా ఆ విభాగంలోకే వస్తుంది. అలాగే ఈ క్వాంటమ్ కంప్యూటర్ల డిజైన్ కూడా మనం రోజూ వాడే సాధారణ కంప్యూటర్లతో పోలిస్తే చాలా విభిన్నంగా ఉంటుంది. ఈ సిస్టమ్ మొత్తాన్నీ కూడా ఒక సీల్డ్ బాక్స్‌లో పెడతారు. క్వాంటమ్ కంప్యూటర్లను తయారు చేయడం అంత ఈజీ కాదు. ఎందుకంటే ఇప్పుడు మనం వాడే సాధారణ కంప్యూటర్లలో ట్రాన్సిస్టర్లు కదలకుండా ఫిక్స్‌డ్‌గా ఉంటాయి. క్వాంటమ్ కంప్యూటర్లలో అలాకాదు. ఇక్కడ పార్టికల్స్ అనేవి ఎప్పుడూ కదులుతూనే ఉంటాయి. కాబట్టి చిన్న వైబ్రేషన్ వచ్చినా.. టెంపరేటచర్‌లో చిన్న తేడా వచ్చినా.. రేడియేషన్ పెరిగినా.. ఇలా చిన్న అంతరాయం ఎదురైనా ఇవి మైక్రో సెకన్లలోనే తమ క్వాంటమ్‌లను కోల్పోతాయి. అప్పుడు ఈ ప్రాజెక్టు కోసం పెట్టిన ఖర్చంతా వ ృథా అవుతుంది. కాబట్టే వీటిని బయటి ప్రపంచంతో సంబంధం లేనటువంటి ఒక ప్రత్యేకమైన ఆపరేటింగ్ రూమ్స్‌లో ఉంచుతారు. అలాగే -273 డిగ్రీల చల్లటి వాతావరణం మధ్యలో వీటిని ఏర్పాటు చేస్తారు. దీనికోసమే ఈ కంప్యూటర్‌ని ఒక సీల్డ్ బాక్సులో భద్రపరుస్తారు. కాబట్టి క్వాంటమ్ కంప్యూటర్ దాని పూర్తిసామర్థ్యంతో పనిచేయాలంటే ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది.

# సీతక్కకు బెదిరింపు లేఖ..

రాష్ట్ర మంత్రి సీతక్కను హెచ్చరిస్తూ కొన్ని రోజుల క్రితం విడుదలైన మావోయిస్టుల లేఖ తెలుగు రాష్ట్రాల్లో కలకలం రేపిన విషయం విదితమే. అయితే, ఈ వ్యవహారంలో తాజాగా కీలక మలుపు చోటుచేసుకుంది. ఆ లేఖను తాము విడుదల చేయలేదని మావోయిస్టు పార్టీయే స్వయంగా ప్రకటించింది. వారం క్రితం మంత్రి సీతక్కను హెచ్చరిస్తూ మావోయిస్టుల పేరుతో ఒక లేఖ వెలుగులోకి వచ్చింది. ఇది మీడియాలో, సామాజిక మాధ్యమాల్లో విపరీతంగా ప్రచారమైంది. ఈ పరిణామంతో రాజకీయ వర్గాల్లోనూ ఆందోళన వ్యక్తమైంది. అయితే, ఈ లేఖపై మొదటి నుంచి కొన్ని సందేహాలు వ్యక్తమవుతున్న తరుణంలో మావోయిస్టు పార్టీయే దీనిపై స్పష్టత ఇచ్చింది. సీతక్కను ఉద్దేశించి తాము ఎలాంటి లేఖ రాయలేదని తేల్చిచెబుతూ మావోయిస్టు పార్టీ తాజాగా ప్రకటన విడుదల చేసింది. మావోయిస్టు పార్టీయే స్వయంగా ఖండించడంతో ఆ మొదటి లేఖను ఎవరు స ృష్టించారు? వారి ఉద్దేశం ఏంటి? అనే దానిపై చర్చ జరుగుతోంది.

## చదువు కోసం కమిషనర్‌ను వేడుకున్న చిన్నారులు... చలించిపోయిన మంత్రి నారా లోకేశ్

చదువుకోవాలన్న తపనతో ఇద్దరు చిన్నారులు అధికారులను వేడుకున్న ఘటనపై రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా చలించిపోయారు. ఆ పిల్లల విద్యాభ్యాసానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను తక్షణమే ఆదేశించారు. వారి కలలను సాకారం చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు.జ వివరాల్లోకి వెళితే, నెల్లూరు నగరంలోని వీఆర్ స్కూలు వద్ద పెంచలయ్య, వెంకటేశ్వర్లు అనే ఇద్దరు చిన్నారులు తమను బడిలో చేర్పించాలంటూ కమిషనర్‌ను ప్రాధేయపడ్డారు. ఈ విషయం మీడియా ద్వారా వెలుగులోకి రావడంతో మంత్రి లోకేశ్ ద ృష్టికి వెళ్లింది. ఈ ఘటనపై ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "చిన్నారులు తమకు చదువు చెప్పించాలని కమిషనర్‌ను ప్రాధేయపడటం నన్ను కదిలించింది. వారి చదువుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా అక్కడి అధికారులను ఆదేశించాను" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. పేదరికం నుంచి బయటపడటానికి విద్య ఒక్కటే బలమైన సాధనమని లోకేశ్ అభిప్రాయపడ్డారు. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరాలన్న కసి, పట్టుదల ఉంటే ఎలాంటి కష్టాలనైనా అధిగమించవచ్చని ఆయన అన్నారు. ఈ చిన్నారుల ఆశయ సాధనకు ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. ఈ మేరకు ఓ వెబ్‌సైట్‌లో వచ్చిన కథనాన్ని కూడా ఆయన తన పోస్టుతో పాటు పంచుకున్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు... కరపత్రాలతో ప్రజల్లోకి వెళ్లిన మంత్రి అచ్చెన్నాయుడు



చిన్న బమ్మిడి గ్రామానికి చేరుకున్న అచ్చెన్నాయుడికి స్థానిక ప్రజలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన గ్రామంలోని ప్రతి ఇంటి గడప తొక్కుతూ, ప్రభుత్వ పనితీరును ప్రజల ద ృష్టికి తీసుకెళ్లారు. ఏడాది పాలనలో ప్రతి కుటుంబానికి ఏదో ఒక రూపంలో మేలు జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు తీరును, అభివ ృద్ధి కార్యక్రమాల పురోగతిని వారికి వివరించారు. ఈ సందరరేగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తమ ప్రభుత్వం దాదాపుగా నెరవేర్చిందని స్పష్టం చేశారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం విడిచి వెళ్లిపోయిన పరిశ్రమలను ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ క ృషితో తిరిగి తీసుకువస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నిలబెట్టుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు.



# ఆత్మీయ భరోసా ఇంకెప్పుడు?

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కోసం రేషన్ కార్డును యూనిట్‌గా సెంటు భూమి లేని నిరుపేదలను అర్హులుగా గుర్తించారు. అలాగే 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఉపాధిహామీ పథకం కింద కనీసం 20 పనిదినాలు పూర్తి చేసి ఉండాలి. అయితే కుటుంబంలో యజమానిగా ఎవరు ఉన్నా సదరు కుటుంబంలోని మహిళను ప్రభుత్వం లబ్ధిదారుగా ప్రభుత్వం గుర్తించింది. ఈ లెక్కన జిల్లాలో 19,082 మంది అర్హులకు సాయం అందించాలని అధికారులు జాబితాను రూపొందించారు. మొదటి విడత నగదు సాయం ఆరు వేల రూపాయల నగదును ఈ ఏడాది జనవరి 26 తేదీన జమ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కానీ పథకాల అమలు కోసం మండలానికి ఓ గ్రామాన్ని పైలెట్ గ్రామంగా ఎంపిక చేశారు. జిల్లాలో 15 గ్రామాల్లో ఎంపిక చేసిన లబ్ధిదారులకు మాత్రమే నగదు జమ చేశారు. మిగిలిన అర్హులకు మార్చి 31 వరకు జమ చేస్తామని పలు మార్లు ప్రజాప్రతినిధులు ప్రకటించినా అమలుకు నోచుకోలేదు. రెండోవిడత సాయం అందించాల్సిన సమయం వచ్చినా ప్రభుత్వం నుంచి స్పష్టత లేదు. అయితే ఇటీవల రైతుభరోసా నిధులు విడుదల చేయడంతో అర్హులు ఆత్మీయ భరోసాపై ఆశలు పెట్టుకున్నారు.

## శేషాచలం ఫారెస్ట్ లో 'పుష్ప' సీన్... పోలీసులపై స్మగ్లర్ల దాడి

శేషాచలం అడవుల్లో 'పుష్ప' సినిమా సీన్ కనిపించింది. ఎర్రచందనం స్మగ్లర్లు మరోసారి రెచ్చిపోయారు. అక్రమంగా తరలిస్తున్న ఎర్రచందనాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించిన పోలీసులపైనే ఎదురుదాడికి దిగారు. ఈ ఘటన అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలంలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఈ దాడిలో ఒక స్మగ్లర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు, సుమారు రూ. 80 లక్షల విలువైన ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే, సుండుపల్లి మండలం కావలిపల్లి సమీపంలోని అటవీ ప్రాంతంలో ఎర్రచందనం దుంగలను ఒక డంపింగ్ కేంద్రం నుంచి తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకుని స్మగ్లర్లను పట్టుకునేందుకు ప్రయత్నించారు. అయితే, పోలీసులను చూసిన సుమారు 11 మంది స్మగ్లర్లు, కూలీలు వారిపై కత్తులు, గొడ్డళ్లతో దాడి చేసి తప్పించుకునేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో పోలీసులు ధైర్యంగా వారిని ఎదుర్కొని, తమిళనాడుకు చెందిన గోవిందన్ అనే స్మగ్లర్‌ను అదుపులోకి తీసుకున్నారు. మిగిలిన 10 మంది అక్కడి నుంచి పరారయ్యారు. ఈ సందరరేగా, రూ. 80 లక్షల విలువ చేసే 26 ఎర్రచందనం దుంగలతో పాటు, రెండు కత్తులు, రెండు గొడ్డళ్లను స్వాధీనం చేసుకున్నట్లు అదనపు ఎస్పీ వెంకటాద్రి తెలిపారు. గోవిందన్‌పై గతంలోనూ ఇలాంటి నాలుగు కేసులు ఉన్నాయని ఆయన వెల్లడించారు. పరారైన స్మగ్లర్ల కోసం ప్రత్యేక బ ృందాలతో గాలింపు చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు. తమిళనాడు నుంచి కొందరు వ్యక్తులు ఈ ప్రాంతంలో స్మగ్లింగ్‌కు పాల్పడుతున్నట్లు సమాచారం ఉండటంతో గ్రామాల్లో నిఘా పెంచామని పోలీసులు తెలిపారు.



# అర్జెంటీనాలో అడుగుపెట్టిన ప్రధాని మోదీ..

అర్జెంటీనా పర్యటనకు వెళ్లిన భారత ప్రధాని నరేంద్ర మోదీకి అక్కడ ఘన స్వాగతం లభించింది. బ్యూనస్ ఎయిర్స్‌లోని అల్వియర్ ప్యాలెస్ హోటల్‌కు చేరుకున్న ఆయనకు అక్కడి ప్రవాస భారతీయులు 'మోదీ-మోదీ', 'జై హింద్', 'భారత్ మాతా కీ జై' నినాదాలతో బ్రహ్మరథం పట్టారు. దీంతో హోటల్ పరిసరాల్లో పండుగ వాతావరణం నెలకొంది. భారతీయ సంస్క ృతి ఉట్టిపడేలా ప్రవాసులు సంప్రదాయ శాస్త్రీయ న ృత్య ప్రదర్శనతో ప్రధానికి స్వాగతం పలికారు. ఈ సందరరేగా మోదీ అక్కడి వారితో ఆప్యాయంగా ముచ్చటించారు. చాలా మంది ఆయన నుంచి ఆటోగ్రాఫ్‌లు అందుకుని తమ సంతోషాన్ని పంచుకున్నారు. అంతకుముందు ఎజీజా అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగిన మోదీకి అర్జెంటీనా ప్రభుత్వం లాంఛనప్రాయ స్వాగతం పలికింది. ఈ పర్యటనకు చారిత్రక ప్రాధాన్యం ఉంది. దాదాపు 57 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత ఒక భారత ప్రధాని అర్జెంటీనాలో ద్వైపాక్షిక పర్యటన చేపట్టడం ఇదే తొలిసారి. "అర్జెంటీనాతో సంబంధాలను బలోపేతం చేసే లక్ష్యంతో బ్యూనస్ ఎయిర్స్‌లో అడుగుపెట్టాను. అధ్యక్షుడు జేవియర్ మిలీతో సమావేశమై, విస్త ృతంగా చర్చలు జరపడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని ప్రధాని మోదీ తన అధికారిక 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతాలో పేర్కొన్నారు. రెండు రోజుల ఈ పర్యటనలో భాగంగా మోదీ అర్జెంటీనా జాతీయ నేత జనరల్ జోస్ డి శాన్ మార్టిన్ విగ్రహానికి నివాళులర్పిస్తారు. అనంతరం అధ్యక్షుడు మిలీతో ప్రతినిధి స్థాయి చర్చలు జరుపుతారు. 2019లో భారత్-అర్జెంటీనా సంబంధాలు వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి చేరాయి. వాణిజ్యం, రక్షణ, వ్యవసాయం, గ్రీన్ ఎనర్జీ వంటి పలు కీలక రంగాల్లో ఇరు దేశాల మధ్య సహకారం కొనసాగుతోంది.

# మంగళగిరి ఎయిమ్స్ లో ర్యాగింగ్... 13 మందిపై కఠిన చర్యలు

గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో ర్యాగింగ్ ఘటన చోటుచేసుకున్నట్లు యాజమాన్యం అధికారికంగా ధ్రువీకరించింది. ఈ ఘటనకు బాధ్యులుగా తేలిన 13 మంది సీనియర్ వైద్య విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకున్నట్లు ఎయిమ్స్ అధికార ప్రతినిధి డాక్టర్ వంశీక ృషా?రెడ్డి వెల్లడించారు. వివరాల్లోకి వెళితే, జూనియర్ విద్యార్థులపై ర్యాగింగ్‌కు పాల్పడినట్లు వచ్చిన ఫిర్యాదులపై ఎయిమ్స్ యాజమాన్యం అంతర్గత విచారణ చేపట్టింది. విచారణలో ఆరోపణలు నిజమని తేలడంతో, 13 మంది విద్యార్థులపై క్రమశిక్షణ చర్యలు అమలు చేసినట్లు డాక్టర్ వంశీక ృషా?రెడ్డి తెలిపారు. బాధ్యులైన విద్యార్థుల నుంచి క్షమాపణ లేఖలు స్వీకరించడంతో పాటు, వారిని హాస్టల్ నుంచి బహిష్కరించినట్లు చెప్పారు. అంతేకాకుండా, ఒక్కొక్కరికి రూ. 25,000 చొప్పున జరిమానా విధించినట్లు ఆయన వివరించారు. జూన్ 22న ర్యాగింగ్ ఘటన జరిగిన రోజే పోలీసులకు ప్రాథమిక సమాచారం అందించామని వంశీక ృషా?రెడ్డి స్పష్టం చేశారు. తమ వైపు నుంచి విచారణ ప్రక్రియ పూర్తిగా ముగిసిందని, ఇక పోలీసుల విచారణ మాత్రమే మిగిలి ఉందని అన్నారు. పోలీసుల నుంచి స్పందన ఆలస్యమైతే దానికి తమ బాధ్యత కాదని ఆయన వ్యాఖ్యానించారు.

# వైసిపి ప్రభుత్వ హయంలో రాజధాని , పోలవరం నిర్మాణం గాలికొదిలేశారు





**-ముఖ్యమంత్రి చంద్రబాబు సంపద సృష్టించి ఏపీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు**

**-త్వరలో రైతు ఖాతాలో అన్నదాత సుఖీభవ డబ్బులు జమ**

**-ఇంటింటికి కూటమి పాలనలో మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

నంద్యాల ప్రతినిధి. జూలై 05 . (నంది పత్రిక ):గత ఐదేళ్ల వైసిపి పాలనలో అమరావతి రాజధాని , పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పనులను పూర్తిగా గాలికి వదిలేశారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి , నంద్యాల రాష్ట్ర పార్టీ పరిశీలకులు, రాష్ట్ర టీడీపీ అధికారప్రతినిధి ఆలం నరసానాయుడులు విమర్శించారు. ఈ సందర్భంగా నంద్యాల మండలం కొత్తపల్లె గ్రామంలో రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి , నంద్యాల రాష్ట్ర పార్టీ పరిశీలకులు, రాష్ట్ర టీడీపీ అధికారప్రతినిధి ఆలం నరసానాయుడు కలసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివ ృద్ధి పనులను ప్రజలకు వివరించారు.స్వయంగా ప్రజలని సమస్యలను అడిగి తెలుసుకోని మై టిడిపి ఆప్ నందు నమోదు చేయడం జరిగింది అలాగే అధికారులకు కూడా సమస్యలను వివరించి త్వరలో పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. కొత్తపల్లె కి విచ్చేసిన మంత్రి , ఎంపీ , నంద్యాల పరిశీలకులకు గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. పూల వర్షం కురిపిస్తూ ప్రజలు నీరాజనాలు పలికారు. ముందుగా గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం ఆలయం ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రిఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆర్థికంగా సర్వనాశనం చేశారన్నారని . కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే అమరావతి రాజధాని , పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పనులు పరుగులు పెట్టిస్తున్నారని పేర్కొన్నారు . అంతే కాకుండా ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన తల్లికి వందనం పథకం కింద ఇంట్లో చదివే ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో రూ.15 వేలు మంజూరు చేశారని తెలిపారు. అంతేకాకుండా 3 వేలు ఉన్న పెన్షన్ రూ. 4 వేలకు పెంచి ప్రతినెల 1వ తారీఖున సాయంకాలం లోపు 64 లక్షల పేద కుటుంబాలకు పింఛన్లు మంజూరు చేసిన ఏకైక ప్రభుత్వం దేశంలో ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దక్కుతుందని తెలిపారు. అప్పుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంపద స ృష్టించి రాష్ట్రాన్ని అభివ ృద్ధి పథంలో నడిపిస్తున్నాడని తెలిపారు. ప్రతి ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచితంగా అందజేస్తున్నారు అన్నారు . అంతేకాకుండా ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. మరో 20 ఏళ్లు రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం ఉండాలని చంద్రబాబునాయుడే ముఖ్యమంత్రి గా ఉండాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. రాష్ట్రాన్ని అభివ ృద్ధి పథంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు.నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ సంక్షేమం అభివ ృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంతో కూటమి ప్రభుత్వం చేసిన అభివ ృద్ధి పనులను సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటి వద్దకు వెళ్లి తెలియజేస్తామని తెలిపారు. 2019 నుంచి 2024 వరకు రాష్ట్రంలో చీకటి పాలన సాగిందని అన్నారు. అలాగే కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఏపి లో అభివ ృద్ధి జరుగుతుందని మరో ఐదేళ్లలో అభివ ృద్ధి ఆంధ్ర ప్రదేశ్ గా మారుతుందన్నారు.నంద్యాల రాష్ట్ర పార్టీ పరిశీలకులు, రాష్ట్ర టీడీపీ అధికారప్రతినిధి ఆలం నరసానాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివ ృద్ధి వైపు నడిపించే సమర్థవంతమైన నాయకుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నారని పేర్కొన్నారు. జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం లో ఆర్థిక విధ్వంసం కొనసాగిందని మరో 50 ఏళ్లు అభివ ృద్ధిలో రాష్ట్ర వెనుకబడిందన్నారు. ఇలాంటి తరుణంలో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అభివ ృద్ధి పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. దేశానికే ఆంధ్రప్రదేశ్ అభివ ృద్ధిలో ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. రాష్ట్రంలో 204 అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసి పేదలకు మూడు పూటలా కడుపునిండా అన్నం తినే భాగ్యాన్ని కూటమీ ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. పార్టీ కోసం బాగా కష్టపడిన కార్యకర్తలను గుర్తించి వారికి భవిష్యత్తులో తగిన ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు





# బిక్షగాళ్ల పునరావాస కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి.

**కమిషనర్ ఎన్.మౌర్య**



తిరుపతి చీఫ్ బ్యూరో జూలై 5 నంది పత్రిక నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో బిక్షగాళ్ల పరివర్తన కోసం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. స్మైల్ ప్రాజెక్ట్ లో భాగంగా స్థానిక ముత్యాలరెడ్డి పల్లి వద్ద నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బిక్షగాళ్ల పునరావాస కేంద్రాన్ని శనివారం ఉదయం కమిషనర్ పరిశీలించారు. అక్కడ ఉన్న వారితో ఎక్కడి నుండి వచ్చారు, పునరావాస కేంద్రంలో వసతులు ఎలా ఉన్నాయి అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో బిక్షగాళ్లు లేకుండా వారిని సరైన మార్గంలో నడిపించేందుకు ఈ పునరావాస కేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు. నగరంలో ఎక్కడైనా బిక్షగాళ్లు ఉంటే ఈ కేంద్రంకు తీసుకు రావచ్చని తెలిపారు. వీరికి ఈ కేంద్రంలో అన్ని వసతులు కల్పించి వారికి ఇష్టమైన వ ృత్తిలో శిక్షణ ఇస్తామని అన్నారు. అనంతరం వారు తిరిగి బిక్షాటన చేయకుండా వారి కాళ్ళ మీద వారు నిలబడేలా శిక్షణ ఇచ్చి పంపుతామని అన్నారు. నగరంలో ఎక్కడైనా బిక్షగాళ్లు ఉంటే వారిని ముత్యాలరెడ్డి పల్లి లోని పునరావాస కేంద్రానికి తీసుకురావాలని కమిషనర్ పిలుపు నిచ్చారు. అనంతరం ముత్యారెడ్డి పల్లి వద్ద గల పార్కును పరిశీలించారు. పార్కులో పాడైన వ్యాయామ, ఆట వస్తువులను మరమ్మత్తులు చేయించి, శుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, ఇంజినీరింగ్ అధికారులు ఉన్నారు.



# శేషారెడ్డి సామాజిక ఆరోగ్య కేంద్రం ను పరిశీలించిన డోన్ ఎంఎల్ఏ ఆస్పత్రి పరిశీలించిన మాజీ ఎం ఎల్ఏ.



బేతంచెర్ల జులై 05 ( నేమధిపత్రిక ). బేతంచెర్ల పట్టణం నందున్న శేషా రెడ్డి సామాజిక ఆరోగ్య కేంద్రం ( ప్రభుత్వ ఆస్పత్రి ) ను డోన్ ఎంఎల్ఏ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, డోన్ మాజీ ఎంఎల్ఏ కోట్ల సుజాతమ్మ ఆకస్మికంగా శనివారం నాడు తనిఖీ చేయడ మైమది.డ్యూటిలో ఉన్న డాక్టర్లను ఆపత్రికి వచ్చే ప్రజలకు మంచిగా వైద్యం అందించాలని, ఆస్పత్రికి వచ్చే ప్రజలను ఎటువంటి ఇబ్బందులు కలిగించ కుండా చూసుకొనే భాద్యత మీ పై ఉందని, సరైన వేళలకు డాక్టర్లు, వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండవలయునని పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య, టిడిపి సీనియర్ నాయకులు బుగ్గన ప్రసన్న లక్ష్మి పోలూరు శ్రీనివాస రెడ్డి, పోలూరు రాఘవ రెడ్డి, ఉన్నం చంద్ర శేఖర్, తిరుమలేష్ చౌదరి,టిడిపి నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# జూలై 10న రాష్ట్ర వ్యాప్తంగా 'మెగా పీటీఎం 2.0' కార్యక్రమం

**జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కాలేజీలలో 'మెగా పీటీఎం 2.0' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా**



కర్నూలు నంది పత్రిక...ఈ నెల 10 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 'మెగా పీటీఎం 2.0' కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని, ఆ మేరకు జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కాలేజీలలో 'మెగా పీటీఎం 2.0' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. పేరెంట్-టీచర్ మీటింగ్ (%ూువీ%) ద్వారా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు పాఠశాలల మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తోందని కలెక్టర్ తెలిపారు..రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూలై 10 వ తేదీన జరిగే మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాల ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండకూడదని కలెక్టర్ అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. ఆయా మండలాల్లో డిప్యూటీ ఎడ్యుకేషనల్ అధికారులు, ఎంఈఓలు ఎంపిడిఓలు, తహశీల్దార్లు, ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేలా సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు..విద్యార్థులతో స్వయంగా ఆహ్వాన పత్రికలను తయారు చేయించి, కార్యక్రమానికి మంత్రులు, ఎంపీ,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను, ఇతర ప్రజా ప్రతినిధులను,పూర్వ విద్యార్థులను ఆహ్వానించాలన్నారు.. సంబంధిత పాఠశాల, కళాశాలల్లో ప్రతిభ సాధించిన వారు ఎవరైనా ఉంటే వారు, షైనింగ్ స్టార్ అవార్డులు తీసుకున్న వారు అలాంటి వారందరిని ప్రత్యేకంగా ఆహ్వానించాలన్నారు.. అదే విధంగా పాఠశాలలో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు తప్పకుండా సమావేశానికి హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు విద్యార్థి కి సంబంధించిన సమగ్ర పురోగతి కార్డులను (%ఎశీశ్రీఱర్ఱష ్రాతీశీస్త్రతీవం ఝుతీం%) అందించాలన్నారు. సమావేశంలో పాఠశాల విద్యాపరమైన పనితీరు, కార్యాచరణ ప్రణాళికల గురించి చర్చించాలన్నారు...పాఠశాల అభివ ృద్ధికి సంబంధించి తల్లిదండ్రుల సలహాలు, సూచనలు కూడా తీసుకోవాలన్నారు. మానసిక ఆరోగ్యం, డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సందేశాలు ఇవ్వాలన్నారు..తల్లులకు రంగవల్లుల పోటీలు, మ్యూజికల్ చైర్స్, టగ్ ఆఫ్ వార్ వంటి సరదా ఆటలను నిర్వహించి తల్లిదండ్రుల్లో స్నేహభావాన్ని పెంపొందింప చేయాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా క్వాలిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ పెరగాలని కలెక్టర్ సూచించారు.. మెగా పేరెంట్స్ టీచర్ డే రోజున గ్రీన్ పాస్ పోర్ట్ - అమ్మ పేరుతో ఒక మొక్క అనే కార్యక్రమాన్ని కూడా ప్రారంభించడం జరుగుతోందన్నారు..విద్యార్థులకు గ్రీన్ పాస్ పోర్ట్ జారీ చేసేందుకు రిజిస్ట్రేషన్ చేయించి, వారితో తల్లి పేరు మీద మొక్కలు నాటించాలని కలెక్టర్ ఆదేశించారు.. తరగతి గదులు, పాఠశాల ప్రాంగణాలు సుందరీకరించాలని సూచించారు..తల్లికి వందనం పేరుతో తల్లుల పాదాలకు విద్యార్థులు నమస్కారం చేసే విధంగా కార్యక్రమాన్ని రూపొందించాలని కలెక్టర్ సూచించారు. అదే విధంగా ఆ రోజున శుభ దిన్ భోజనం పేరుతో మధ్యాహ్న భోజనం అందించాలన్నారు.. ఆయా కార్యక్రమాలు నిర్వహించేందుకు కమిటీలు ఏర్పాటు చేసుకుని మెగా పీటీఎం 2.0 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# ప్రభాస్ పీఏ అని ఒకరు ఫేక్ కాల్ చేశారు: ఫిష్ వెంకట్ కుమార్తె తీవ్ర ఆవేదన

తెలుగు ప్రేక్షకులకు సుపరిచితుడైన టాలీవుడ్ నటుడు ఫిష్ వెంకట్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయన రెండు కిడ్నీలు పూర్తిగా విఫలమవడంతో ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ క్లిష్ట సమయంలో ఆయన కుటుంబం తీవ్ర ఆవేదనకు గురవుతుండగా, సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారం వారిని మరింత కుంగదీస్తోంది. యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్, ఫిష్ వెంకట్ కుటుంబానికి రూ. 50 లక్షల ఆర్థిక సాయం చేశారని జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని ఆయన కుమార్తె స్పష్టం చేశారు. ఇది కేవలం ఓ మోసపూరిత కాల్ వల్ల జరిగిన అపార్థమని, దయచేసి ఇలాంటి అసత్య ప్రచారాలు చేయవద్దని ఆమె మీడియాకు విజ్ఞప్తి చేశారు.

## అమరావతికి మరో 20 వేల ఎకరాలు... సీఆర్డీఏ గ్రీన్ సిగ్నల్

రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. రాజధాని పరిధిలో అదనంగా 20 వేల ఎకరాలకు పైగా భూమిని సమీకరించేందుకు రాజధాని ప్రాంత అభివ ృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్డీఏ) అథారిటీ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఉండవల్లిలోని నివాసంలో జరిగిన 50వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఈ మేరకు కీలక నిర?యం తీసుకున్నారు. ఈ సమావేశంలో మొత్తం 7 ప్రధాన అంశాలపై చర్చించి ఆమోదముద్ర వేశారు. ఇందులో భాగంగా అమరావతి, తుళ్లూరు మండలాల్లోని ఏడు గ్రామాల్లో కలిపి మొత్తం 20,494 ఎకరాల భూమిని సమీకరించాలన్న ప్రతిపాదనకు అథారిటీ పచ్చజెండా ఊపింది. దీంతో పాటు, రాజధానిలో అభివ ృద్ధి పనులను పరుగులు పెట్టించేందుకు మరికొన్ని నిర?యాలు తీసుకున్నారు. మందడం, రాయపూడి, పిచుకలపాలెం వంటి ప్రాంతాల్లో హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్లు, మిశ్రమ అభివ ృద్ధి ప్రాజెక్టుల నిర్మాణం కోసం ఆసక్తి వ్యక్తీకరణ (ఆర్ఎఫ్పీ) పిలిచేందుకు అనుమతించారు. అంతేకాకుండా, అమరావతిలో నిర్మించనున్న ఫైవ్స్టార్ హొటళ్లకు సమీపంలో నాలుగు చోట్ల కన్వెన్షన్ సెంటర్లను నిర్మించే ప్రతిపాదనకు కూడా ఆమోదం లభించింది. రాజధాని నిర్మాణ పనులకు ఇసుక కొరత లేకుండా చూసేందుకు, ప్రకాశం బ్యారేజీ ఎగువన డీసిల్టేషన్ ప్రక్రియ ద్వారా ఇసుకను తవ్వుకునేందుకు సీఆర్డీఏకు అనుమతి ఇచ్చారు.

## పార్టీ అధిష్టానం అదేశాల మేరకే నాయకులు, కార్యకర్తలు పని చేయాలి





### పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవు... ఎంపీ బస్తిపాటి నాగరాజు

**ఆస్పరి నంది పత్రిక...** పార్టీ అధిష్టానం అదేశాల మేరకే నాయకులు, అధికారులు పని చేయాలని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు సూచించారు...కర్నూలు జిల్లా ఆస్పరిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సభలో ఆర్టీసీ చైర్మన్ పూల నాగరాజు, జిల్లా టిడిపి అధ్యక్షుడు తిక్కారెడ్డిల తో కలిసి ఆయన పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ ఆలూరు టిడిపి లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు, ఎక్కడా వర్గ విభేదాలు లేకున్నా పార్టీ తలపెట్టె ప్రతి కార్యక్రమంలో అందరిని సమన్వయం చేయడానికి తనతో పాటు జిల్లా ఇంచార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, ఆర్టీసీ చైర్మన్ పూల నాగరాజు లను నియోజకవర్గ ప్రోగ్రాం కమిటీ కో ఆర్డినేటర్లుగా నియమించిందన్నారు.. నియోజకవర్గం లో ఎలాంటి సమస్యలు ఉన్నా కమిటీ దృష్టికి తీసుకొస్తే సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామన్నారు..పార్టీలో కష్టపడే ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుందన్నారు.. కార్యకర్తలకు న్యాయం చేసే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీనేనని, అందుకు నిదర్శనం సాధారణ ఎంపీటీసీ గా ఉన్న తనని ఎంపీగా చేయడమేనన్నారు.. పార్టీకి వ్యతిరేకంగా పని చేసే వారి పై క్రమ శిక్షణ చర్యలు తప్పవని ఎంపీ హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మండల టిడిపి అధ్యక్షుడు పరమ రెడ్డి , మాజీ జెడ్పిటీసీ మురళి రెడ్డి మరియు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అభివృద్దే నా ప్రాధాన్యత...




### పరిశ్రమలు వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్...

**కర్నూలు నంది పత్రిక......**కర్నూలు మెడికల్ కాలేజీ ప్రాంగణంలో వైరల్ రీసెర్చ్ డయాగ్నొస్టిక్ ల్యాబ్ భూమి పూజ కార్యక్రమంలో పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి. భరత్ పాల్గొన్నారు. భూమి పూజ సందరరేగా కర్నూలు జనరల్ ఆస్పత్రి అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తున్నాం అని మంత్రి పేర్కొన్నారు. శనివారం ఉదయం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ సముదాయంలో వైరాలజీ (వి.ఆర్.డి.ఎల్) లేబరేటరీ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్ పాల్గొన్నారు. ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ... కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి మరియు మెడికల్ కాలేజీ అత్యంత ప్రాముఖ్యం గలవి. ఇక్కడ నుండి ఎంతోమంది ప్రముఖ డాక్టర్లు ప్రాముఖ్యత చెందారని తెలిపారు. ఈ ఆసుపత్రిని అన్ని విధాల అభివృద్ధి పరిచే చర్యలు తీసుకుంటున్నామని, కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు , వైద్య సదుపాయం కల్పించే చర్యలు చేపడుతున్నామని అందులో భాగంగా వైరాలజీ ల్యాబ్ నిర్మాణానికి అనుమతులు తెప్పించుకున్నామని తెలిపారు. వైరాలజీ ల్యాబ్ అత్యంత సున్నితమైన వైద్య పరీక్షలు నిర్వహించే కేంద్రం.దానికి గాను భవనాన్ని ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా క్రొత్తగా నిర్మించతలపెట్టి ప్రత్యేకమగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతో నిర్మాణాన్ని చేపడుతున్నామని ఇది మూడు నెలలు లో పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి ఎప్పటికప్పుడు ఈ ఆసుపత్రి అవసరాలు తెలియజేస్తూ ఉన్నామని గత ప్రభుత్వం మొదలుపెట్టి నిధులు కేటాయించక ఆగిపోయిన ఓపి బ్లాక్ నిర్మాణానికి కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ మధ్యనే120 స్లైస్ సిటి స్కానింగ్ ప్రారంభించామని తెలిపారు. పి పి పి పద్ధతిలో సేవలందిస్తున్న స్కానింగ్ విభాగానికి నెలకు దాదాపు 30 లక్షల రూపాయలు చెల్లించడం జరుగుతుందని ,ఆ కార్యక్రమాన్ని ఆపివేసి సొంతంగా స్కానింగ్ ఏర్పాటు చేసుకునే చర్యలు తీసుకుంటున్నామని ఈ సందరరేగా మంత్రి తెలియజేశారు.

ఈ సందరరేగా వి.ఆర్.డి.ఎల్ అధికారిని డాక్టర్ రేణుక మాట్లాడుతూ ఈ లేబరేటరీలో ఫ్లూ , డెంగ్యూ , మలేరియా, కోవిడ్ వంటి అన్ని ప్రమాదకర వ్యాధుల పరీక్షలు నిర్వహిస్తామని ఇందుకుగాను భవనం ప్రత్యేకంగా ఉండాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వ నిధులు 60లక్షల రూపాయలు వినియోగించి మూడు నెలల్లో పూర్తిచేసే చర్యలు చేపడుతున్నామని, ఈ పనులు జరగటానికి సహకరించిన మంత్రి, ప్రిన్సిపల్, జిజిహెచ్ సూపరిండెంట్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ భూమి పూజ కార్యక్రమానికి మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ డి. శ్రీహరి రావు, ఆదోని శాసనసభ్యులు డాక్టర్ పార్ధసారథి, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టినరసమ్మ, జి జి హెచ్ సూపర్ఇండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు వైరాలజీ డిపార్ట్మెంట్ డాక్టర్ రేణుక మరియు సంబంధించిన డాక్టర్లు హాజరైనారు.

## డాక్టర్ ల సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ ల సమస్య తీర్చిన ప్రభుత్వం...





### పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్...

**కర్నూల్ నంది పత్రిక......**జిల్లాలోని డాక్టర్ల సర్టిఫికెట్ రెన్యువల్, రీ-రిజిస్ట్రేషన్ మరియు ఇతర సేవల కొరకు జిల్లాలోనే రిజిస్ట్రేషన్ యూనిట్ ఏర్పాటు చేసి డాక్టర్ ల రిజిస్ట్రేషన్ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తీర్చిందని పేర్కొన్నారు.శనివారం ఉదయం కర్నూలు మెడికల్ కాలేజ్ కాంప్లెక్స్ లో రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ ఏర్పాటు చేసిన డాక్టర్ సర్టిఫికెట్ల రిజిస్ట్రేషన్ యూనిట్ ను పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్ ప్రారంభించారు.ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్ర మఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు మరియు మంత్రి లోకేష్ గారు ఎల్లప్పుడు ప్రజలకు మంచి చేయాలి అని నూతనగా ఆలోచించే స్వభావం కలవారు.దానిలో భాగంగా ప్రజలకు 500 సర్వీసులతో వాట్సప్ గవర్నెన్స్ ను అభివృద్ధి చేశారు. అదేవిధంగా మన రాష్ట్రంలో ఉన్న డాక్టర్లు వారి సర్టిఫికేట్ ల రిజిస్ట్రేషన్ లు,రీ- రిజిస్ట్రేషన్ లు మరియు ఇతర సేవలను ఎక్కడికక్కడ జిల్లా లో చేయించే ఏర్పాట్లు చేసినారు.గతంలో రిజిస్ట్రేషన్ల కొరకు విజయవాడకు వెళ్ళవలసి వచ్చేది, విజయవాడ కు వెల్లడము,ఏదైనా సర్టిఫికెట్ తక్కువ అయితే తిరిగి వెనక్కి రావడం చాలా శ్రమతో మరియు ఖర్చు తో కూడుకున్న వ్యవహారం, డాక్టర్ తమ విలువైన సమయం వెచ్చించడం 60 సంవత్సరాలు పై బడ్డ డాక్టర్లకు ఇంకా కష్టంగా ఉంటుంది.ఆ కష్టాల నుండి డాక్టర్లను విముక్తి చేశారు.ఇప్పుడు జిల్లా కేంద్రంలోనే రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించారు. అందుకు మెడికల్ కౌన్సిల్ చైర్మన్ మరియు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అన్నారు. ఇటువంటి సేవలను డెంటల్ డాక్టర్లకు కూడా వర్తింప చేసే చర్యలు చేపట్టాలని చైర్మన్ ను మంత్రి కోరారు. ఈ సందరరేగా డాక్టర్ దగ్గుమాటి శ్రీహరి రావు (ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ )మాట్లాడుతూ... జిల్లా స్థాయిలోనే రీ-రిజిస్ట్రేషన్ మరియు రెన్యువల్ చేయించే సేవలను తీసుకుని వచ్చామని , ప్రతి శనివారం, ఆదివారం ఈ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. గతంలో 40 వేల నుండి 50 వేల వరకు ఉండే రీ-రిజిస్ట్రేషన్ ను ఇప్పుడు 75 సంవత్సరాలు పైన ఉన్న వారికి 6 వేల రూపాయలకు, 75 సంవత్సరాలు లోపల ఉన్నవారికి 8 వేల రూపాయలకు రిజిస్ట్రేషన్ చేయబడుతుందని తెలియజేశారు. ఐదు సంవత్సరాల కాలం కంటే మూడు నెలల ముందు గా కూడా రెన్యువల్ చేసుకోవచ్చని, బయోమెట్రిక్ ప్రక్రియ పూర్తి చేసిన వారు ఆన్లైన్ లోనే రెన్యువల్ చేసుకోవచ్చని తెలిపారు.ఈ సందరరేగా ఆదోని శాసనసభ్యులు డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ...చాలామంది డాక్టర్లు రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేయించుకొనకుండా ప్రాక్టీస్ లో ఉంటారని, దీనివల్ల వారి వైద్య వృత్తికి ఇబ్బందులు కలుగుతాయని , ఇప్పుడు విజయవాడకు వెళ్లకుండా కర్నూల్లోనే రెన్యువల్ మరియు రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉన్నందున డాక్టర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఈ విధమైన ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వాన్ని మెడికల్ కౌన్సిల్ను అభినందించారు.గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరి ఇండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టినర్సమ్మ లు మాట్లాడుతూ... డాక్టర్లకు ఈ విధమైన మంచి అవకాశం కల్పించిన మెడికల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీహరి మరియు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశానికి కళాశాల ప్రొఫెసర్ లు పాల్గొన్నారు.

## జులై 9 సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి.

### ఐ ఎఫ్ టి యు నగర కార్యదర్శి సురేష్ నాయక్

**కర్నూలు నంది పత్రిక...**కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని,కనీసవేతనం నెలకు26వేల రూపాయలు ఇవ్వాలని తదితర డిమాండ్స్ పరిష్కారానికి జులై 9న కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐ ఎఫ్ టీ యూ) నగర కార్యదర్శి సురేష్ నాయక్ పిలుపునిచ్చారు. శనివారం కర్నూల్ నగరంలో గోకారి భవన్ నందు ఐఎఫ్టియు జాతీయ కమిటీ ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించి విస్తృతంగా ప్రచార నిర్వహించడం జరిగింది. ఈసందరరేగా ఐఎఫ్టియు నగర కార్యదర్శి సురేష్ నాయక్, ప్రగతిశీల ఆటో మోటార్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు తిరుపాల్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమించాలని అన్నారు. ఆటో కార్మికులను నిలువ దోపిడి చేసే జీవో నెంబర్ 21ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులను పర్మనెంట్ చేయాలని,కనీసవేతనం నెలకు 26వేల రూపాయలు చెల్లించాలని, పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికుల కు సంక్షేమ బోర్డు ఏర్పాటు



చేయాలని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని జూలై 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు రవి, విజయ్, ఓబులేష్, మోహన్ మొదలైన వారు పాల్గొన్నారు.

## చిన్నపిల్లలకు టీకాలు తప్పనిసరి

### జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి:- కే. సుదర్శన్ బాబు



**శిరివెళ్ళ : (నంది పత్రిక)** శనివారం నాడు సిరివెళ్ల మండల పరిధిలోని గోవిందపల్లె గ్రామంలో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి కె. సుదర్శన్ బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు టీకా వేయడం ద్వారా వ్యాధులను సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు. టీకాలు శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచి వ్యాధుల బారిన పడకుండా కాపాడుతాయని, పిల్లలకు అనేక వ్యాధుల నుండి రక్షణ కల్పించడానికి భారత ప్రభుత్వము సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నదని తెలిపారు. టీకాలు వేయించుకోవడం సురక్షితము మరియు ప్రభావంతమైందని తెలిపారు. వేలకు వేలు అనవసరంగా డబ్బులు ఖర్చు పెట్టుకోవలసిన అవసరం లేదని అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా టీకాలు వేస్తారని తెలిపారు. ప్రతి గ్రామంలో బుధవారం శనివారంనిర్వహిస్తున్న టీకాల కార్యక్రమాన్ని గరవేతులు చిన్నపిల్లలు తప్పనిసరిగా వినియోగించుకున్నట్లు చూడాలని సి.హెచ్.ఓ. రామ్మోహన్ రెడ్డికి సూచించారు. నూరు శాతము పిల్లలు టీకాలు వేయించుకునేట్లు నవజాత శిశువు రోగాల బారిన పడకుండా ఉండాలంటే టీకాల తప్పనిసరి అని తెలిపారు. సెషన్ ముందు రోజు లబ్ధిదారుల లిస్టు తయారు చేసుకుని ముందు రోజే తల్లులకు తెలియజేయాలని, సూచించారు. నవజాత శిశువు రోగాల బారిన పడకుండా ఉండాలంటే టీకాలు తప్పనిసరి అని బీసీజీ నుండి టీడీ వరకు అన్ని రకాల టీకాలు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. బాల్యంలో వేసిన టీకాల కారణంగానే మశూచి పోలియో వ్యాధుల నుండి మానవాళి విముక్తి అయిందని దేశవ్యాప్తంగా బాలలకు టీకాలు వేయడం ద్వారా 15 కోట్లకు పైగా చిన్నారుల మరణాలను నివారించడం సాధ్యమైంది అని తెలిపారు. చివరిగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లలకు టీకాలు వేయించడం తప్పనిసరి అని పిల్లల సమగ్ర భవిష్యత్తు కోసం టీకాలు వేయించుకోవాలని పిలుపునిచ్చారు. తదనంతరము సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ అర్హులందరికీ 100 శాతము టీకాలు అందేటట్లు బుధ శనివారాల్లో సెషన్స్ నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ అధికారి రామ్మోహన్ రెడ్డి ఆరోగ్య విస్తరణ అధికారి జగదీష్ మరియు ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండవ రోజు ఆళ్లగడ్డ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో డిపో ఎదుట ధర్నా

### ఏపీఎస్ఆర్టీసీ కార్మికుల 18 డిమాండ్లను వెంటనే అమలు చేయాలి : జోనల్ కార్యదర్శి వి దేవ సాయం



**ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 5 నంది పత్రిక** రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం నాడు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై గలమెత్తి వీటిని యాజమాన్యం అటు ప్రభుత్వము తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆళ్లగడ్డ ఆర్టీసీ డిపో ఎదుట ఎర్ర బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై గెట్ మీటింగ్ నిర్వహించి పెద్ద ఎత్తున ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రెండో రోజు ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ కార్యదర్శి వి. దేవ సహాయం పాల్గొన్నారు ఎంప్లాయిస్ యూనియన్ డిపో అధ్యక్షులు సలాం ఎంప్లాయిస్ యూనియన్ డిపో సెక్రెటరి డి.దానం తో కలిసి జోనల్ కార్యదర్శి వి. దేవసహాయం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి,వెంటనే చొరవ చేసుకొని ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ కార్మికులకు సంబంధించిన డిమాండ్లను వెంటనే, అమలు చేయాలని రెండు రోజుల నుండి ఏపీలో అన్ని డిపోల ముందు ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో చేస్తున్నామని ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని కార్మికుల సమస్యలను తీర్చాలని జోనల్ కార్యదర్శి వి దేవసాయం డిమాండ్ చేశారు. ముఖ్యంగాఆర్టీసీ కార్మికులకు సంబంధించిన ఏపీపీటీడీ తమ సంబంధించిన 18 డిమాండ్ ను వెంటనే పరిష్కరించాలని అందులో1 ముఖ్యమంత్రి పదోన్నతుల ఫైల్ అనుమతి ఇవ్వాలని, ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీ సిబ్బందితో నడపాలి,12వ పిఆర్సి కమిషన్ వెంటనే నియమించి , ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఐ ఆర్, ప్రకటించాలి డబల్ డ్యూటీ చేస్తున్న ఆర్టీసీ కార్మికుల ఉద్యోగస్తులకు అమౌంట్ పెంచాలని ,ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన వాగ్దానం అన్నిటిని నెరవేర్చాలని కోరారు.ఈ ధర్నా కార్యక్రమంలో కె.నాగయ్య , ఏ.టీ రెడ్డీ ,( ఎల్ హెచ్ ఎడిసి సుభాన్ , చెన్నయ్య, రహీమ్, బాబు, తదితరులు కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పాములపాడులో ఘనంగా 103వ అంతర్జాతీయ సహకార వారోత్సవాలు-:




**పాములపాడు జులై5 (నంది పత్రిక):-** పాములపాడు లోని, ఆంధ్ర ప్రగతి రైతు సేవ సహకార సంఘం(ఎఫ్ ఎస్ సి ఎస్) సీఈవో-లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా 103వ అంతర్జాతీయ సహకార వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సహకార అధికారి ఎన్.రామాంజనేయులు, సబ్ డివిజనల్ కోపరేటివ్ ఆఫీసర్, పాములపాడు ఎఫ్ ఎస్ సి ఎస్ అఫీషియల్ పర్సన్ ఇంచార్జ్ పి.శివరామకృష?, ఆత్మకూరు బ్రాంచ్ మేనేజరు ఎస్.రసూల్ లు ముఖ్య అతిథులుగా హాజరు కావడం జరిగింది. మొదట గా జిల్లా సహకార అధికారి సహకార జెండాను ఆవిష్కరించడం జరిగింది. మరియు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది. తర్వాత సభను ఉద్దేశించి జిల్లా సహకార అధికారి మరియు సబ్ డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసర్ మరియు బ్రాంచ్ మేనేజర్ లు మాట్లాడుతూ సహకార సంఘాలు రైతులకు చేసినటువంటి సేవల గురించి రైతులకు వివరించడం జరిగింది. ఇందులో భాగంగా హైస్కూల్ నందు రైతు సేవలో సహకార సంఘాల పాత్ర వ్యాస రచన పోటీలలో గెలుపొందిన కేజీబీ విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, జేపి.ఖాదర్ భాషా పాములపాడు ఎఫ్ ఎస్ సి ఎస్ సీఈవో లక్ష్మణ్ నాయక్, సిబ్బంది శ్రీనివాసులు, అశోక్ , ముర్తుజావలి, ఆత్మకూరు, వేంపెంట, మద్దూరు, వెలుగోడు సహకార సంఘాల సీఈవోలు, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ, కౌలు రైతు సంఘాల నాయకులు డి.స్వామన్న, టీ.వెంకటేశ్వరరావు, మరియు రైతులు, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# దేశంలో ఎక్కడా లేని సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తోంది

### - ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు

బాపట్ల చీఫ్ బ్యూరో జులై 5 నంది పత్రిక కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమాన్ని బాపట్ల పట్టణం 33వ వార్డులో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు పాల్గొని ఇంటింటికీ వెళ్లి గత ఏడాది కాలంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివ ృద్ధి,పెట్టుబడులు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుని, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, కరపత్రాలను ప్రజలకు అందించారు. ప్రతి కుటుంబాన్ని కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని,వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని వార్డు నాయకులకు, అధికారులకు సూచించారు. అభివ ృద్ధిని ప్రతి ఇంటికి చేరవేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ:- రాష్ట్ర భవిష్యత్తు గురించి ఆలోచించే నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. గత సంవత్సర కాలంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో సంక్షేమ అభివ ృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. అవి ప్రజలకు ఏ విధంగా అందుతున్నాయో తెలుసుకునేందుకే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం అని అన్నారు. నిరుపేదల ఆకలి తీర్చడానికి బాపట్ల పట్టణంలో అన్నాక్యాంటీన్ ఏర్పాటుచేయడం జరిగింది. సీఎం సహాయనిధి ద్వారా ఇప్పటి వరకు బాపట్ల నియోజకవర్గంలో 254 మంది అర్హులైన లబ్ధిదారులకు రూ.2కోట్ల 45 లక్షల 54వేల 150లు వైద్య ఖర్చులనిమిత్తం అందజేశామని తెలిపారు. గత ప్రభుత్వం ప్రజలకు అందించాల్సినటువంటి వైద్యంలో నిర్లక్ష్యం వహించగా కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత బాపట్లలోని ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని విభాగాలకు సంబంధించిన నిపుణులైన వైద్యులను నియమించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఉన్న 100 పడకల ఆస్పత్రి నుంచి 300 పడకల ఆస్పత్రిగా అభివ ృద్ధి చేయడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందిని అన్నారు. బాపట్ల మున్సిపాలిటీలో రూ. 45లక్షలతో సెంట్రల్ డివైడర్ సుందరీకరణ పనులు చేపట్టామన్నారు.బాపట్ల మున్సిపల్ పరిధిలో రూ.25లక్షలతో 5 పార్కులు సుందరీకరణ పనులు చేపట్టడం జరిగిందని అన్నారు.బాపట్ల మున్సిపాలిటీలో రూ.80లక్షలతో రోడ్లు, డ్రైయిన్లు మరమ్మత్తులు చేపట్టడం జరిగిందన్నారు. బాపట్ల మున్సిపల్ హైస్కూలు నందు రూ. 1కోటి 40లక్షలతో నూతన భవన నిర్మాణ పనులు పూర్తిచేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమాన్ని



కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తోంది. రెండు మూడు నెలలలో నిరుద్యోగులకు నిరుద్యోగ భ ృతి అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు చేపట్టారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో సూపర్ సిక్స్ పథకాలు అన్ని ప్రజలకు అందే విధంగా కూటమి ప్రభుత్వం క ృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మార్క్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి ,బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సాంబి రెడ్డి, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాశ్ నారాయణ, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, వార్డు ప్రెసిడెంట్ ఐనంపూడి షాలెం రాజు మరియు క్లస్టర్,యూనిట్,బూత్ ఇన్ ఛార్జ్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాగమయమైన భారతీయ సంస్కృతిని పాశ్చాత్య సంస్కృతి రోగమయం చేసినది

### -డాక్టర్ మల్లు వేంకటరెడ్డి.



జూపాడుబంగ్లా. జూలై 05 . (నంది పత్రిక ):ప్రపంచానికి ఆదర్శాన్ని అందించిన భారతీయ సంస్క ృతి ఈనాడు పాశ్చాత్య పోకడల వలన దేశంలో అనేక అనర్థాలు జరుగుతున్నాయని, రాగమయమైన భారతీయ సంస్క ృతిని పాశ్చాత్య సంస్క ృతి రోగమయం చేసినదని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో జూపాడుబంగ్లా మండలం, తరిగోపుల గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక కార్యక్రమాలలో భాగంగా మూడు రోజులపాటు ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్యత ృప్తదాస్, శ్రీనివాస రామానుజ దాసు చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. శ్రీమద్రామాయణం, మహా భారతం, భగవద్గీతలపై వారు చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను మంత్రముగ్దులను చేశాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీశ్రీశ్రీ గురుసిద్ధ నాగసాయి బ్రహ్మవిద్యా ఆశ్రమం పీఠాధిపతులు శ్రీశ్రీ రామానంద స్వామీజీ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు గ్రామగ్రామాలలో నిర్వహించాలని అభిలశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు ఆంజనమ్మ, అర్చకులు రామచంద్రయ్యస్వామి, గ్రామ పెద్దలు మందడి నారాయణరెడ్డి, మద్దికుంట నాగర్జునరెడ్డి, కొత్త నాగేశ్వరావు, ధర్మ ప్రచార మండలి సభ్యులు ఎ.శివశంకర రెడ్డి, పి. రామచంద్రుడు, స్థానిక భజన మండలి సభ్యులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

**పీ4 తొలి సమావేశంలో**
**రాష్ట్ర మంత్రి టీ.జీ. భరత్**
**పేదరికం లేని సమాజాన్ని**
**నిర్మించేందుకు పక్కా ప్రణాళికలు**
**మార్గదర్శి - బంగారు కుటుంబాల**
**ఎంపిక వేగవంతం**
**2029 నాటికి 100%**
**అర్హులందరికీ ఇళ్ళు**

కర్నూలు నంది పత్రిక.. పేదరికం లేని సమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో పక్కా ప్రణాళికలతో ముందుకెళ్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. శనివారం నగరపాలక కార్యాలయంలో కర్నూలు నియోజకవర్గానికి సంబంధించి స్వరా?ంధ్ర-పీ4 (పబ్లిక్, ప్రైవేటు, పీపుల్స్, పార్టనర్షిప్) తొలి జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.

స్వరా?ంధ్ర విజన్ -2047 కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, మార్గదర్శి - బంగారు కుటుంబాల ఎంపిక అర్హతలు పక్కాగా పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. 2029 నాటికి నియోజకవర్గంలో 100% అర్హులందరికీ ఇళ్ళులు తప్పనిసరిగా ఉండాలని, అందుకనుగుణంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. రానున్న ఐదేళ్లలో చేపట్టాల్సిన అభివ ృద్ధి పనుల కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. మున్సిపల్ పాఠశాలల స్థితిగతులను పరిశీలించి, అవసరమైన ఆధునికీకరణ పనులను చేపట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. పార్కుల అభివ ృద్ధికి ప్రత్యేక చొరవ చూపాలని, పాతబస్తీలో విచ్చలవిడిగా ఉన్న కరెంట్ తీగల సమస్యను పరిష్కరించాలని సూచించారు. ప్రధాన రహదారుల వెంట గోడలను శుభ్రపరిచి పెయింటింగ్ వెయ్యాలని, మొక్కలు నాటడం మరింత వేగవంతం చేయాలన్నారు. పార్కింగ్, వెండింగ్ జోన్ల ఏర్పాటు, పున్నమి రెస్టారెంట్ వెనుక ఖాళీ స్థలంలో వెండింగ్ జోన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణకు రహదారులపై ఆక్రమణలు తొలగించాలని, టిడ్కో గ ృహాల అభివ ృద్ధికి శ్రద్ధ చూపాలని సూచించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. విజనరీ లీడర్ చంద్రబాబు నాయకత్వం రాష్ట్రం అన్ని విధాలా అభివ ృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని తెలిపారు. తొలి సమావేశంలో పీ4 అమలు, ప్రధాన సమస్యల పరిష్కారం, అనేక అంశాలపై చర్చించామని వెల్లడించారు. భవిష్యత్తులో పేదరికం లేని సమాజాన్ని నిర్మించి తీరుతామని స్పష్టం చేశారు. అదేవిధంగా తాను ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ 6 హామీలను





నెరవేరుస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఆగస్టు 15 నాటికి 15లక్షల బంగారు కుటుంబాలు, లక్ష మంది మార్గదర్శులను గుర్తించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. పీ4 ద్వారా సంక్షేమ పథకాల కోత ఉండదని, ఇది సంక్షేమానికి అదనమని సీఎం స్పష్టం చేశారు. బంగారు కుటుంబాలకు సరైన సమయంలో సహకారం, నిరంతర గైడెన్స్ ఇవ్వడం వంటివి మార్గదర్శులు బాధ్యత తీసుకుంటారన్నారు.

కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి క ృష?, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, తహశీల్దార్ రవికుమార్, మేనేజర్ యన్.చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ లీల ప్రసాద్, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, సిఎంఎం భాస్కర్ రెడ్డి, సూపరింటెండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం నాయకుల నుండి వెంకటరమణ గౌడ్ కు ఘన నివాళి



నంది పత్రిక, వెలుగోడు: పట్టణంలోని గాంధీనగర్లో నివాసమున్న వెంకటరమణ గౌడ్ (వయసు: 78) అనారోగ్యంతో మ ృతి చెందారు. ఈ సందరరేగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఏ. రాజశేఖర్, సిపిఎం వెలుగోడు నాయకులు ఎం. రఫీ ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి సంతాపం తెలుపుతూ ఘన నివాళులర్పించారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ, వెంకటరమణ గౌడ్ స్వస్థలం పాములపాడు మండలం లింగాల గ్రామం అని, అక్కడ డివైఎఫ్ఐ నాయకుడిగా సేవలందిస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవాడని గుర్తుచేశారు. అనంతరం వేంపేట, ఆ తర్వాత వెలుగోడుకు తన కుటుంబాన్ని తరలించి వివిధ వ్యాపారాల్లో స్థిరపడ్డారని చెప్పారు.వెంకటరమణ గౌడ్కు ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. ఆయన కుటుంబం ఇప్పటికీ సిపిఎం పార్టీకి సానుభూతి వహిస్తున్నదని, పిల్లలు కూడా పార్టీతో సంబంధాలు కొనసాగిస్తున్నారని తెలిపారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్ లో చికిత్స తీసుకుని కోలుకుంటూ ఉన్న సమయంలో మ ృతి చెందడం దురద ృష్టకరమని పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు సిపిఎం పార్టీ తరపున సానుభూతి తెలియజేశారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్,స్కాలర్ షిప్ బకాయిలు విడుదల చేయాలి.

**పీజీ విద్యార్థులకు శాపంగా మారిన**
**జీవో నెం.77 ను రద్దు చేయాలి.**
**ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో**
**రాయలసీమ యూనివర్సిటీ**
**ముఖద్వారం వద్ద ధర్నా**





కర్నూలు నంది పత్రిక... రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్,స్కాలర్ షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేసి,జీవో నెంబర్.77 ను రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.షాబీర్ భాష, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ కుమార్ లు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక రాయలసీమ యూనివర్సిటీ ముఖద్వారం వద్ద ధర్నా నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 6,400 కోట్ల రూపాయలు ఫీజు రియంబర్స్ మెంట్,స్కాలర్ షిప్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. ప్రస్తుత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు యువగళం పాదయాత్రలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిలు విడుదల చేస్తామని హామీ ఇచ్చి,అధికారంలోకి వచ్చాక వాటి ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా 2600 కోట్లు విడుదల చేస్తామని, చెప్పి,నేటికీ విడుదల చేయలేదని,విద్యార్థుల ఖాతాల్లో పడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేవలం పేపర్ ప్రకటనలకే పరిమితమయ్యారని, విద్యార్థుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ,ఇంజనీరింగ్, పీజీ లు చదువుతున్న విద్యార్థులు తమ కోర్సులు పూర్తి చేసుకొని, ఫీజు రియంబర్స్ మెంట్ అందక, కళాశాల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వక, విద్యార్థులు అయోమయంలో పడిపోయి,ఉన్నత విద్యాను అభ్యసించలేక, ఇతర ఉద్యోగాలకు వెళ్లలేని దీన స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం 600 కోట్లు విడుదల చేసి, చేతులు దులుపుకొన్నారని అన్నారు.అదేవిధంగా గత ప్రభుత్వం జీవో నెం.77 ను తీసుకొచ్చి, పీజీ విద్యాను నిర్వీర్యం చేసి,పేద విద్యార్థులకు పీజీ విద్యాను దూరం చేసిందని అన్నారు. గతంలో యువగళం పాదయాత్ర సందరరేగా నిర్వహించిన సమావేశాల్లో పీజీ విద్యార్థులు జీవో నెం.77 ను రద్దు చేయాలని విన్నపిస్తే,అధికారంలోకి రాగానే తక్షణమే రద్దు చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు.ప్రస్తుతం ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు.జీవో నెం.77 వల్ల కేవలం ప్రభుత్వ విద్యాసంస్థలల్లో చదివే విద్యార్థులకు మాత్రమే ఫీజు రియంబర్స్ మెంట్ వర్తిస్తుందని,ఇతర విద్యాసంస్థలలో చదివే విద్యార్థులకు వర్తించక,ఉన్నత చదువులు చదవాలనే విద్యార్థుల ఆశలు ఆవిరవుతున్నాయని పేర్కొన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 6400 కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్ మెంట్,స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని, పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే జీవో నెంబర్.77 ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో మరిన్ని ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ యూనివర్సిటీ నాయకులు ఆలీ,ప్రశాంత్,జగన్,కళ్యాణ్, నాయక్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 10వ తేదీన మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం

**-తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు భాగస్వామ్యం కావాలి**
**-తొలిసారి ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో మెగా పేరెంట్స్, టీచర్స్ నిర్వహణకు శ్రీకారం -జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి**



నంద్యాల ప్రతినిధి. జూలై 05 . (నంది పత్రిక ):జిల్లాలో ఈ నెల 10వ తేదీన జరిగే మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో తల్లిదండ్రులు భాగస్వాములై విద్యార్థిని, విద్యార్థుల విద్యాభివ ృద్ధి, పాఠశాల అభివ ృద్ధికి సంబంధించిన చర్చలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో 1336 ప్రభుత్వ పాఠశాలలు, 619 ప్రైవేటు పాఠశాలలు మొత్తంగా 1959 పాఠశాలల్లో కూడా ఈ నెల 10న మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే విధంగా జిల్లాలో ఉన్న 21 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, కెజిబివిలో ఉన్న 27 జూనియర్ కళాశాలలు, మోడల్ స్కూల్ లో ఉన్న 20 జూనియర్ కళాశాలలతో పాటు, గిరిజన, సాంఘిక, బిసి వసతి గ ృహాల జూనియర్ కళాశాలతో పాటు జిల్లాలో ఉన్న 66 ప్రైవేటు కళాశాలలో కూడా సమావేశాలు నిర్వహిస్తారన్నారు. ఈ సమావేశాలలో తల్లిదండ్రులు ఖచ్చితంగా భావస్వామ్యులు కావాలని తద్వారా తమ పిల్లలను వారు ఏ స్థాయిలో చూడాలనుకుంటున్నారు ? అందుకు ఉపాధ్యాయులు వారిని ఏ విధంగా తీర్చిదిద్దాలనే విషయాలపై సూచనలు ఇవ్వాలన్నారు. అదే విధంగా పిల్లలందరికీ గత సంవత్సరంతో సాధించిన ఫలితాల ప్రోగ్రెస్ రిపోర్టు కార్డు, హెల్త్ కు సంబంధించిన రిపోర్టుతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనం ఎంత మేరకు జమ అయ్యిందనే వివరాలను ప్రోగ్రెస్ రిపోర్టులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. సమావేశంలో ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులలో సమావేశమై వారి విద్యా పురోగతి గురించి వివరిస్తూ, క్రీడలు, పాఠశాల అభివ ృద్ధి పై తల్లిదండ్రులకు వివరించి అందుకు తగిన వీడియోలు ప్రదర్శించడంతో పాటు, ఆటల పోటీలు కూడా నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం గ్రీన్ పాస్పోర్ట్ కార్యక్రమంలో భాగంగా మొక్కల మీద ప్రేమతో లీప్ యాప్ లో నమోదు చేసుకున్న పిల్లలందరికీ మొక్కలు అందజేసి "ఏక్ పేడ్ మాకే నామ్" (తల్లి పేరు మీద మొక్క)ను నాటించడం జరుగుతుందన్నారు. సజావుగా ఈ కార్యక్రమ నిర్వహణ కోసం ప్రతి పాఠశాలకు ఒక స్పెషల్ ఆఫీసర్ ను నియమించడం జరుగుతోందన్నారు. అదే విధంగా ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రుల నుండి స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు పాల్గొనేలా ఆహ్వానం అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా అందజేస్తున్న భోజన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులకు పాల్గొంటారన్నారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు డా.సర్వేపల్లి రాధాక ృష? మిత్రా కిట్స్ ను పిల్లలందరికీ అందజేయడం జరుగుతోందన్నారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలతో పాటు, అన్ని ప్రైవేటు పాఠశాలలు, కళాశాల యాజమాన్యాలలో పేరెంట్స్, టీచర్స్ సమావేశం నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అదే విధంగా జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతోందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సెక్యూరిటీ గార్డ్స్ కు మూడు నెలల పెండింగ్ వేత్తనాలు వెంటనే ఇవ్వాలి

### - సీఐటీయూ

నంద్యాల ప్రతినిధి. జూలై 05 . (నంది పత్రిక ):నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి మరియు మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ కు మూడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని కోరుతూ చేపట్టిన నిరసన శనివారం నాలుగవ రోజుకు చేరుకున్నాయి. నిరసనలో భాగంగా హాస్పటల్ ఆవరణంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు నాగన్న అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా కార్యదర్శి వెన్న.బాల వెంకట్ సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ కార్యదర్శి ఎన్, చెన్నయ్య మాట్లాడుతూ మూడు నెలలుగా వేతనాలు లేక కార్మికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాంట్రాక్టర్ మాకు అసలే కనిపించడం లేదని ఇక్కడ ఉన్నటువంటి ఎస్ఓ కేజీ రెడ్డి మాత్రం మహిళా సెక్యూరిటీ గార్డ్స్ పైన అనునిత్యం వేధిస్తూ ఎదురు మాట్లాడితే మిమ్మల్ని ఉద్యోగాల నుంచి పీకి పడేస్తా మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకో పోండి అని బెదిరిస్తున్నారని అన్నారు. మూడు నెలల పెండింగ్ వేతనాలు ఉంటే ఏ రకంగా బ్రతుకుతారు ఏ రకంగా తిండి తింటారు ఏ రకంగా పిల్లలకు ఫీజులు చెల్లిస్తారో వారే చెప్పాలని అన్నారు. ఎం ఓ యు లో 18, 600 ఉంటే 8 300 రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని దాదాపు 45 మంది సెక్యూరిటీగా చేయాల్సి ఉంటే కేవలం 37 మందితో మాత్రమే పని చేయించుకుంటూ పబ్బం గడుపుతున్నారని మిగతా ఎనిమిది మంది వేతనాలు ఎవరు తింటున్నారో నిగ్గు తేల్చాలని అన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి సెక్యూరిటీ గార్డ్స్ సమస్యలు వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ నాయకులు లక్ష్మీ, హైమావతి, సుబ్బరాయుడు, ఎస్ లక్ష్మి రమాదేవి, లోకేష్, వినోద్, చిన్న చెన్నయ్య, బాలయ్యతో పాటు





నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే సెక్యూరిటీ గార్డ్స్ అందరూ పాల్గొన్నారు.

# డిజిటల్ అరెస్టు మోసం పై వచ్చే కాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

## కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .

**కర్నూలు నంది పత్రిక...**ఇటువంటి కాల్స్ కు ప్రజలు ఎవ్వరూ స్పందించ వద్దు.వచ్చే కాల్స్ ను బ్లాక్ చేసి, సమాచారాన్ని స్థానిక పోలీసు స్టేషనుకు అందించాలి. మీ బ్యాంకు ఖాతా, పాస్పోర్టు, ఆధార్ కార్డు, మొబైల్స్ కు వచ్చే ఒ.టి.పి.లను ఎవ్వరికీ చెప్పవద్దు.డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ నేరగాళ్ళు వాట్సప్ / స్కైప్ ల ద్వారా వీడియో కాల్స్ చేసి మోసాలకు పాల్పడుతున్నారని అలాంటి వారిపట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని శనివారం కర్నూలు జిల్లా ఎస్పీవిక్రాంత్ పాటిల్ ఐపియస్ విజ్ఞప్తి చేశారు. ఈ మోసాల్లో మోసగాళ్లు పోలీసు అధికారుల పేరుతో కాల్ చేస్తూ, మీ పేరు మీద నేరం జరిగిందని, లేదా అంతర్జాతీయ ఛీటింగ్, డ్రగ్స్, మనీ లాండరింగ్ కేసులు నమోదయ్యాయని, బెదిరింపులకు పాల్పడుతూ వారు వీడియో కాల్ ద్వారా పోలీస్ యూనిఫాం ధరించి మాట్లాడతారన్నారు. ఫేక్ బ్యాడ్జిలు చూపిస్తారు, నకిలీ %×ణ%లు చూపిస్తూ నమ్మకం కలిగించే ప్రయత్నం చేస్తారన్నారు. మోసగాళ్లు ప్రజలను మోసం చేసే తీరు / విధానం .

1. ఫోన్ లేదా వీడియో కాల్ చేస్తారు. , "సైబర్ క్రైమ్ డివిజన్", "నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో", లేదా "ఇంటర్‌పోల్" వంటి కేంద్ర సంస్థల పేర్లు ఉపయోగిస్తారు. 2. ఒక %ౄూ=జజుూ/మీూదీ×ూజు చీఖవీదీజు=/దీూచీఖ ూజజుూఖచీ% మీ పేరిట ఉందని చెబుతారు %--% అందులో నేరపూరిత కార్యకలాపాలు జరిగాయని చెబుతారు.

3. వీడియో కాల్‌లో పోలీసు వేషధారణతో కనిపిస్తూ నకిలీ అరెస్ట్ వారెంట్ చూపిస్తారు. 4. "డిజిటల్ అరెస్ట్" లో మీరు ఈ వీడియో కాల్‌ను డిస్కనెక్ట్ చేయకుండా ఉండాలని, లేకపోతే అరెస్ట్ చేస్తామంటారు. 5. డబ్బు చెల్లించమని బెదిరిస్తారు. మీ ఖాతాల్లో ఉన్న మొత్తం ఆన్‌లైన్‌లో ట్రాన్స్‌ఫర్ చేయాలని గట్టిగా ఒత్తిడి చేస్తారు.

**జిల్లా ప్రజలకు పోలీసుల సూచనలు:** ?వాస్తవికంగాపోలీసు శాఖలు లేదా కేంద్ర ఏజెన్సీలువీడియో కాల్‌లో అరెస్టు లేదా విచారణ చేయవు. ?ఎప్పుడూ దయచేసి వెరిఫై చేయని నంబర్ల నుండి వచ్చిన కాల్‌లకువ్యక్తిగత వివరాలు (%ూఖఎష్ట్రఖుతీ, ూూచీ, ూూ%, బ్యాంక్ డీటెయిల్స్) చెప్పవద్దు. ?అనుమానం కలిగిన వెంటనే 1930 నంబర్‌కు ఫోన్ చేయండి లేదా %ఒఒ.ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.అఅ% వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయండి. ఈ రకమైన మోసాల గురించి మీ కుటుంబ సభ్యులకు, మిత్రులకు తెలియజేయండి %--% ముఖ్యంగా వృద్ధులకు మరియు ఇంటి గృహిణులకు అవగాహన కలిగించండి.

**ముఖ్య హెచ్చరిక:** మీరు ఎటువంటి నేరంలో పాలుపంచుకోకపోయినా, మీరు అమాయకుడైనా, ఈ మోసగాళ్ల బెదిరింపులకు భయపడి డబ్బులు పంపితే, మీరు మోసపోతారు. ఒక్కసారి డబ్బులు పంపిన తర్వాత వాటిని తిరిగి పొందడం చాలా కష్టమవుతుంది.

**ముఖ్య సమాచారం:** సైబర్ మోసాల నివేదిక కోసం హెల్ప్‌లైన్ నంబర్: 1930 ఫిర్యాదు కోసం వెబ్‌సైట్: ఈ ఆధునిక కాలంలో టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందుతుందో



మోసగాళ్లు కూడా ఆ టెక్నాలజీని వినియోగించుకుంటున్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, డిజిటల్ మోసాల బారిన పడకుండా, పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని, ఈ తరహా నేరాల్లో ఎవరైనా నగదును పోగొట్టు కొన్నట్లయితే 1930 కు లేదా నేషనల్ సైబరు క్రైం పోర్టల్లో కు ఫిర్యాదు చేయాలని జిల్లా ప్రజలను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ కోరారు.

# శాంతిరామ్ ఇంజినీరింగ్ విద్యార్థుల అసాధారణ ప్రదర్శన



**నంద్యాల ప్రతినిధి. జూలై 05 . (నంది పత్రిక ):**నంద్యాల, కర్నూలు జిల్లా: శాంతిరామ్ ఇంజినీరింగ్ కాలేజ్ కు చెందిన షేక్ ఇలియాస్ స్వయం నోతెల్ స్థానిక కేంద్రం కు స్పోక్ గా చేసిన సేవలను గుర్తిస్తూ, భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న నోటల్ వారు అభినందన పత్రము ను ప్రదానం చేశారు.2025 జనవరి నుండి ఏప్రిల్ వరకు జరిగిన నోటెల్ ఆన్‌లైన్ సర్టిఫికేషన్ కోర్సులలో విద్యార్థులు మరియు అధ్యాపకులు చురుకుగా పాల్గొనడం ద్వారా, శాంతిరామ్ ఇంజినీరింగ్ కాలేజ్‌కు "%ూూ%" రేటింగ్ లభించింది. ఈ విజయవంతమైన ప్రదర్శనలో మొత్తం 1202 మంది విద్యార్థులు హాజరై, క్రింది విధంగా ఫలితాలు సాధించారు:15 మంది టాపర్లు,17 గోల్డ్ సర్టిఫికెట్లు,170 సిల్వర్ సర్టిఫికెట్లు,402 ఎలిటే స్థాయిలో 291 మంది విజయవంతంగా పూర్తి చేసినవారు.ఈ సర్టిఫికెట్‌ను ఐఐటీ మద్రాస్ నందు నౌతెల్ సమన్వయకర్త ప్రొఫెసర్ ఆంద్రూ థంగరాజ్ అందజేశారు.ఈ సందర్భంగా కాలేజ్ ప్రిన్సిపల్ డా. ఎం. వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఇది మా కాలేజ్ విద్యా ప్రమాణాలకు గౌరవాన్ని తీసుకొచ్చిన సందర్భం. షేక్ ఇలియాస్ నిరంతర కృషికి ఇది ప్రతిఫలంగా నిలిచింది.విద్యార్థులు నౌటెల్ ప్లాట్‌ఫారమ్ ద్వారా తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకోవడంలో చూపిన ఉత్సాహం ప్రశంసనీయం," అని పేర్కొన్నారు.కాలేజ్ మేనేజ్మెంట్, అధ్యాపకవర్గం మరియు విద్యార్థులు షేక్ ఇలియాస్ ని హృదయపూర్వకంగా అభినందించారు.

# విద్యార్థుల సమస్యల పరిష్కారమే అర్ఎస్యూ లక్ష్యం




## -రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుమల్ల శ్రీధర్

**నంద్యాల ప్రతినిధి. జూలై 05 . (నంది పత్రిక ):**జులై5 రెవల్యూషనరీ విద్యార్థి సంఘం (అర్ఎస్యూ )12 ఆవిరావే దినోత్సవం సందర్భంగా నంద్యాలలోని జిల్లా కమిటీ ఏర్పాటు చేసిన కార్యక్రమం లో అర్ఎస్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుమల్ల శ్రీధర్ పాల్గొన్నారు మొదట జెండా ఆవిష్కరణ చేసి అనంతరం అర్ఎస్యూ నంద్యాల జిల్లా 12 వ మహాసభ లో అయన మాట్లాడుతూ అర్ఎస్యూ 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12 సంవత్సరంలోకి అడుగు పెట్టిందనితెలిపారు. దేశం లో ప్రధానంగా తెలుగు రాష్టాల లో వెనుకబడిన ప్రాంతాల లో విద్యా,వైద్య%శీ%, ఉపాధి తో పాటు అన్ని రంగాలు అభివృద్ధి చెందాలని 2014 జులై 5 తేది అర్ఎస్యూ ఆవిర్భవించిందని తెలిపారు. సంఘం ఆవిరావం తర్వాత అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించిందని తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాల కోసం అలుపెరగని పోరాటం అర్ఎస్యూ చేసిందని అన్నారు.ఉద్యమాలు చేసే సమయంలో నిర్బంధాలను కేసులను లెక్కచేయకుండా విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన పోరాడుతున్న ఏకైక విద్యార్థి సంఘం అర్ఎస్యూ అని తెలిపారు. ఏ రాజకీయ పార్టీకి అనుబంధం కాకుండా స్వతంత్ర విద్యార్థి సంఘ గా ఏర్పడి ఈరోజు తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు,కరా?టకలో విస్తరించిన 42 వేల మంది సభ్యులు ఉన్న ఏకైక విద్యార్థి సంఘం అర్ఎస్యూ అని తెలిపారు. దేశంలో కార్పొరేట్ విద్యా కు వ్యతిరేకంగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ విద్యా పరిరక్షణకు అర్ఎస్యూ పోరాడుతుందని తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం వివక్ష లేకుండా దేశంలోని వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి అన్ని రంగాలు అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల విభజన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల సాధనకు భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతామని తెలిపారు. విద్యార్థుల పక్షాన ఈ సమస్య వచ్చినా ముందుండి పోరాడాలని మహాసభ లో అర్ఎస్యూ నాయకత్వానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో అర్ఎస్యూ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ నంద్యాల పట్టణ అధ్యక్షులు కౌశిక్ అశోక. చాంద్ భాషా. విష?వర్ధన్. కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రాజుగురువాయపల్లె గ్రామంలో సాగు చేసిన ప్రొద్దుతిరుగుడు పంట పరిశీలన

## బెట్ట పరిస్థితి రాకుండా,(నీటి ఎద్దడి) సంభవించకుండా తగు సంరక్షణ చర్యలు పాటించాలి,యమ్ ఏ ఓ మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి



**ముద్దనూరు నంది పత్రిక జూలై 5** ముద్దనూరు మండలంలోని రాజుగురువాయపల్లె గ్రామంలో సాగుచేసిన ప్రొద్దుతిరుగుడు పంటను పరిశీలించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నల్లబెల్లె,రాజు గురువాయపల్లె, కె.తిమ్మాపురం, పెనీకలపాడు, గ్రామాల్లో ప్రొద్దుతిరుగుడు పంటను సాగు చేశారని తెలిపారు. గ్రామ రైతులతో కలసి ప్రొద్దుతిరుగుడు పంటను పరిశీలించినట్లు తెలిపారు.అయితే సకాలంలో వర్షాలు లేక తక్కువ వర్షపాతము నమోదు అవడం వలన భూమిలో తేమ శాతం తక్కువ ఉండటం వలన పంట వడలి పోయి వాడు ముఖం పట్టింది అని రైతులు తెలిపారు.అయితే బెట్ట (నీటిఎద్దడి) నుండి పంట ను కాపాడుకోవాలని ఏవో రైతులకు సూచించారు.బెట్ట పరిస్థితి ఏర్పడిన పొలాల్లో యూరియా 10 గ్రాములు లేదా 19.19.19 లేదా మల్టీ కె అనే ఎరువును 5 గ్రాములు చొప్పున ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి అన్నారు. అయితే రైతులు తప్పనిసరిగా బెట్ట నివారణ( సంరక్షణ )చర్యలు పాటించి పంటను కాపాడుకోవాలి అని తెలిపారు.రైతులు ఇంకా 10 రోజుల్లో వర్షపాతం నమోదు కాకపోతే ఒక్కొక్క ఎకరానికి 5000 చొప్పున పెట్టుబడి పెట్టిన డబ్బులు నష్టపోవాల్సి వస్తుంది అన్నారు.సకాలంలో వర్షం రాకపోతే తీవ్రంగా రైతులు నష్టపోతామని తెలిపారు.ఈ విషయాన్ని ఉన్నతాధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ యమ్.పి.ఈ.ఓ.యమ్.జ్యోతి,పకృతి వ్యవసాయ విభాగం యల్ 1 ఆర్.రామ సుధ,మరియు గ్రామ రైతులు ,పాల్గొన్నారు.

# పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తగ్గించాలి

## -స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలి

## -ఆదానితో జరిగిన విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలి

**నంద్యాల ప్రతినిధి. జూలై 05 . (నంది పత్రిక ):**సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు స్థానిక సంజీవనగర్ గేట్ సర్కిల్లో సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నిరసన తెలపడం జరిగిందని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ ఏఐటియుసి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమని శ్రీనివాసులు డి శ్రీనివాసులు తెలిపారు.అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలోనే విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో 15 ,485 కోట్ల భారం ప్రజలపై మోపింది.అంతేకాక గృహాలకు స్మార్ట్ మీటర్లు బిగించేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నది కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలకు తిలోదకాలు ఇచ్చి విద్యుత్ బారాలను మోపడం ప్రజలను దారుణంగా మోసగించడమేనని అన్నారు.గతంలో చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉండగా విద్యుత్తు చార్జీల పెంపుదలను తీవ్రంగా వ్యతిరేకించారు మంత్రి లోకేష్ స్మార్ట్ మీటర్లు బిగిస్తే ప్రజలు పగల గొట్టాలని అందుకు నాదే బాధ్యత అన్నారు నేడు నోరు మెదపడం లేదు ఆదానితో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని గతంలో వారు డిమాండ్ చేశారు గత ఎన్నికల సందర్భంగా తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని స్మార్ట్ మీటర్ల ఏర్పాటును రద్దు చేస్తామని అక్రమంగా జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. కానీ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన ఏడాది కాలంలో నాలుగు సార్లు విద్యుత్తు చార్జీల బారాలను ప్రజలపై మోపాడు గృహవి నియోగాలకు సంబంధించిన విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించేందుకు సిద్ధమయ్యారు.గతంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆదానితో చేసుకున్న ఒప్పందాల వల్ల రానున్న 25 ఏళ్ల పాటు దాదాపు ఒక లక్ష పదివేల కోట్ల రూపాయల భారం ప్రజలపై పడుతుంది. ఈ ఒప్పందాలపై కూటమి ప్రభుత్వం




కనీసం సమీక్ష కాని నోరు మెదపడం కానీ చేయడం లేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలు తగ్గించాలని స్మార్ట్ మీటర్లు ఏర్పాటును ఉపసంహరించుకోవాలని ఆదానితో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితిగా డిమాండ్ చేస్తున్నాం .ఈ కార్యక్రమంలో సిపిఐ ఏఐటీయూసీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది .

# అన్నదాత సుఖీభవ లిస్టులో పేరు లేని రైతులు ఆర్ ఎస్ కె లను సంప్రదించగలరు, ఏ ఓ స్వాతి..



**నంది పత్రిక వెలుగోడు:** మండలంలోని రైతు సోదరులందరికీ అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి గ్రీవెన్స్ మాడ్యూల్ అందుబాటులో ఉంచబడిందని మండల వ్యవసాయ అధికారి స్వాతి తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అన్నదాత సుఖీభవ లిస్టులో ఇంకా తమ పేర్లు నమోదు కాకపోయిన రైతు సోదరులు తాము నివసిస్తున్న గ్రామాల్లోని ఆర్ ఎస్ కె (రైతు సేవా కేంద్రం)సిబ్బందిని వెంటనే సంప్రదించాలని సూచించారు. ఈ మాడ్యూల్ ద్వారా రైతులు తమ వివరాలను సరిచేసుకునే, తిరిగి నమోదు చేసుకునే అవకాశం కలిగి ఉంటారు. ప్రభుత్వ పథకానికి అర్హత కలిగిన ప్రతి రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. సమయానుకూలంగా స్పందించటం ద్వారా అర్హులైన రైతులు అన్నదాత సుఖీభవ ప్రయోజనాలను పొందవచ్చని మండల వ్యవసాయ శాఖ సూచించింది.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం.

## మనప్రభుత్వం మంచి ప్రభుత్వం -డోన్ ఎంఎల్ఎ- మాజీ ఎంఎల్ఎ.

**బేతంచెర్ల జులై 05 ( నంది పత్రిక ).** సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా డోన్ ఎంఎల్ఏ.కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, డోన్ మాజీ ఎంఎల్ఏ కోట్ల సుజాతమ్మ ఇరువురు కలిసి శనివారం నాడు బేతంచెర్ల మండలంలోని బుగ్గాని పల్లె, బుగ్గాని పల్లె తాండ, సిమెంట్ నగర్ గ్రామాలలో ఇంటింటి దగ్గరకు వెళ్లి, ప్రజలతో మమేకమై, గడిచిన సంవత్సర కాలంలో మన ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరించారు. పేదరికం లేని సమాజ స్థాపనే లక్ష్యంగా మన ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఇల్లు, ఇంటి స్థలం లేని వాళ్ళే ఉండ కూడదన్న లక్ష్యంతో ముందుకు సాగుతుందన్నారు.కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల కిచ్చిన వాగ్ధానాలలో ఒకటైన, పింఛన్ ను ప్రతి నెల ఒకటో తేదీనాడే,ఉదయం 6 గంటలకే పింఛన్ దారులకు పింఛన్ అందజేస్తున్న మంచి ప్రభుత్వం మన ప్రభుత్వం అన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం. ప్రజల వద్దకు పాలన కాదు, ప్రజల మధ్యే పాలన, ఇంటింటికి సుపరిపాలన అందించే ప్రభుత్వం మన ప్రభుత్వం అన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కొరకు, మైనార్టీల అభివృద్ధికొరకు మన రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. బలహీన వర్గాలు, దళితులు రాష్ట్ర ప్రభుత్వానికి రెండు కళ్లలాంటి వన్నారు. అభివృద్ధి, సంక్షేమం మన ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో బేతంచెర్ల నగర పంచాయితి కమిషనర్ హరిప్రసాద్, వర్ధన్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ ఉన్నం



ఎల్లనాగయ్య, టిడిపి సీనియర్ నాయకురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మి, టిడిపి సీనియర్ నాయకులు పోలూరు బ్రదర్స్,తిరుమలేష్ చౌదరి,ఉన్నం చంద్ర శేఖర్, భీమేశ్వర రెడ్డి,బిజెపి నాయకులు నాగ మోహన్ రెడ్డి, మండల, గ్రామ టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# తనిఖీ సమయంలో రికార్డులు అన్ని ఉండాలి

## రోడ్డు భద్రత..ప్రమాదాల నివారణ పై అవగాహన సదస్సు

## ట్రాఫిక్ సిఐ గంటా శ్రీనివాసులు




**ఆదోని ప్రతినిధి,జూన్ 5, నంది న్యూస్ :** ఆదోని పట్టణంలో పోలీసులు తనిఖీ చేసే సమయంలో వాహనదారులు రికార్డులన్నీ తమ వద్ద ఉంచుకోవాలని ట్రాఫిక్ సిఐ గంటా శ్రీనివాసులు అన్నారు. శనివారం స్థానిక అభయ ఆంజనేయ స్వామి గుడి రోడ్డు ముందర రోడ్డు భద్రత ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గంట శ్రీనివాస్ మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరు కూడా ట్రాఫిక్ రూల్స్ ను పాటించి తమకు సహకరించాలని కోరారు. కొత్తగా అమలవుతున్న జరిమానాల గురించి ఆటో డ్రైవర్లకు వివరించారు. డ్రైవింగ్ లైసెన్స్, ఆర్ సి, ఇన్సూరెన్స్,పొల్యూషన్, హెల్మెట్ తప్పకుండా ఉండాలని తెలిపారు. నంది న్యూస్ లో వచ్చిన కథనానికి స్పందిస్తూ ఎవరైనా ప్రధాన రహదారుల్లో ఉన్నటువంటి షాప్ యాజమాన్యాలు ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని లేని సమక్షంలో జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.

# హరిత బనగానపల్లెగా చూడాలన్నదే లక్ష్యం.. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి







**మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని బనగానపల్లెలో పాఠశాల విద్యార్థులచే మొక్కలు నాటే కార్యక్రమం బీసీ ఇందిరమ్మ సొంత నిధులతో మొక్కలు నాటే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం హరిత బనగానపల్లె బహిరంగ సభలో మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి తో కలిసి పాల్గొన్న కలెక్టర్ రాజకుమారి గణియా**

బనగానపల్లె జూలై 5 నంది పత్రిక బనగానపల్లెను పచ్చదనంతో నింపాలనే ఆశయంతో మొక్కలు నాటే కార్యక్రమాని శ్రీకారం చుట్టామని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. శనివారము ఆయన జన్మదినం సందర్భంగా పట్టణంలో రోడ్ల డివైడర్ల మీదుగా మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ పాల్గొని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను సంరక్షించి.. చెట్లుగా మార్చాల్సిన బాధ్యత బనగానపల్లె ప్రజలదేనన్నారు మంత్రి పుట్టినరోజు సందర్భంగా మంత్రికి అభిమానులు, కార్యకర్తల నుంచి అభినందనలు శనివారము మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి జన్మదినం సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల నుండి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఇదే సందర్భంలో ఆయన బనగానపల్లెను పచ్చదనంతో నింపాలనే మహోన్నత ఆలోచనతో ఈ మొక్కలు నాటే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ప్రజలంతా సహకరించాలని జనార్దన్ రెడ్డి పిలుపునిచ్చారు. ముందుగా ఈ మొక్కలు నాటే కార్యక్రమం పై ర్యాలీ ప్రారంభించారు ఈ ర్యాలీ మంత్రి క్యాంప్ కార్యాలయం నుంచి స్థానిక పెట్రోల్ బంకు సర్కిల్ వరకు విద్యార్థులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులతో కలిసి మంత్రి దంపతులు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం పెట్రోల్ బంకు సర్కిల్ వద్ద నిర్వహించిన హరిత బనగానపల్లె బహిరంగ సభలో నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తోపాటు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి – ఇందిరమ్మ దంపతులు పాల్గొన్నారు బహిరంగ సభ అనంతరం పెట్రోల్ బంకు సర్కిల్ నుంచి బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రి వరకు నిర్వహించిన ర్యాలీలో బనగానపల్లె ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, కలెక్టర్ రాజకుమార్ గణియా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.. అనంతరం బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ తో కలిసి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మొక్కలు నాటడం నాటారు. అదేవిధంగా బనగానపల్లెలోని రోడ్డు డివైడర్లలో విద్యార్థులు యువతతో కలిసి బీసీ ఇందిరమ్మ మొక్కలు నాటడం జరిగింది.. ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తంగా రూ. 30 లక్షల విలువైన మొక్కలు – కుండీలు కొనుగోలు చేసి.. దాదాపుగా 5 వేల మొక్కలను నాటడం ద్వారా హరిత బనగానపల్లె సంకల్పానికి శ్రీకారం చుట్టడం జరిగింది..

**మంత్రికి పుట్టినరోజు అభినందనల వెల్లువ** మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని పెద్ద ఎత్తున బనగానపల్లె నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ ఉద్యోగులు, పోలీస్ శాఖ ఉన్నతాధికారులు, ఆర్ అండ్ బీ శాఖ అధికారులు, డాక్టర్ లు, నియోజకవర్గం ప్రజలు, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది..

**మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ** తన పుట్టినరోజు సందర్భంగా బనగానపల్లెను పచ్చదనంతో నింపాలనే ఆలోచనతో ఈ మొక్కలు నాటే మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ఈ కార్యక్రమానికి ప్రజలంతా సహకరించాలని పిలుపునిచ్చారు.. గతంలో పచ్చగా ఉండే బనగానపల్లె నేడు ఎక్కడ చూసినా సిమెంట్ రోడ్లు, భారీ నిర్మాణాలతో కాంక్రీట్ జంగిల్ గా మారిపోయిందన్నారు.. నేడు హరిత బనగానపల్లెగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో.. నా సతీమణి బీసీ ఇందిరమ్మ తన సొంత నిధులు రూ. 30 లక్షలతో మొక్కలు – కుండీలు కొనుగోలు చేసి.. మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.

**జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ** బనగానపల్లె పట్టణంలో మొక్కలు నాటే కార్యక్రమానికి ప్రజలు, విద్యార్థులు, యువత భారీ ఎత్తున తరలిరావడం సంతోషం కలిగించిందన్నారు.. బనగానపల్లె పట్టణంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి – ఇందిరమ్మ దంపతుల ఆధ్వర్యంలో చాలా మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అభినందనలు తెలిపారు.. ఆంధ్రప్రదేశ్ ను ఆరోగ్య – సంతోష – సుసంపన్న రాష్ట్రంగా చూడాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన అన్నారు.. మన గ్రామం.. మన ఇళ్లు.. మన నుంచి మార్పు మొదలైతేనే ఇటువంటి సామాజిక కార్యక్రమాలు విజయవంతం అవుతాయన్నారు.. ముఖ్యంగా ప్రజల భాగస్వామ్యం లేకుండా ఏ కార్యక్రమాన్ని విజయవంతం చేయలేమని.. కాబట్టి ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు అయి విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.. గతంలో ప్లాస్టిక్ రహిత బనగానపల్లె నినాదంతో ముందుకు వెళ్లి విజయవంతం చేశారన్నారు.. మంచి నీరు, గాలి, ఆరోగ్యం, వాతావరణం కోసం బనగానపల్లె ప్రజలు ప్లాస్టిక్ ను పూర్తిగా వదిలేయడం చాలా సంతోషకరమైన విషయం.. అయితే దానిని నిరంతరాయంగా కొనసాగించాలని సూచించారు.. నేడు నాటే మొక్కలను జాగ్రత్తగా పెంచి పెద్ద చేయాల్సిన బాధ్యత విద్యార్థులదే అన్నారు.

**బీసీ ఇందిరమ్మ మాట్లాడుతూ**

ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారికి బనగానపల్లె ను చూస్తే ఒక ఆశ్రమం తరహాలో పచ్చదనం కనిపించాలనే.. లక్ష్యంతో తామంతా కృషి చేస్తున్నామన్నారు.. 6 నెలల క్రితం మొదలుపెట్టిన ప్లాస్టిక్ రహిత బనగానపల్లె కార్యక్రమానికి సహకరించిన షాపులు, యాజమాన్యాలు, విద్యార్థులు, యువత బనగానపల్లె ప్రజలకు ధన్యవాదాలఅన్నారు.

# హెల్త్ క్లినిక్స్ ఆకస్మిక తనిఖీ.

## జిల్లా నోడల్ ఆఫీసర్ జగదీష్ చంద్ర రెడ్డి.



బేతంచెర్ల జులై 05 ( నందిపత్రిక ). బేతంచెర్ల మండలంలోని గ్రామాలైన కొలుముల పల్లె, ముద్దవరం గ్రామాలలో ఉన్న హెల్త్ క్లినిక్స్ ను చంద్రన్న సంచార చికిత్స వాహనం ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై,జిల్లా నోడల్ ఆఫీసర్ జగదీశ్ చంద్ర రెడ్డి శనివారం నాడు క్లినిక్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రజలకు అందుతున్న వైద్య సేవలు గురించి అరా తీశారు. హైపర్ టెన్షన్, మధుమేహ రోగులకు చేసే పరీక్షలు,గర్భిణీలకు చేసే పరీక్షలు పరిశీలించడం జరిగింది. క్లినిక్స్ కు సంబంధించి రికార్డ్స్ పరిశీలించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ విజయ భాస్కర్,డాక్టర్ సాయిశ్రీ, డిఇఓ. సురేష్,రవి,ఎంఎల్ హెచ్ పిఎస్,ఎఎన్ఎమ్స్ సావిత్రి, రజిత మరియు ఆశా కార్యకర్తలు మంజుల తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురుపూజ మహోత్సవం



సిరివెళ్ల(నంది పత్రిక)సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో గల శ్రీ వీరభద్ర చెన్నకేశవ స్వామి ఆలయ ఆవరణంలో రాష్ట్రీయ స్వయంసేవక సంఘం ఆధ్వర్యంలో గురుపూజ మహోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్ఎస్ఎస్ వ్యవసాయ ప్రముఖ వెంకట్రాముడు మరియు ఆర్ఎస్ఎస్ ఖండ వ్యవస్థా ప్రముఖ వరప్రసాద్ పాల్గొని గురుపూజ మహోత్సవం గురించి, గురువుల ప్రాముఖ్యత గురించి హిందూ బంధువులందరికీ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రకండ సహకార దర్శినాగమల్లేశ్వర రెడ్డి , సుబ్బరాయుడు స్వామి, రామ సుబ్బారెడ్డి, రామ గోవిందు, సుబ్బారావు, శ్రీనివాసులు, నరసింహ, నాయుడు, పుల్లయ్య, కృష?డు,గ్రామ పెద్దలు హిందూ బంధువులు పాల్గొన్నారు.

## రాయలసీమలోఈనెల జూలై లో రేజాంగుల కలశ యాత్ర



ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 4 నంది పత్రిక అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఈ యాత్ర జరుగుతుందని ఆళ్లగడ్డ బృందావన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వీపనగండ్ల శ్రీనివాసులు తెలిపారు. శనివారం పట్టణంలోని బృందావన్ జూనియర్ కళాశాలలో వీపనగండ్ల శ్రీనివాసులు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అఖిలభారత యాదవ మహాసభ రాయలసీమ జిల్లాల కన్వీనర్ శేష పని యాదవ్, కాటమరాజు పచ్చిక బిళ్ళ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు చింతల మోహన్ రావు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1962వ సంవత్సరంలో భారత్ చైనాల మధ్య యుద్ధం జరిగింది ఆ యుద్ధంలో యాదవ అహిర్ రెజిమెంట్ దాదాపు 4,000 మంది చైనా సైనికులను 118 మంది కలిసి చైనా తో వీరోచితంగా పోరాడి వారిని మట్టుకరిపించిన చరిత్ర యాదవ అహిర్రెజ్మెంట్కు ఉంది చైనా భారత్ ల మధ్య జరిగిన యుద్ధంలో 114 మంది యాదవ సైనికులు మరణించడం జరిగిందిని 2015 వ సంవత్సరంలో కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం యాదవ అహిరజ్మెంటును రద్దు చేశారన్నారు అందుకు నిరసనగా అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో భారతదేశ మొత్తం రేజంగుల కలస యాత్ర జరుగుతుందని అందులో భాగంగానే జులై నెలలో రాయలసీమ ప్రాంతంలో రేజాంగుల కలశ యాత్ర ప్రవేశిస్తుంది ఈ కలశ యాత్రను రాయలసీమ ప్రాంతంలో పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని ఆయన తెలిపారు రాయలసీమలో ఈ యాత్ర నంద్యాల, ఆళ్లగడ్డ, కోవెలకుంట్ల,బనగానపల్లె, పాణ్యం,గడివేముల, బండి ఆత్మకూరు, వెలుగోడు, ఆత్మకూరు,పాములపాడు, జూపాడు బంగ్లా నందికొట్కూర్ కర్నూల్ డోన్ గుత్తి అనంతపూర్ కడప చిత్తూరులలో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ నంద్యాల జిల్లా కన్వీనర్ పెరుగు శివకృష? యాదవ్, రాయలసీమ విశ్వవిద్యాలయం ఉద్యోగుల సంఘం నాయకులు రమేష్ యాదవ్ నంద్యాల జిల్లా బీసీ చైతన్య వేదిక జిల్లా అధ్యక్షులు వెంకటసుబ్బయ్య యాదవ్ కోటి యాదవ్ మహేష్ యాదవ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తగ్గించాలి.

**స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలి. అదానీతో జరిగిన విద్యుత్ ఒప్పందాలను రద్దుచేయాలి- సిపిఐ**

బేతంచెర్ల జులై 05 ( నంది పత్రిక ). సీపీఐపార్టీ రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా,బేతంచర్ల పట్టణంలోని పాత బస్టాండ్ నందు సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్, పట్టణ కార్యదర్శి నాగరాజు ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించదమైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో రూ.15,485 కోట్ల భారం ప్రజలపై మోపింది. అంతేగాక గృహాలకు స్మార్ట్ మీటర్లను బిగించేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నది. కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలకు తిలోదకాలు ఇచ్చి విద్యుత్ చార్జీల భారాలను మోపటం ప్రజలను దారుణంగా మోసగించడమే.గతంలో చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉండగా విద్యుత్ చార్జీల పెంపుదలను తీవ్రంగా వ్యతిరేకించారు.స్మార్ట్ మీటర్ల ఏర్పాటును అడ్డుకోవాలని, అవసరమైతే పగలగొట్టాలని సూచించారు.ఆదానీతో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల సందర్భంగా తాము అధికారంలోకి వస్తే, విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని,స్మార్ట్ మీటర్ల ఏర్పాటును రద్దు చేస్తామని, అక్రమంగా జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. కాని రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన ఏడాది కాలంలోనే, 4 సార్లు విద్యుత్ చార్జీల భారాలను వినియోగదారులపై మోపారు. గృహ వినియోగాలకు సంబంధించి విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించేందుకు సిద్ధమయ్యారు.గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆదానీతో చేసుకున్న ఒప్పందాల వల్ల రానున్న 25ఏళ్ల పాటు దాదాపు ఒక లక్షా పదివేల కోట్ల రూపాయల భారం ప్రజలపై పడుతుంది. ఈ ఒప్పందాలపై కూటమి ప్రభుత్వం కనీసం సమీక్ష గాని, కనీసం నోరు మెదపడంగానీ చేయడం లేదు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని, అదానీతో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ప్రజలపై విద్యుత్ పెనుభారాలను వ్యతిరేకిస్తూ ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు తాలూకా తిరుమలేష్,దస్తగిరి,ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, సీపీఐ నాయకులు ఏసన్న,గోపాల్,మద్దిలేటి, హర్ష,రామదాస్, శంకర్,ధనుంజయ, ఎఐఎస్ఎఫ్ మండల కార్యదర్శులు ప్రదీప్,ఎల్లకృష?,భాస్కర్,మధు, కార్తీకె.సాయి,శివరాముడు, రవి,వినయ్ తదితరులు పాల్గొన్నారు.




## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన టీడీపీ నంద్యాల పార్లమెంట్ బిసి సంఘం స్పోక్ పర్సన్ సల్లానాగరాజు



నంది పత్రిక / చాగలమర్రి న్యూస్. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఆళ్లగడ్డ ఎంఎల్ఎ భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన చాగలమర్రి లో 217బూత్ పరిధిలో తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంటు స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు నిర్వహించటం జరిగింది. ఇంటింటికీ వెళ్లిన టీడీపీ నేతలు, కార్యకర్తలు కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమం సాధించిన ప్రగతి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహులు, వీరం రెడ్డి భాస్కర్ రెడ్డి,సుద్దపల్లె వలి, టైలర్ భాష, చోటు, మోహన్ కృష? తదితరులు పాల్గొన్నారు.

# 167 జాతీయ రహదారిని పూర్తిస్థాయిలో నిర్మించాలి.

**ప్రజలకు అసౌకర్యం తొలగించాలి**



ఆదోని జూలై 5: కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాలను కలిపే అతి ముఖ్యమైన 167 జాతీయ రహదారిని అసంపూర్తిగా వదిలివేయడం వల్ల ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యంగా కరా?టక లోని బళ్లారి నుంచి చింతకుంట మీదుగా ఆదోని, ఆలూరు, మంత్రాలయం కు వెళ్లే 167 జాతీయ రహదారి లో చింతకుంట సమీపంలో మూడు వంతెనలు అసంపూర్తిగా గత మూడు సంవత్సరాల నుండి నిర్మాణం పూర్తి చేయకుండా వదిలివేయడం వల్ల ఈ రోడ్లో భారీ వాహనాలు, బస్సులు, ఇతర వాహనదారులు వెళ్లడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ రోడ్డు మంత్రాలయం కు వెళ్లే భక్తులకు అతి ముఖ్యమైనది. ఇలాంటి రోడ్డును ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలివేయడం చాలా శోచనీయమని విమర్శించారు. అంతేకాకుండా బళ్లారి, జిందాల్ ఫ్యాక్టరీ నుంచి వచ్చే భారీ వాహనాలు కల్వర్టులు పూర్తి చేయకపోవడం వల్ల ఈ వంతెనలు వద్ద బోల్తా పడటం జరుగుతుందని అనేక ప్రమాదాలకు కూడా ఈ మూడు కల్వర్టుల వద్ద జరగడం జరిగిందని అన్నారు. అధికారులు, ప్రభుత్వం కూడా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై అనేక విమర్శలు కూడా వినిపిస్తున్నాయని స్పష్టం చేశారు.బళ్లారి నుంచి హైదరాబాదు, రాయచూర్ మొదలగు ప్రాంతాలకు వెళ్లడానికి కూడా ఇదే రోడ్డు ప్రజలకు అందుబాటులో ఉందని, కాబట్టి అసంపూర్తిగా ఉన్న మూడు బ్రిడ్జిలను వెంటనే నిర్మించి ప్రజలకు ఇబ్బందులు తొలగించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నానని పేర్కొన్నారు.అలాగే ఆలూరు దాటిన తర్వాత బెలగొండ ఆంజనేయస్వామి ఆర్చి వద్ద కూడా రోడ్డు అసంపూర్తిగానే ఒక కిలోమీటర్ వరకు ఉండటం వల్ల వాహనదారులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. అలాగే చత్ర గుడి నుండి కరా?టకలోని ఎర్రగుడి మీదుగా వెళ్లే ఆంధ్ర రాష్ట్ర పరిధిలో ఉన్న పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఉండే రోడ్డు కూడా మూడు కిలోమీటర్ల వరకు పూర్తి అధ్వానంగా తయారైంది. కాబట్టి వెంటనే వెంటనే మన ఆంధ్ర రాష్టమూడు కిలోమీటర్ల రోడ్డును పునర్నిర్మించి కరా?టక, ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని చంద్రశేఖర్ రెడ్డి కోరారు.

## సామాజిక బాధ్యతగా అల్ట్రాటెక్ సంస్థ వైద్య పరికరాల వితరణ చేయడం అభినందనీయం

### -జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి



నంద్యాల ప్రతినిధి. జూలై 05 . (నంది పత్రిక ):అల్ట్రాటెక్ సిమెంటు సంస్థ వారు కార్పొరేట్ సామాజిక బాధ్యతగా పలు రకాల వైద్య పరికరాలను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అందజేయడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు.శనివారం కలెక్టరేట్ లో అల్ట్రాటెక్ సంస్థ వారు కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సుమారు రూ. 12 లక్షల విలువైన వైద్య పరికరాలను కలెక్టర్ సమక్షంలో సర్వజన ఆసుపత్రి వైద్యాధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... అల్ట్రాటెక్ సంస్థ వారు కార్పొరేట్ సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలను అందజేయడం సంతోషకరమన్నారు. ఇందులో ఒక ఈసిజి మెషిన్, 2 డెఫ్రిబిలేటర్స్, 1 సక్షన్ అప్పారేటస్, 2 వైన్ ఫైండర్స్ అందజేయడం జరిగిందన్నారు. ఈ వైద్య పరికరాల ద్వారా జిల్లా సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో మరింత మెరుగ్గా సేవలు అందజేసే అవకాశం ఏర్పడిందన్నారు. అల్ట్రాటెక్ సంస్థ వారిని స్ఫూర్తిగా తీసుకొని మరింత మంది కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.అంతకుముందు జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవల గురించి కలెక్టర్ అల్ట్రాటెక్ సంస్థ ప్రతినిధులకు వివరించారు.కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ మల్లీశ్వరి, యూనిట్ హెడ్ సాజేంద్ర కుమార్, సిఎస్ఆర్ అడ్మిన్ అంజన్ ప్రకాష్, సిఎస్ఆర్ హెడ్ సురేష్, సిఎస్ఆర్ మేనేజర్ గోపాల్ రెడ్డి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.ప్రసన్నకుమార్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## డ్రంక్ అండ్ డ్రైవ్ లో 104 మంది పై కేసు నమోదు

నంద్యాల ప్రతినిధి. జూలై 05 . (నంది పత్రిక ):నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ మంద. జావళి ఆలోన్స్ సూచనలతో రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నంద్యాల సబ్ డివిజన్లోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలలో స్కూలు,కాలేజీలు,ముఖ్యమైన కూడళ్లలో లారీ మరియు ఆటో అసోసియేషన్ వారికి వివిధ రకాలుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నంద్యాల సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 104 మందిని గుర్తించి వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయగా ఇందులో ట్రాఫిక్ పోలీస్ వారు 60 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగింది. కేసు నమోదు అనంతరం వారిని కోర్ట్ నందు హాజరు పరచగా కోర్టు వారు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున 1,04,000/- రూపాయలు జరిమాన విధించడం జరిగింది.నంద్యాల సబ్ డివిజన్ పోలీసుల పనితీరును జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.



# పకడ్బందీగా మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ ఏర్పాట్లు

**ఈనెల 10వ తేదీన నిర్వహించే మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ లను విజయవంతం చేయండి**

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ ఏర్పాట్ల నిర్వహణ పై వీసీ ద్వారా అధికారులకు జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.**

వైఎస్సార్ కడప జిల్లా,చీఫ్ బ్యూరో జులై 5: ఈ నెల 10వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ – టీచర్స్ సమావేశాలను పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు శనివారం స్థానిక కలెక్టరేట్ లోని బోర్డు రూమ్ హాల్లో మెగా పేరెంట్స్ – టీచర్స్ మీట్ నిర్వహణ ఏర్పాట్ల పై.. జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తో కలసి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఎంఈఓలు మండల అభివ ృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు,జూనియర్ ప్రభుత్వ ,ప్రవేటు విద్యా సంస్థల అధ్యాపకులతో వర్చువల్ విధానంలో సమావేశం నిర్వహించారు. ఈ సందఠరేగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ....ఈ నెల 10వ తేదీన జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రవేట్ ,ఎయిడెడ్ పాఠశాలల్లో,కళాశాలలో మెగా పేరెంట్ టీచర్స్ సమావేశాన్ని పక్కా ప్రణాళికతో పకడ్బందీగా నిర్వహించాలన్నారు. 'పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ఈ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలు ప్రతి పేరెంట్ తో పాటు ప్రజాప్రతినిధులు,దాతలు, పూర్వపు విద్యార్థులకు, మీడియా వారికి అందించాలన్నారు.పాఠశాల గదులతో పాటు పరిసర ప్రాంతాల్లో 100శాతం పారిశుద్ధ్య పనులు చేపట్టి పుష్పాలతో పాఠశాలలను సుందరీకరించాలన్నారు.తరగతి గదుల్లోని బోర్డులపై చక్కటి కొటేషన్లు విద్యార్థులతో రాయించాలన్నారు. విద్యార్థులు అందరూ తమ అమ్మ పేరు మీదుగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని పక్కాగా ఏర్పాట్లు చేయాలని విద్యాధికారులను ఆదేశించారు అలాగే మొక్కలు నాటిన అనంతరం వాటి సంరక్షణ పరిరక్షణ చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే లీప్ యాప్ ద్వారా రిజిస్టర్ అయిన విద్యార్థులకు గ్రీన్ పాస్పోర్ట్ అందించాలని అన్నారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని డ్వామా శాఖతో ఎంఈఓ లు




సమన్వయంతో చేసుకొని పని చేయాలన్నారు సమావేశాలకు హాజరైన తల్లిదండ్రులకు, ఆహ్వానితులకు డొక్కా సీతమ్మమధ్యాహ్నం బడి భోజనం ఆహార పదార్థాలను వడ్డించాలని అధికారులను ఆదేశించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు జరిపి మెగాపేరెంట్స్ కమిటీ మీటింగ్ లను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, ఎఫ్ ఓ సోషల్ ఫారెస్ట్రీ శివ కుమార్, జిల్లా పర్యాటకశాఖ అధికారి సురేష్ కుమార్, అగ్రికల్చర్ జెడి చంద్ర నాయక్, మెప్మా పిడి కిరణ్ కుమార్, డ్వామా పిడి ఆదిశేషారెడ్డి,సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, వివిధ జిల్లా శాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం పై టిడిపి ఇంటింటి ప్రచారం



జూపాడుబంగ్లా జులై 5 (నంది పత్రిక) మండలం పరిధిలో నీ పోతులపాడు గ్రామంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య తెలుగు దేశం ప్రభుత్వం చేస్తున్న అభివ ృద్ధి సంక్షేమం గురించి ఇంటింటా ప్రచారం కరపత్రాలను పంపిణీని చేయడం జరిగింది. ఈ సందఠరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా వెనుకబడిన ఇచ్చిన హామీలను అమలుచేసిన ఘనత కూటమి ప్రభుత్వంనికే దక్కిందన్నారు. తల్లీ కి వందనం ఎన్టీఆర్ భరోసా పింఛన్, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ యువతకు ఉద్యోగావకాశాలు ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం సంక్షేమం మరియు అభివ ృద్ధి చేయడంలో కూటమి ప్రభుత్వం సపలీక్రుతం అయింది అన్నారు. మరిన్ని సంక్షేమ పథకాలను అందించి రాష్ట్రాన్ని ముందు కు తీసుకొని వెళ్లెందుకు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క ృషి చేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో మాంద్ర సురేంద్రనాథరెడ్డి, నాగిరెడ్డి, గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, గిరీశ్వర్ రెడ్డి, పోతులపాడు మాజీ సర్పంచ్ రవికాంత్, వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాసులు, క ృష్ణా?రెడ్డి, జంగాలు పెద్దన్న, మండలం ముఖ్యనాయకులు యూనిట్ ఇన్చార్జిలు, మండల అధికారులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జూలై 07 వ తేదీ ( సోమవారం) ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం...

## అర్జీల పరిష్కారం సమాచారం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి కనుక్కోవచ్చు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా...




కర్నూలు నంది పత్రిక......జూలై 07 వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు..జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చు** అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. అలాగే అర్జీదారులు (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

# పీఎం లంక గ్రామాన్ని కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ దత్తత తీసుకున్నారు







**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

నరసాపురం:చీఫ్ బ్యూరో జూలై 5, నంది పత్రిక కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ దత్తత గ్రామం పి.ఎం లంక అభివ ృద్ధికి గ్రామస్తుల సహకారం ఎంతైనా అవసరమైన జిల్లా కలెక్టర్ చదరవాడ నాగరాణి అన్నారు నరసాపురం మండలంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి దత్తతు గ్రామమైన పెద్దమైన వాని లంక గ్రామంలో డెలాయిట్ కంపెనీ సిఎస్ఆర్ ఫండ్స్ తో చేపట్టిన అభివ ృద్ధి పనులను నరసాపురం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి వ్యక్తిగత కార్యదర్శి అనిరుధ్ ఎస్ పులిపాక సంయుక్తంగా శనివారం పరిశీలించారు. తొలుత పిఎం లంక డిజిటల్ భవన్ కు చేరుకుని అక్కడ నిర్వహిస్తున్న నైపుణ్యాభివ ృద్ధి శిక్షణ తరగతులను స్వయంగా పరిశీలించి విద్యార్థులు ఏఏ ప్రాంతాల నుండి వచ్చి శిక్షణ పొందుతున్నారు, తదితర వివరాలను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి వ్యక్తిగత కార్యదర్శి అడిగి తెలుసుకున్నారు. ఈ సందఠరేలో పీఎం ఇంటర్న్నెన్ షిప్ పథకం మీకు తెలుసా అని విద్యార్థులను ప్రశ్నించారు. ఈ పథకం ద్వారా యువత నైపుణ్య అభివ ృద్ధి శిక్షణకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుంటే శిక్షణతో పాటు స్టైఫండ్ ఇవ్వడం జరుగుతుందని, పేరుగాంచిన కంపెనీలో శిక్షణ అనంతరం ఉద్యోగాలకు ఎంపిక చేయడం కూడా జరుగుతుందని వివరించారు. అక్కడి గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ అమ్మగా పిలుచుకునే నిర్మలమ్మ ఇప్పటికే మా గ్రామానికి ఎంతో చేశారని, వారికి మేమంతా ఎంతో రుణపడి ఉన్నామన్నారు. మా గ్రామంలో 100 గ ృహాలకు పీఎం సూర్య ఘర్ కింద సోలార్ ప్యానల్స్ మంజూరు చేయడం జరిగిందని, అలాగే గ్రామం మొత్తం అన్ని గ ృహాలకు సోలార్ ప్యానల్స్ ఉచితంగా అందించాలని, ఇల్లు లేని వారికి గ ృహ నిర్మాణాలు చేయించాలని ఈ విషయాలను నిర్మలమ్మ ద ృష్టికి తీసుకెళ్లాలని వ్యక్తిగత కార్యదర్శిని గ్రామస్తులు కోరడం జరిగింది. ఈ సందఠరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మా జిల్లాలో పీఎం లంక గ్రామాన్ని కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ దత్తత తీసుకొని అభివ ృద్ధి చేయడం మేమంతా వారికి రుణపడి ఉన్నామన్నారు. పీఎం లంక గ్రామం సముద్రపు కోతకు గురై ముంపుకు గురికావడంతో కనుమరుగయ్యే పరిస్థితి ఉందని గ్రామస్థుల ద్వారా తెలుసుకున్న కేంద్ర మంత్రి ప్రస్తుతం రూ.13.75 కోట్ల రూపాయల వ్యయంతో డిలైట్ కంపెనీ చేపట్టిన సముద్రపు కోత నిరోధక అడ్డుకట్ట అక్టోబర్ నాటికి నిర్మాణం పూర్తి చేయాలన్న లక్ష్యంతో పనులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. గ్రామాభివ ృద్ధికి చేసే ప్రతి పనికి గ్రామస్తుల సహకారం చాలా అవసరమని, ఇది మీ గ్రామం కోసం, మీ శ్రేయస్సు కోసం చేస్తున్న పని అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి వ్యక్తిగత కార్యదర్శి అనిరుధ్ ఎస్ పులిపాక మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ గ్రామాభివ ృద్ధికి చేపట్టిన పనుల పర్యవేక్షణకు నేడు ఢిల్లీ నుండి రావడం జరిగిందని, మీరు సమావేశంలో కోరిన అంశాలను వారి ద ృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. అనంతరం "జియో టెక్స్టైల్ ట్యూబ్ సీవాల్"" (సముద్రపు రక్షణ గోడ) నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సంబంధించిన డిలైట్ కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి ఎన్ని కిలోమీటర్ల మేర నిర్మాణం చేపట్టారు, నిర్మాణం ఎన్ని దశల్లో ఏ విధంగా జరుగుతుంది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. రక్షణ గోడ నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేయాలని కోరారు. ఈ సందఠరేలో కేంద్రమంత్రి వ్యక్తిగత సహాయకులు విషు? సింగ్, నరసాపురం ఆర్డీవో దాసిరాజు, జల వనరుల శాఖ ఎస్.ఇ నాగార్జున, ఈఈ సత్యనారాయణ, ఏఈఈ రమణ, జి ఎస్ డబ్ల్యూ అధికారి వై.దోసి రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్.ఇ రఘునాథ్ బాబు, డిలైట్ కంపెనీ సీనియర్ కన్సల్టెంట్ అభయ్ వర్మ, పెదమైన వానిలంక సర్పంచ్ కె.కనకదుర్గ, తహసిల్దార్, తదితరులు ఉన్నారు.

# ఎస్సీ కాలేజ్ బాయ్స్ హాస్టల్ లో జిల్లా ఫుడ్ సెక్రెటరీ రాజగోపాల్ అకస్మిక తనిఖీలు



కర్నూలు నంది పత్రిక.....కర్నూల్ నగరంలోని ఇందిరాగాంధీ నగర్ లో ఉన్నటువంటి ఎస్సీ కాలేజ్ బాయ్స్ హాస్టల్ లో జిల్లా ఫుడ్ సెక్రెటరీ రాజగోపాల్ శనివారం తనిఖీలు నిర్వహించారు. 12 రకాల ఆహార పదార్థాల నమూనాలను సేకరించి నాణ్యత ప్రమాణాల సేకరణ కోసం రీజినల్ లేబరటరీ గుంటూరుకు పంపించడం జరిగింది. పరీక్షల అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని వారు అధికారులకు తెలిపారు. నవ్యాంధ్రవిద్యార్థి యువజన జేఏసీ ఫిర్యాదు మేరకు ఫుడ్ సేఫ్టీ అధికారులు హాస్టల్లో తనిఖీలు నిర్వహించారు. కార్యక్రమంలో నవ్యాంధ్ర జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు ఏ అయ్య స్వామి, మాల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్, డెమొక్రటిక్ స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శరత్ కుమార్లు, మాజీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ నంబర్ ప్రభుదాస్తులు పాల్గొన్నారు.

# ఈ నెల 10న పండుగ వాతావరణంలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్

**ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలు, జూనియర్ కాలేజీల్లో కార్యక్రమాలు**

**డ్రాప్ ఔట్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దండి**

**తల్లికి వందనం ద్వారా తల్లులకు ఆర్థిక సహాయం.**

**మాతృమూర్తి గౌరవం పెంపొందించే దిశగా తల్లుల పాదాలు కడిగి పాదాభివందనం చేయించడం.**

**తల్లీ, తండ్రీ తో పాటు ప్రజా ప్రతినిధులు, పూర్వ విద్యార్థులు హాజరు కావాలి**

**ఏక్ పెడ్ మా కె నామ్ కార్యక్రమంలో భాగంగా తల్లి పేరుతో మొక్క నాటడం ఈ ఏడాది ప్రత్యేకం**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

భీమవరంచీఫ్ బ్యూరో జూలై 05, నంది పత్రిక

ఈ నెల 10న జిల్లాలో పండుగ వాతావరణంలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు గత ఏడాది కేవలం ప్రభుత్వ పాఠశాలలలోనే పేరెంట్స్ టీచర్స్ మీట్ నిర్వహించడం జరిగిందని, ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో కూడా పిటిఎమ్ సమావేశాలు నిర్వహించడానికి విస్త ృత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇది ఒక పండుగ వాతావరణంలో, సమగ్ర విద్యా అభివ ృద్ధికి దోహదపడే విధంగా నిర్వహించనున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా 1,931 ప్రభుత్వ ప్రైవేటుపాఠశాల నుండి విద్యార్థులు వారి తల్లి దండ్రులతో కలసి హాజరు కానున్నారని తెలిపారు. అలాగే ఈ ఏడాది ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో కూడా జిల్లాలో నున్న 102 జూనియర్ కళాశాలల నుండి విద్యార్థులు వారి తల్లి, తండ్రి తో సహా హాజరు కానున్నట్లు తెలిపారు. పిల్లలే ఆహ్వానాలను తల్లి దండ్రులకు అందిస్తారని, ఆహ్వానంతో పాటు ఒక ఫార్మాట్ ను కూడా ఇస్తారని, తల్లి తండ్రులు ఆ ఫార్మాట్ పై వారి అభిప్రాయాన్ని రాసి ఇస్తారని పేర్కొన్నారు. పండగలా నిర్వహించే ఈ కార్యక్రమాలలో పాఠశాల అభివ ృద్ధికి కావలసిన మౌలిక వసతుల కల్పన, విద్యార్థుల చదువు, భవిష్యత్తు, ఆరోగ్యం తదితర అంశాల పై చర్చ జరుగుతుందని, టీచర్, స్టూడెంట్, పేరెంట్స్ తో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థి గత ఏడాది సాధించిన ప్రతిభను, ఈ ఏడాది సాధించవలసిన దాని గురించి చర్చ జరుగుతుందన్నారు. ఈ సమావేశం లోపలే విద్యార్థులందరికీ వైద్య పరీక్షలు జరిపి వారి ఆరోగ్య స్థితిపై 10న వారికీ అందించే హెూలిస్టిక్ కార్డ్స్ నందు రిమార్క్స్ కాలం లో రిపోర్ట్ చేసి ఇస్తారని తెలిపారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రజా ప్రతినిధులను ఈ కార్యక్రమాలకు ఆహ్వానించడం జరుగుతుందని, అలాగే పూర్వ విద్యార్థులను, అక్కడే చదివి ఉన్నత స్థానాల్లో నిలిచిన గొప్ప




వ్యక్తులను కూడా ఆహ్వానించి సన్మానించడం జరుగుతుందన్నారు. పిల్లలలోని స ృజనాత్మకతను వెలికి తీసే పలు పోటీలను నిర్వహించడం జరుగుతుందని, అలాగే తల్లి దండ్రులకు కూడా రంగోలి, టగ్ అఫ్ వార్ , సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులను కూడా అందజేయడం జరుగుతుందని తెలిపారు. తల్లి పేరుతో ఒక మొక్క నాటడం ఈ ఏడాది థీమ్ గా తీసుకోవడం జరిగిందని, పాఠశాల ఆవరణ లో కానీ, లేదా వారి ఇంటి వద్దగానీ మొక్క నాట వచ్చునని తెలిపారు. అందుకోసం లీప్ ( ఎల్ ఈ ఏ పి ) యాప్ లో లాగిన్ అయి వారి పేరును నమోదు చేసుకోవాలని, పెరుగుతున్న మొక్కను ప్రతి ఏడాది ఫోటో తీసి యాప్ లో అప్లోడ్ చేయవలసి ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమాల పర్యవేక్షణకు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రత్యేక అధికారులను నియమించడం జరుగుతుందన్నారు.

# నెరవాటి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గ్రాండ్గా నిర్వహించిన ప్రీ-ప్రైమరీ పేరెంట్స్ ఒరియెంటేషన్ సెషన్




నంద్యాల ప్రతినిధి:: జులై 05 (నంది పత్రిక) నెరవాటి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ విద్యార్థుల తల్లిదండ్రుల కోసం ప్రీ-ప్రైమరీ పేరెంట్స్ ఒరియెంటేషన్ సెషన్ను జూలై 5న అట్టహాసంగా నిర్వహించారు.పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ మొమీన్ ఫరాయతుల్లా తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ప్రాథమిక విద్యా దశలో పిల్లలకు సరైన మార్గదర్శకత్వం ఎంత ముఖ్యమో వివరించారు. పాఠశాలలో అమలు చేస్తున్న మాంటెసరి బోధన విధానాలు, నెలవారీ విద్యా అభివ ృద్ధి కార్యకలాపాలు, పిల్లల సమగ్రాభివ ృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించారు.ఉపాధ్యాయులు, తరగతి క్రమం, బోధన విధానాలు, భాషా అభివ ృద్ధి, గణిత పునాది, సామాజిక నైపుణ్యాలు పెంపొందించే కార్యక్రమాలపై తల్లిదండ్రులకు వివరించారు.తల్లిదండ్రులు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని పాఠ శాలలో పిల్లలపై చూపించే శ్రద్ధ భోధనా విధానం తరగతి గదులు చాలా బాగున్నాయని ప్రశంసించారు.కార్యక్రమం అనంతరం పిల్లల తరగతుల సందర్శన ఏర్పాటు చేయబడింది. ఈ ఒరియెంటేషన్ సెషన్ ద్వారా పాఠశాల మరియు తల్లిదండ్రుల మధ్య బలమైన అనుబంధం ఏర్పడుతుందని, రాబోయేరోజుల్లో ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.

# ముమ్మరంగా నీటి పరీక్షలు – శానిటేషన్ పనులు ఈఓ అశ్వని కుమార్



శిరివెళ్ల :- (నంది పత్రిక) సిరివెళ్లమండల కేంద్రంలోని ప్రజలందరికీ సురక్షితమైన నీటి సరఫరా అందించేందుకు శిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీ ఒకవైపు క ృషి చేస్తునే మరోవైపు ముమ్మరంగా శానిటేషన్ పనులు కొనసాగిస్తున్నట్లు ఈవో అశ్వినీ కుమార్ తెలియజేశారు. మండల కేంద్రంలోని ఓవర్ హెడ్ ట్యాంకులు స్మాల్ స్టోరేజ్ ట్యాంకులలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ త్రిలింగేశ్వరరెడ్డి, ఈఓపిఆర్డి శ్రీనివాసుల శర్మ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ తదితర అధికారుల ఆధ్వర్యంలో శనివారం నీటి పరీక్షలు నిర్వహించినట్లు ఈవో అశ్విని కుమార్ తెలియజేశారు. గ్రామ ప్రజల ఆరోగ్యానికి పరిశుభ్రమైన తాగునీరు అందించాలన్న లక్ష్యంతో ఖర్చు నీటి పరీక్షలు చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం అయినందున భూగత ే జలాలు కలుషితమై గ్రామంలోని నీటి సరఫరా నాణ్యత ప్రమాణాలు తగ్గే అవకాశం ఉన్నందున తరచూ నీటి పరీక్షలు చేశామని అన్నారు. శిరివెళ్ల మండల కేంద్రంలోని పలు ఏరియాలలో పారిశుద్ధ్య పనులు నీటి పరీక్షలు నిర్వహించగా స్వఛతేకు నాణ్యతకు నిలువుటద్దంగా పరీక్షలు వెలువడ్డాయని ఈవో తెలియజేశారు. క్రమం తప్పకుండా ఆధునిక క్లోరినేషన్ శానిటేషన్ పనులు చేపడుతున్నామని ఈ నేపథ్యంలోనే గ్రామంలో స్వఛమైన నీరు సరఫరా అవుతున్నదని ఈవో అశ్విని కుమార్ పేర్కొన్నారు.

# ముంబైలో ఇన్వెస్టర్ కార్యాలయంపై రాజ్ థాకరే పార్టీ కార్యకర్తల దాడి.. సోషల్ మీడియా పోస్టే కారణం

మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎంఎన్ఎస్) అధినేత రాజ్ థాకరేకు సామాజిక మాధ్యమం వేదికగా సవాల్ విసిరిన ఒక ఇన్వెస్టర్, ఆ తర్వాత పరిణామాలతో వెనక్కి తగ్గారు. తన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పడమే కాకుండా, తాను రాజ్ థాకరేకు వీరాభిమానినని ప్రకటించారు. ఈ ఘటన ముంబైలో చర్చనీయాంశంగా మారింది. మహారాష్ట్రలో నివసించే ప్రతి ఒక్కరూ మరాఠీ భాష నేర్చుకోవాలని రాజ్ థాకరే చేసిన వ్యాఖ్యలపై ఇన్వెస్టర్ సుశీల్ కేడియా 'ఎక్స్'లో స్పందిస్తూ, "నేను 30 ఏళ్లుగా ముంబైలోనే ఉంటున్నాను, కానీ నాకు మరాఠీ సరిగా రాదు. మరాఠీ నేర్చుకునే ఉద్దేశం కూడా లేదు. ఏం చేస్తారో చెప్పండి?" అంటూ ఆయన సవాల్ విసిరారు. ఈ పోస్ట్ క్షణాల్లో వైరల్ కావడంతో ఎంఎన్ఎస్ కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఉదయం కొందరు ఎంఎన్ఎస్ కార్యకర్తలు ముంబైలోని సుశీల్ కేడియా కార్యాలయానికి చేరుకుని రాళ్ల దాడికి పాల్పడ్డారు. రాజ్ థాకరేకు, మరాఠీ భాషకు మద్దతుగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ దాడి జరిగిన కొద్దిసేపటికే సుశీల్ కేడియా తన వివాదాస్పద ట్వీట్ను తొలగించి, క్షమాపణలు కోరారు.

"మానసిక ఒత్తిడి కారణంగానే ఆ విధంగా స్పందించాను. మరాఠీ రాదన్న కారణంతో జరుగుతున్న హింసాత్మక ఘటనలు చూసి ఆవేశానికి లోనయ్యాను" అని కేడియా వివరణ ఇచ్చారు. రాజ్ థాకరే ఎన్నో కీలక అంశాలను ప్రస్తావిస్తారని, ప్రజల సమస్యలపై నిలబడే సత్తా ఆయనకు ఉందని ప్రశంసించారు. తాను ఆయనకు వీరాభిమానినని పేర్కొన్నారు. గతంలో థానేలో మరాఠీ మాట్లాడలేదని ఒక దుకాణదారుడిపై జరిగిన దాడిని కూడా కేడియా ఖండించారు.

# వేంపల్లిలో గత వైసీపీ ప్రభుత్వంలో ప్రారంభించి ఆగిపోయిన రోడ్డు పనులను..



**వేంపల్లి నంది పత్రిక జూలై 5** కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పరిశీలన చేసిన రాజ్యసభ మాజీ సభ్యులు నర్రెడ్డి తులసిరెడ్డి.. అనంతరం కొబ్బరి చెట్టు నాటి నిరసన తెలిపిన కాంగ్రెస్ నాయకులు.. పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు. రాజ్య సభ మాజీ సభ్యులు తులసి రెడ్డి కామెంట్స్.. వేంపల్లి లో పారిశుధ్యం పడకేసింది, అభివృద్ధి అటకెక్కింది.. వైయస్ జగన్ రెడ్డి ని నెక్స్ట్ ఎన్నికలలో ఇంటి కి పంపడం ఖాయం.. కూటమి సర్కార్ కు ఇదే హెచ్చరిక అంటూ తులసిరెడ్డి అల్టిమేటం. పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి కామెంట్స్ గత వైసిపి ప్రభుత్వం లో వేంపల్లిలో రోడ్డు పనులను ప్రారంభించారు... కూటమి ప్రభుత్వం నాయకులకు భయపడి కాంట్రాక్టర్ రోడ్డు పనులను ఆపివేశాడు.. కమిషన్ల కోసం కక్కుర్తి పడి రోడ్డు పనులు జరగకుండా కూటమి నాయకులు చేస్తున్నారు.. కొబ్బరికాయ కొట్టి కూటమి నాయకులు రోడ్డు పనులను ప్రారంభించారు.. రోడ్డు వేయడం మరిచారు.. అందుకు నిరసనగా టెంకాయ చెట్టు నాటి నిరసన తెలుపుతున్నాం..

అటు ఇటు తిరిగేటప్పుడు టెంకాయ చెట్టును చూసి రోడ్డును పూర్తి చేయాలన్న ఆలోచన కూటమి నాయకులకు రావాలి.. ఇప్పటికైనా కూటమి నాయకులు త్వరగా రోడ్డు పనులను పూర్తిచేయాలి. ఈ కార్యక్రమములో వేంపల్లి మండల అద్యక్షులు రామక ృష?, చక్రాయపేట మండల అద్యక్షులు రామాంజనేయులురెడ్డి, వేముల మండలాధ్యక్షులు వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు సుబ్రహ్మణ్యం,రమేష్,వేమా రాజా,బద్రీనాథ్,నాగరాజ,రాఘవయ్య,ఉత్తన్న, అమర్‌నాథ్ రెడ్డి, మాబు, కాసిం, గంగాధర్ రెడ్డి,ద్వారకానాథ్ రెడ్డి,నరేంద్ర,ఆంజనేయలు నాయక్,సాయి తదితరులు పాలుగొన్నారు

## రాచమల్లు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురించి తెలుసుకొని మాట్లాడాలి అని జనసేన పార్టీ నాయకుడు మాదాసు మురళి పేర్కొన్నారు.



**ప్రొద్దుటూరు నంది పత్రిక జూలై 5** నందిని ఖాత్ మార్కెట్ లోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి తన ఉనికిని కాపాడుకునేందుకే పవన్ కళ్యాణ్, కూటమి ప్రభుత్వం పై నిందలు వేస్తున్నారే తప్ప అందులో ఏ నిజాలు లేవన్నారు. గత ప్రభుత్వంలో పంచాయితీ లకు కేటాయించిన నిధులను నిర్వీర్యం చేసి పంచాయతీ పరిధిలోని పల్లెలను అభివృద్ధి కాకుండా అనగదొక్కితే పవన్ కళ్యాణ్ ఆ శాఖ మంత్రి ఆయన వెంటనే పల్లె పండుగ అనే పేరుతో 13300 పైగా పంచాయితీలకు 4500 కోట్లు విడుదల చేసినా ఘనత కూటమి ప్రభుత్వం కి చెందుతుందన్నారు. తన కుటుంబం శ్రేయస్సు ముఖ్య ము కాదని ప్రజ శ్రేయస్సు కొరకు అని తాను అడవి బాట పట్టి సమస్యలు తీర్చిన ఏకైక వ్యక్తి పవన్ కళ్యాణ్ అన్నారు. గత ప్రభుత్వంలో పూర్తి మద్య నిషేధం అంటూ, సంవత్సరానికి జాబ్ క్యాలెండర్, పింఛన్ల పెంపుతామంటూ, మోసం చేసిన ఘనత ఒక వైఎస్ఆర్సిపి పార్టీ దే అని రాచమల్లు కు తెలియదా అన్నారు. ప్రొద్దుటూరు లో ఏ సందు బంకులో అయినా తమ గుట్కా ప్యాకెట్, మట్కా బిటర్, క్రికెట్ బుకీ వంటి వ్యాపారాలు ఎవరి కనుసన్నల్లో జరిగాయో ప్రొద్దుటూరు ప్రజలకు తెలుసు అని అంధుకు ఎన్నికల్లో తగు తీర్పునిచ్చారన్నారు. అమ్మ ఒడి పేరుతో కుటుంబంలో ఒకరికి ఇస్తే తల్లికి వందనం అంటూ కుటుంబంలో ఎంత మంది ఉంటే అంతమందికి అమౌంట్ కేటాయించిన ఘనత కూటమి దే అన్నారు. ఇప్పటికైనా రాచమల్లు సంజీవం గురించి తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వీర మహిళ సంధ్య, నాయకులు సంజీవ్, హరీష్, బాల పెద్దన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## బి. ఎడ్, లా విద్యార్థులకు తరగతులే నిర్వహించకుండా, పరీక్షలేలా నిర్వహిస్తారు..?

### - వైవియు అధికారులకు ఆ కళాశాలల పై ఎందుకంత ప్రేమ...!!!




**కడప ఇన్చార్జ్ నంది పత్రిక జూలై 5** - అధ్యాపకులు వుండరు, తరగతులు నిర్వహించకున్న ఆయా కళాశాలకే మద్దతుగా వున్నా వర్సిటీ అధికారులు... పాఠశాల విద్యార్థుల భవిష్యత్తు, న్యాయ వ్యవస్థ ను కాపాడే బి. ఎడ్, లా కళాశాల పరిస్థితి ఇంత దారుణమా...!! బి. ఎడ్, లా కళాశాల పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే పరీక్షల పర్యవేక్షణంటూ అధికారుల నటనలు మానుకోవాలి. ఆర్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్ - వైవియు పరిపాలన భవనం వద్ద ఆందోళన.... యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలోని బి. ఎడ్, లా కళాశాల విద్యార్థులకు తరగతులు నిర్వహించకుండానే పరీక్షలు ఎలా నిర్వహిస్తారని %-నాళీ% రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్ ప్రశ్నించారు... శనివారం వైవియు పరిపాలన భవనం ఎదుట %-నాళీ% ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి. ఎడ్ కళాశాలలో అధ్యాపకులు వుండరు, తరగతి గదులు వుండవు ల్యాబ్ లు వుండవు, కొన్ని కళాశాల అయితే ఒక గదిలో విద్యార్థుల సర్టిఫికెట్స్ పెట్టుకొని, అక్కడే అడ్మిషన్స్ చేసుకుంటూ అదే కళాశాలగా చెప్పుకొంటారు.. కొన్ని కళాశాలకైతే బోర్డు కూడా ఉండదు... కానీ లక్షల్లాది రూపాయలు ఫీజుల పేరుతో విద్యార్థులను దోపిడీ చేస్తున్నారన్నారు. ఇంకా లా కళాశాల వైవియు పరిధి రెండు ఉండగా రెండింటిలో అడ్మిషన్స్ మాత్రమే చేసుకుంటారు, అధ్యాపకులు వుండరు, తరగతులు జరగవు, ఒక ప్రిన్సిపాల్, ఒక క్లర్క్ ఉంటాడు, వాళ్ళే యాజమాన్యం కు లక్షలాది రూ. ఫీజులు వాసులు చేసి ఇస్తారు... ఇలా బి. ఎడ్, లా కళాశాల పరిస్థితి దారుణంగా ఉంటే, పాఠశాల విద్యార్థుల భవిష్యత్తును తెర్చిదిద్దే బి. ఎడ్ విద్యను, న్యాయ వ్యవస్థను కాపాడే న్యాయ విద్యా ఇలా అధోగతి లో ఉంటే, ఆయా కళాశాలలకు గుర్తింపు ను ఇచ్చే వర్సిటీ అధికారులు ఇదంతా తెలిసి నటన చేస్తున్నారా అనిపిస్తుందని తక్షణమే దీనిపై అధికారులు స్పందించకుంటే ఇంకా భారీగా ఆందోళనలకు సిద్ధం అవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఎస్. ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటసుబ్బయ్య, నాయకులు సాహిల్, సమీర్, అర్జున్, మనసూర్, బాబాయ్య తదితరులు పాల్గొన్నారు....

## జిల్లాలో పర్యాటకాన్ని విస్తృత పరిచేందుకు అవసరమైన చర్యలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పర్యాటక శాఖ అధికారిని ఆదేశించారు.





**మొగల్తూరు చీఫ్ బ్యూరో జూలై 5 నంది పత్రిక** శనివారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పీఎం లంక పర్యటన అనంతరం పేరుపాలెం బీచ్ ప్రాంతంలోని పాత టాయిలెట్స్ ప్రాంతాన్ని, ఏపీటీడీసీ రిసార్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో పర్యాటకాన్ని ఆకర్షించేలా సముద్ర ప్రాంతం ఉందని, బీచ్ ప్రాంతాల్లో పర్యాటకాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పేరుపాలెం బీచ్ లో టాయిలెట్స్, డ్రెస్ ఛేంజింగ్ రూమ్, కాఫిటేరియా రెండు భాక్సులు నిర్మాణాలు చేపట్టేనందుకు రూ.25 లక్షల పర్యాటకశాఖ నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. బీచ్ కి వచ్చే పర్యాటకులు, కార్తీక మాసంలో వచ్చే భక్తుల అవసరాలకు అనుగుణంగా వీటిని తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. అనంతరం ఏపీటీడీసీ రిసార్ట్ ను ఆకస్మికంగా సందర్శించి నిర్వాహకులు ఏ విధంగా నిర్వహిస్తున్నారు, ఆక్యుపెన్సీ ఎలా ఉంది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. రిసార్ట్ అంతా ఒకసారి పరిశీలించి, బస చేసే గదుల వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు. పర్యాటకులకు పరిశుభ్రమైన రుచికరమైన ఆహారాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. త్వరలో వాటర్ స్పోర్ట్స్ సంబంధించి టెండర్స్ పిలవడానికి నిర?యించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంలో జిల్లా టూరిజం అధికారి ఎ. వెంకట అప్పారావు, మొగల్తూర్ తహసిల్దార్, తదితరులు ఉన్నారు.

## వైయస్సార్ ఆర్కిటెక్చర్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అనుమతి కొరకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్యరెడ్డికి విద్యార్థి యువజన సంఘాల ఐక్య వేదిక నాయకులు వినతి



**కడప ఇన్చార్జ్ నంది పత్రిక జూలై 5** గత వైసీపీ ప్రభుత్వం 2020లో కడపలో వైయస్సార్ ఆర్కిటెక్చర్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశారని, ఢిల్లీలో కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అనుమతి లేకుండానే విశ్వవిద్యాలయం కొనసాగుతుండడం ప్రస్తుత వైయస్సార్ ఆర్కిటెక్చర్ ఫైనాన్స్ విశ్వవిద్యాలయం ఉపకులపతి విశ్వనాథ కుమార్ తన పోస్టు రెన్యువల్ చేయడంలో ముందుండి సమస్యల పై ఏ రోజు కూడా ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి మరియు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడంలో విఫలమయ్యారని, సిఓఎ అనుమతి కొరకు శనివారం కడప నగరంలో పుత్తా ఎస్టేట్ లో కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష? చైతన్యరెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ విద్యార్థి యువజన సంఘాల ఐక్యవేదిక నాయకులు ఎం.అంకన్న, సుబ్బారాయుడు,జయవర్ధన్,నాగరాజు, నాగేశ్వరావు,మహేష్ లు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ ఆర్కిటెక్చర్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో ప్రస్తుతం విద్యార్థులు నాలుగు రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్నారు,మొదటి బ్యాచ్ కోర్సు పూర్తి అయిందని వారికి ఎటువంటి సిఓఏ ధ్రువపత్రం లేకపోవడంతో విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారని, 2020లో ప్రారంభమైన విశ్వవిద్యాలయం అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బామ్మర్ది ఈసీ సురేంద్రనాథ్ రెడ్డిని నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రార్ గా అర్హత లేకపోయినప్పటికీ కొనసాగించారని, ఈసీ సురేంద్రనాథ్ రెడ్డి కోసమే విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసినట్లు ఉందని అన్నారు.అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు లక్షలాది రూపాయలు అభ్యర్థులు దగ్గర నుండి తీసుకొని భర్తీ చేశారన్నారు.విద్యార్థులకు న్యాయం చేసే విధంగా ఢిల్లీలో ఉన్న కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అనుమతి పొందేందుకు చర్యలు తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

## సమస్త మానవాళి మనుగడ కోసం నీ ప్రాణాలను పన్నంగా పెట్టి ఉద్యోగం చేస్తున్న వీరుడా ఓ విలేకరి అందుకో మా అభినందనలు..!



**ఆలేరు నంది పత్రిక జూలై 5** పెరుకపోయిన అంతుచిక్కని సామాజిక రుగ్మతలను పెన్నుతో నయం చేసిన సామాజిక వైద్యుడా ఓవిలేకరి అందుకో మా అభినందనలు..! దోపిడి దౌర్జన్యాలను కలంతో అంతచేసి ప్రజ మన్ననలు పొందిన ధైర్యశాలుడా ఓ విలేకరి అందుకో మా అభినందనలు..! మహిళలపై జరుగుతున్న ప్రతీ సంఘటనలను కలంతో సమాజం ముందు వుంచుతు, వీరనారీమణుల జీవిత చరిత్రను తెలుపుతూ మహిళలో ధైర్యసాహసాలు నింపిన ఆత్మీయుడా ఓవిలేకరి అందుకో మా అభినందనలు..! అహర్నిశలు సమాజం కోసం కష్టపడే మీరు ఆయురారోగ్యాలతో పదికాలాలపాటు సంతోషంగా ఉండాలని మంచి రోజులు రావాలని కోరుకుంటూ...రచన మంజుల పత్తిపాటి. మాజీ డైరెక్టర్ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ . యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం. చరవాణి 9347042218

## నాటు సారా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు దాడులు.



### 30 లీటర్ల నాటసార సిజ్
### 300 లీ. బెల్లం ఊట ధ్వంసం
### నవోదయం 2.0 కార్యక్రమం పై ప్రజలకు అవగాహన.

**నందికొట్కూర్ జూలై 5( నంది పత్రిక)** నాటసార తయారు చేయడం, విక్రయించడం చట్ట వ్యతిరేకమని అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని నంద్యాల అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెం డెంట్ రాముడు హెచ్చరించారు. శనివారం నందికొట్కూరు పట్టణంలో ని నీలి షికారి పేట నందు నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి సూచనల మేరకు నంద్యాల అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రాముడు ఆధ్వర్యంలో నాటుసార తయారీ స్థావరాల పై దాడులు కొనసాగించారు. దాడుల్లో షికారి ముఖిండ్ర అనే వ్యక్తిని అరెస్ట్ చేసి 30 అతను వద్దనుండి 30 లీటర్ల నాటుసారా సిజ్ చేసి, 300 లీటర్ల బెల్లం పూట డ్రమ్ములను ధ్వంసం చేయడం జరిగిందని ఎక్సైజ్ సీఐ రామాంజి నాయక్ తెలిపారు. అదేవిధంగా అనంతరం ప్రజలతో సమావేశమై నవోదయ 2.0 ప్రభుత్వ కార్యక్రమం పై మెప్మా సిబ్బందితో కలిసి వారికి ప్రత్యామ్నాయ జీవన ఉపాధి లపై అవగాహన కల్పించామన్నారు. బ్యాంకు అధికారులతో సమావేశమై కాలనీ వాసులకు మహిళా సంఘంలో ఉన్న వారికి



లోన్ ఇప్పించేందుకు ఎక్సైజ్ పోలీస్ అధికారులు బ్యాంక్ అధికారులు సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా సీ ఎం ఎం శాంతకుమారి ,ఎస్ఐ జబ్బూలా హెడ్ కానిస్టేబుల్ శంకర్ నాయక్, కృపావర కుమార్, కానిస్టేబుల్ సుధీర్ కుమార్, మధుసూదన్ ప్రసాద్, శ్వేతరాణి, రమణాబి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలు తీరుస్తాం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో టీడీపీ నాయకుల సందేశం



**నంది పత్రిక వెలుగోడు:** "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమం నాలుగవ రోజు సందర్భంగా వెలుగోడు పట్టణంలోని 103, 108, 113 బూత్‌లలో ఇంటింటికి వెళ్లి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు, తెలుగుదేశం పార్టీ గైడెన్స్ తో నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు అబ్దుల్ కలాం, పట్టణ అధ్యక్షులు మోమిన్ రసూల్, మైనార్టీ నాయకులు హిదాయత్ అలీ ఖాన్, క్లస్టర్ ఇంచార్జ్ ఖలీల్ ఖాన్, వీరభద్రుడు, మీసేవ రజి, బియ్యం మున్తాజ్, బూత్ కన్వీనర్ టైలర్ సయ్యద్,నల్ల కాలువపల్లి,నూర్, దర్గయ్య, మిద్దె రహమాన్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ: మహిళలకు తల్లికి వందనం పథకం,ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, నిరుద్యోగుల కోసం మెగా డీఎస్సీ, ఇతర సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశామని పేర్కొన్నారు. ఇక మిగిలిన హామీలను సమర్థవంతంగా అమలు చేయడము ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించడమే ఈ డోర్ టు డోర్ కార్యక్రమం లక్ష్యమని టీడీపీ నాయకులు పేర్కొన్నారు.

## పెట్రోల్ బంకుల్లో వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు కలిగిన కూడా ఈ నెంబర్లకు ఫోన్ చేసి, ఫిర్యాదు చేయవచ్చు



### టేకూరి.నాగేశ్వరావు

**పామూలపాడు జూలై 5 (నంది పత్రిక):**-దేశంలోని, పెట్రోల్ బంకుల్లో వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు కలిగిన, లేక మోసం జరిగిన ఆయా కంపెనీల టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చునని పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామానికి చెందిన సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు అన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ సమాజ సేవకుడు %ఆ% వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు మాట్లాడుతూ మన భారతదేశంలోని పెట్రోల్ బంకుల్లో మంచి నీళ్లు లేకపోయినా, టాయిలెట్ వాడుకోవడానికి అవకాశం లేకపోయినా,

శుభ్రం లేకపోయినా, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ మందులు లేకపోయినా, పెట్రోలు, డీజిల్ కల్తీ జరిగినా, పెట్రోల్, డీజిల్ కొలతలు తేడా వచ్చినా, పెట్రోల్ బంకుల్లో పనిచేసే సిబ్బంది దురుసుగా ప్రవర్తించిన పెట్రోలు బంక్ యజమానిపై, సిబ్బందిపై ఫిర్యాదు చేయడానికి, పెట్రోలు సరఫరా చేసే సంస్థకు ఫిర్యాదు చేయవచ్చు అన్నారు.

ఈ క్రింది ఇండియన్ ఆయిల్-1800233555, భారత్ పెట్రోలియం-1800224344, హెచ్పిసిఎల్-18002333555, రిలయన్స్-18008919023 నెంబర్లకు ఫోన్ చేసి, ఫిర్యాదు చేయవచ్చు అన్నారు.

## సింహాచలం క్షేత్రంలో భక్తులకు తప్పిన ప్రమాదం

విశాఖ జిల్లాలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రం సింహాచలంలో పెను ప్రమాదం త్రుటిలో తప్పింది. సింహాద్రి అప్పన్న గిరి ప్రదక్షిణ కు వచ్చే భక్తుల కోసం తొలి పావంచా వద్ద నిర్మించిన భారీ రేకుల షెడ్డు ఒక్కసారిగా కుప్పకూలింది. అదృష్టవశాత్తూ, ఈ దుర్ఘటన జరిగిన సమయంలో షెడ్డు కింద భక్తులెవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలిపారు. దీంతో భక్తులు, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. గిరి ప్రదక్షిణ మార్గంలో భక్తుల సౌకర్యార్థం ఈ తాత్కాలిక షెడ్డును ఇటీవలే ఏర్పాటు చేశారు. అయితే, షెడ్డు పునాదులను కాంక్రీటుతో పటిష్టం చేయకుండా నిర్మించడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా గుర్తించారు.

## మెగా పేరెంట్స్ ఆత్మీయ సమావేశాలు విజయవంతంగా జరిగేందుకు ఏర్పాట్లు చేయాలి

**ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటే కార్యక్రమం చేపట్టాలి**

**విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు ఆత్మీయ సమావేశమునకు ఆహ్వానించాలి**

**జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి**

భీమవరం చీఫ్ బ్యూరో జూలై 5 నంది పత్రిక జూలై 10వ తేదీన జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలు, జూనియర్ కాలేజీలో నిర్వహించే మెగా పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశంకు సంబంధించి శనివారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు టి.రాహుల్ కుమార్ రెడ్డి రెవిన్యూ, విద్యాశాఖ, అటవీశాఖ, డ్వామా, డిఎం సివిల్ సప్లయ్, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందరరేగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, పాఠశాలలు, జూనియర్ కళాశాలలో ఆత్మీయ సమావేశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశాలు ఒక పండుగ వాతావరణం లో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశాలు ప్రతి ఒక్కరిలోనూ ఎప్పటికీ గుర్తు ఉండేలా ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశాలకు విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు ప్రజాప్రతినిధులు అధికారులు ఉపాధ్యాయులు, పూర్వపు విద్యార్థులును ఆహ్వానించాలన్నారు. విద్యార్థులకు హెూలీ స్టిక్ ప్రోగ్రాం కార్డులను అందించి విద్యార్థుల చదువులకు సంబంధించి తల్లిదండ్రులకు వివరించాలని అన్నారు. పాఠశాలలకు హాజరయ్యే విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు కూడా భోజన ఏర్పాట్లను చేయాలన్నారు. జిల్లాలో ఉన్న 1423 ప్రభుత్వ స్కూళ్లు, 508 ప్రైవేట్ స్కూళ్లు సంబంధించిన ప్రతి విద్యార్థికి ఒక మొక్కను నాటే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వీటికి సంబంధించిన మొక్కలను ఏర్పాటు చేసి జిల్లాలో ప్రతి మండలానికి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఫారెస్ట్ అధికారిని ఆదేశించారు. జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు ఆత్మీయ సమావేశాల్లో పాల్గొనాలన్నారు. ఈ ఆత్మీయ సమావేశాలకు విద్యార్థులు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరయ్యేలా గ్రామ, వార్డు సచివాలయం సిబ్బంది అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమం వివరాలు కొరకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ నెంబరు 8816299181 ఫోన్ చేసి సంప్రదించాలని అన్నారు. ఈ మెగా పేరెంట్స్, టీచర్స్ కార్యక్రమంనకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ ఏడి ఎన్.సత్యనారాయణ, జిల్లా ఫారెస్ట్ అధికారి డి.ఆశా కిరణ్, డ్వామా పి డి డా. కె సి హెచ్ అప్పారావు, డిఎం సివిల్ సప్లయ్ ఇన్చార్జ్ అధికారి ఎం.డి ఇబ్రహీం, ఏపీఓ ఎస్.మధు, జిల్లా కలెక్టరేట్ డిటి ఎం.సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రొద్దుతిరుగుడు పంటలో పొలంబడి శిక్షణా కార్యక్రమము

ముద్దనూరు నంది పత్రిక జూలై 5 రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ పద్ధతులను అనుసరించే విధంగా శిక్షణ అందించడమే పొలం బడి ఉదేశ్యం. రైతులను పంట సాగులో శాస్త్ర వేత్త( నిషా?తులు) గా స్వయం శక్తితో సలహాలు పాటించి పంటలు పండించే విధంగా తీర్చి దిద్దడమే పొలం బడి కార్యక్రమము ఉద్దేశ్యం అన్న వ్యవసాయ అధికారి. మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి. ముద్దనూరు మండలంలోని రాజుగురువాయపల్లె గ్రామంలో ప్రొద్దుతిరుగుడు పంటలో పొలం బడి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి తెలిపారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 30 మంది రైతులను ఎంపిక చేసి వారికి 14 వారాల పాటు , వారం వారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే విధంగా తీర్చి దిద్దనున్నట్లు తెలిపారు. రసాయనిక ఎరువుల



వాడకం తగ్గించి,సేంద్రియ పద్ధతులను అనుసరించే విధంగా ,పంట సాగులో మేలైన యజమాన్యపద్ధతులను పాటించే విధంగా రైతులకు వివరిస్తామని తెలిపారు. ప్రతి రైతును పంట సాగులో పూర్తి అవగాహన కల్పించి నిషా?తులుగా(శాస్త్రవేత్త)గా తయారు చేయడమే పొలం బడి కార్యక్రమము యొక్క ఉద్దేశ్యం అన్నారు.రైతులకు ముందుగా గ్రామ సభ ఏర్పాటు చేసి తదుపరి క్షేత్ర స్థాయిలో పంట సాగును పరిశీలించి మిత్ర పురుగులు ,శత్రు పురుగుల ఉనికిని గుర్తించే విధంగా అవగాహన కల్పించిట్లు ఏవో తెలిపారు.వేప నూనె వాడకం గురించి వివరించారు.రసం పీల్చే పురుగుల ఉధృతిని గమనించి వాటి నివారణ మార్గాలు తెలిపి పసుపు రంగు, బ్లూ రంగు జిగురు అట్టలను అమర్చుకోవాలి అన్నారు.రసం పీల్చే పురుగుల నివారణకు వేప నూనె 5 యమ్.యల్.ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి అన్నారు. పురుగుమందుల వాడకం తగ్గించే విధంగా రైతులకు తగిన సూచనలు అందించారు.పచ్చపురుగు ఉధృతి భారీ నుండి పంటను రక్షించుకోవడానికి ఎకరానికి 8 చొప్పున పక్షి స్థావరాలను ఏర్పాటు చేసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ యమ్ పి ఈ ఓ యమ్ జ్యోతి, పకృతి వ్యవసాయ విభాగం యల్.1 ఆర్.సుధ,పొలం బడి లో ఎంపిక చేసిన గ్రామ రైతులు పాల్గొన్నారు.

## దార్శనిక ప్రణాళికలతో స్వర్ణాంధ్ర సాకారానికి గట్టి పునాదులు..

- **శాఖలవారీగా వృద్ధికి అవకాశమున్న అంశాలతో జిల్లా, నియోజకవర్గ ప్రణాళికలు**
- **వనరులు, బలాలు, సవాళ్లు ఆధారంగా రూపకల్పన**
- **2047 నాటికి రూ. 18.23 లక్షల కోట్ల జిల్లా స్థూల ఉత్పత్తి (జీడీడీపీ) లక్ష్యం**
- **పశు సంవర్ధక, ఉద్యాన, ఎంఎస్ఎంఈ, పర్యాటకంపై ప్రత్యేక దృష్టి**
- **శూన్య పేదరికం నుంచి డీప్ టెక్ వరకు పది సూత్రాలకు ప్రాధాన్యం**
- **క్వాంటం వ్యాలీ అనుబంధ కార్యకలాపాలపైనా చొరవ**
- **జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, జిల్లా దార్శనిక ప్రణాళిక యూనిట్ ఛైర్మన్ సత్యకుమార్ యాదవ్**

ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో జూలై 5 నంది పత్రిక వికసిత్ భారత్‌లో స్వరా?ంధ్రకు కీలకభాగస్వామ్యం లక్ష్యంగా అందుబాటులో ఉన్న వనరులు, బలాలు, సవాళ్లు ఆధారంగా ఎన్‌టీఆర్ జిల్లా, నియోజకవర్గాల దార్శనిక కార్యాచరణ ప్రణాళికల ముసాయిదాలను తయారు చేశామని.. 2047 నాటికి రూ. 18.23 లక్షల కోట్ల జీడీడీపీని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, జిల్లా దార్శనిక కార్యాచరణ ప్రణాళిక యూనిట్ ఛైర్మన్ సత్యకుమార్ యాదవ్ అన్నారు. శనివారం ఇన్‌ఛార్జ్ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ అధ్యక్షతన జిల్లా, నియోజకవర్గ దార్శనిక ప్రణాళికలు, స్వరా?ంధ్ర పీ4 ఫౌండేషన్‌పై కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం జరిగింది. ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), గద్దె రామ్మోహన్, కొలికపూడి శ్రీనివాసరావు, బోండా ఉమామహేశ్వరరావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్, కేడీసీసీ ఛైర్మన్ నెట్టెం రఘురామ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం తదితరులు పాల్గొన్నారు. జిల్లా ప్రణాళికపై కలెక్టర్ లక్ష్మీశ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వగా ఏడు నియోజకవర్గాలకు సంబంధించిన ప్రణాళికలను ఆయా నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు వివరించారు. ఈ సందరరేగా వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో వృద్ధికి అవకాశమున్న అంశాలు, కీలక ప్రగతి సూచికలు, పర్యాటక రంగ అభివృద్ధి, ఫుడ్ ప్రాసెసింగ్, జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్‌పీవోలు), వ్యవసాయ యాంత్రీకరణ తదితరాలపై చర్చించి, ప్రణాళికల్లో చేర్చాల్సిన అంశాలపై దిశానిర్దేశం చేశారు. జిల్లాలో సగటున 18.5 శాతం వార్షిక వృద్ధి సాధనకు కార్యాచరణపై సూచనలు చేశారు. అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ సుపరిపాలనలో కీలక అధ్యాయం పీ4 అని.. స్వరా?ంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికల రూపకల్పన జరిగిందని.. వీటిని సరైన కార్యాచరణతో అమలుచేసేందుకు ఎప్పటికప్పుడు సమీక్షా సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 2023-24లో జిల్లా తలసరి ఆదాయం రూ. 3,21,651 కాగా దీన్ని 2028-29 నాటికి రూ. 6,38,946కు, 2047-48 నాటికి రూ. 62,88,851కు చేర్చాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు వివరించారు. నియోజకవర్గాల స్థూల ఉత్పత్తి, విలువ జోడింపులను పెంచడం ద్వారా జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందని.. ఇది స్వరా?ంధ్రకు దోహదపడుతుందన్న ఉద్దేశంతో ఎక్కడా లేని విధంగా నియోజకవర్గాల దార్శనిక ప్రణాళిక యూనిట్లను గౌరవ ముఖ్యమంత్రి ప్రారంభించారన్నారు. స్వల్ప, మాధ్యమిక, దీరకాలిక లక్ష్యాలను నిర్దేశించుకోవడం జరిగిందని.. వాటిని చేరుకునేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, అభివృద్ధి ఆకాంక్షితులు సమన్వయంతో పనిచేయనున్నట్లు వివరించారు. క్వాంటం



వ్యాలీ అనుబంధ కార్యకలాపాలతో పాటు ఆధ్యాత్మిక, ఎకో, నదీ పర్యాటకంపై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అనుసంధానం చేసుకుంటూ, సద్వినియోగం చేసుకొని లక్ష్యాల సాధనకు కృషిచేయనున్నట్లు తెలిపారు. ఇది తొలి అడుగు మాత్రమేనని.. ప్రగతిపై నిరంతర మదింపు ఉంటుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. నైపుణ్యాభివృద్ధి కీలకం: ఎంపీ కేశినేని శివనాథ్ యువత సుస్థిర ఉపాధి అవకాశాలు పొందేందుకు నైపుణ్యాభివృద్ధి కీలకమని..

ఆటోనగర్‌లో ఆటోమొబైల్ నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చాలా ముఖ్యమని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. నగరంలో కొత్తగా వివిధ ప్రాంతాల్లో ఈట్ స్ట్రీట్‌లు ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు దిశగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలన్నారు. పీఎం ఎఫ్ఎంఈ, పీఎం ప్రణమ్ వంటి వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా వృద్ధి లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. విజయవాడలో సేవారంగ అభివృద్ధికి పుష్కల అవకాశాలున్నాయని పేర్కొన్నారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకొని చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సమావేశంలో సీపీవో వై.శ్రీలత, నియోజకవర్గాల దార్శనిక ప్రణాళిక యూనిట్ల ప్రత్యేక అధికారులు డి.చంద్రశేఖర్, డీఎంఎఫ్ విజయకుమారి, ఎ.రవీంద్రరావు. డా. ఎం.హనుమంతరావు, పి.బాలాజీకుమార్, జి.మహేశ్వరరావు, టి.వెంకట సతీష్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, విద్యారంగ నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రం మండలంలో ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతి విద్యార్థుల ప్రభంజనం.

కేసముద్రం, జులై 05(నంది పత్రిక):సోమవారం ప్రకటించిన త్రిబుల్ ఐటీ సీట్లలో కేసముద్రం మండలంలోని 12 మంది ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు సీట్లు లభించినట్లు మండల విద్యాధికారి కాలేరు యాదగిరి తెలిపారు. ఐఐఐటి సీట్లు సాధించిన విద్యార్థులకు, కృషి చేసిన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత నాణ్యమైన విద్యా బోధన లభిస్తుందనడానికి విద్యార్థులకు లభించిన సీట్లే ఉదాహరణగా చెప్పవచ్చని అన్నారు. కల్వల మోడల్ స్కూల్ కు చెందిన 5 మంది విద్యార్థులు కొణతం మనస్విని, స్వాతి, ధరణి, మహేష్, సాత్విక్. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వలకు చెందిన ముగ్గురు విద్యార్థులు కడారి తేజస్విని, యాసారపు వెన్నెల, గూబ శివాణి, జిల్లా పరిషత్ పెనుగొండ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు సి.హెచ్. స్నేహ, ఎస్.కె.చాంద్ సలాం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ కు చెందిన ఒక విద్యార్థి రాపోలు సంతు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం విలేజ్ కు చెందిన ఒక విద్యార్థి గుండెల యశ్వంత్ లకు సీట్లు పొందునట్లు ఎంఈఓ తెలిపారు.

## భాగ్యనగరాన్ని ముంచెత్తిన భారీ వర్షం.. రోడ్లన్నీ జలమయం

భాగ్యనగరంలో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఆకస్మికంగా కురిసిన కుండపోత వర్షానికి నగరంలోని పలు ప్రధాన ప్రాంతాలు జలమయమయ్యాయి. కార్యాలయాలు, ఇతర పనుల నుంచి ఇళ్లకు తిరిగి వెళ్లే నగరవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.నగరంలోని కోఠి, బేగంబజార్, అబిడ్స్, సుల్తాన్ బజార్, బషీర్ బాగ్, నాంపల్లి, హిమాయత్ నగర్, నారాయణ గూడ, లక్డీకాపుల్, ఖైరతాబాద్, ట్యాంక్ బండ్ వంటి కీలక ప్రాంతాల్లో రహదారులు

## స్నేహితుని కూతురుకు అండగా మిత్రబృందం.

కేసముద్రం, జులై 05(నంది పత్రిక): కేసముద్రం మండల కేంద్రంలోని ఎస్ వి వి హైస్కూల్ లో 1996- 97లో 10 వ తరగతి పూర్తి చేసుకున్న మిత్రులు తమతో పాటు చదివి అనారోగ్యం కారణంగా అకాల మరణం చెందిన గాండ్ల అశోక్ కూతురు శివాని విద్యాభ్యాసానికి అండగా నిలుస్తున్నారు. 2018లో గాండ్ల అశోక్ వెంకటగిరి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందగా, అంతకుముందే అతని భార్య కూడా మృతి చెందడంతో వారి కుమార్తె శివానిని చదివించే బాధ్యత పూర్తిగా మిత్రబృందం తీసుకుని గత 6 సంవత్సరాలుగా ఆ అమ్మాయిని నర్సంపేటలోని వాళ్ళ అమ్మమ్మ ఇంటి నుండి ఒక ప్రైవేటు పాఠశాలలో చదివిస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం కూడా నర్సంపేట గీతాంజలి డిజి స్కూల్లో చేర్పించి, స్కూల్ ఫీజు, వ్యాన్ ఫీజు, నోట్ బుక్స్ తదితర వస్తువులకు సుమారు రూ.40వేలు చెల్లించినట్లు గాండ్ల అశోక్ మిత్రులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక్ మిత్రులు ఓమ సంతోష్, జలగం అనిల్, వారి గురువు రాగి సోమనరసయ్య చారి తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా అంతర్జాతీయ సహకార దినోత్సవము.



శిరివెళ్ల : (నంది పత్రిక) సిరివెళ్లమండల పరిధిలోని శిరివెళ్ల, యర్రగుంట్ల, బోయలకుంట్ల తదితర గ్రామాలలో ఉన్నటువంటి ప్రాథమిక వ్యవసాయ రైతు పరస్పర సహకార సంఘాలలో 130 వ అంతర్జాతీయ సహకార దినోత్సవాన్నీ ఘనంగా నిర్వహించారు. సిరివెళ్ల సొసైటీ సీఈఓ మహబూబ్ బేగ్ ఎర్రగుంట్లలో మధు, బోయలకుంటలో సీఈవో కానాల దస్తగిరి ఆధ్వర్యంలో రైతులు సంఘ సభ్యులు సొసైటీ కార్యాలయ సిబ్బంది పాల్గొని సహకార జెండా ఆవిష్కరణ చేసి సహకార వారోత్సవాల అవశ్యకత గురించి వివరించారు. రైతన్నల అభివృద్ధి సంక్షేమానికి సహకార సంఘాలు ఎంతగానో కృషి చేస్తున్నాయని సీఈవోలు పేర్కొన్నారు. సిరివెళ్ల సొసైటీలో సీఈవో మహబూబ్ తో పాటు క్లర్కులు నాగులయ్య హుస్సేన్ భాష, యర్రగుంట్ల సొసైటీలో సీఈవో మధు దినేష్ రెడ్డి సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు సరఫరా చేసే డైట్ టెండర్ల దరఖాస్తులను పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



భీమవరం చీఫ్ బ్యూరో జులై 5 నంది పత్రిక శనివారం కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లాలోని అన్ని ప్రభుత్వ హాస్పిటల్స్ లో రోగులకు ఆహారం సరఫరా చేసేందుకు వేసిన టెండర్ల దరఖాస్తుల సీల్ డబ్బాను ఓపెన్ చేసి దరఖాస్తుదారుల సమక్షంలోనే క్షుణ?ంగా పరిశీలించారు. ఫెసిలిటీ వైజ్ టెండర్ దారులుతో మాట్లాడివారితో సమీక్షించారు. ఈ సందరరేగా జిల్లా జాయింట్ కలెక్టర్ టీ.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని తణుకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, భీమవరం, పాలకొల్లు నరసాపురం ఏరియా హాస్పిటల్స్, ఆకివీడు, ఆచంట, పెనుగొండ, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ లోని రోగులకు ప్రతి దినం ఆహారాన్ని సరఫరా చేసేందుకు మే 25న నోటిఫికేషన్ జారీ చేసి టెండర్లు ఆహ్వానించడం జరిగిందన్నారు. జూన్ 1వ తేదీ నుండి 13వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. వీటికి సంబంధించి మొత్తం 11 దరఖాస్తులు అందాయని తెలిపారు. అందిన దరఖాస్తులను టెండర్లు సమక్షంలో ఓపెన్ చేసి పరిశీలించడం జరిగిందని అన్నారు. దరఖాస్తులు క్షుణ?ంగా పరిశీలించిన అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ అందరూ టెండర్లుకు షెడ్యూల్లో ఉన్న టర్మ్స్ కండిషన్స్ గురించి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ పి.సూర్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ భారతి, టెండర్లు, పాల్గొన్నారు.

## చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం కు చందా



బనగానపల్లె జులై 5 నందిపత్రిక నందవరం చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానంకు నందికొట్కూరు వాస్తవ్యులు మాదం తరుణ్ కుమార్ %ఁ% తులసి ప్రత్యూష వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు 30,000/- రూ చందాను డెవలప్ మెంట్ కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి సమక్షం లో ఆలయ అర్చక వేద పండితులకు అందచేశారు.

## అదనపు కట్నం, కుల దూషణల వేధింపులపై మహిళ కేసు నమోదు




రుద్రవరం ప్రతినిధి జూలై 5 (నంది పత్రిక): రుద్రవరానికి చెందిన ఓ వివాహిత మహిళ తన భర్త, అత్తమామలపై వేధింపులు, అదనపు కట్నం డిమాండ్, కులం పేరుతో దూషణల ఆరోపణలతో కేసు నమోదు చేసింది. శనివారం ఎస్సై మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎస్సై రఫీ తెలిపిన వివరాల ప్రకారం, రుద్రవరం మండల కేంద్రానికి చెందిన సదరు మహిళ ఆళ్లగడ్డకు చెందిన వ్యక్తిని తల్లిదండ్రుల అంగీకారం లేకుండా ప్రేమ వివాహం చేసుకుంది. అయితే, పెళ్లి తర్వాత భర్త తల్లిదండ్రులు, బంధువులు ఈ వివాహాన్ని వ్యతిరేకించినట్లు తెలుస్తోంది. పెళ్లి చేసుకున్న భర్త కూడా తన తల్లిదండ్రుల మాట విని, ఆమెను, ఆమె కుటుంబాన్ని వేధింపులకు గురిచేసి, కులం పేరుతో దూషించినట్లు మహిళ ఆరోపించింది. అదనపు కట్నం తెస్తేనే కాపురం చేయించుకుంటామని బెదిరించినట్లు కూడా ఆమె ఫిర్యాదులో పేర్కొంది. ఈ మానసిక, శారీరక వేధింపులతో సదరు మహిళ రుద్రవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ఆప్కాస్ కొనసాగించాలి :సిఐటియు

**- రెగ్యులరైజేషన్ లేబర్ కోడ్ల రద్దుకై**



కొత్తపల్లి - నంది పత్రిక : ఆప్కాస్ ను రద్దు చేసి ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ప్రైవేటు ఏజెన్సీల ద్వారా నియమించాలని రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనను విరమించుకోవాలని అధ్యక్షులు వి యేసురత్నం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహ నాయక్ సహాయ కార్యదర్శి స్వాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కాంట్రాక్టు ఉద్యోగులకు నష్టం కలిగించేలా లేబర్ కోడ్లను తెచ్చింది. వీటికి మన రాష్ట్రంలోని టిడిపి జనసేన వైసిపి పార్టీలు మద్దతు పలికాయి. ఆప్కాస్ పై మంత్రివర్గ సబ్ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రకటించారు. ఆప్కాసును కొనసాగిస్తామని నిర్దిష్టంగా ప్రకటన చేయలేదు. ఎంటిఎస్ అమలు చేస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాల పెంచడం సమగ్ర శిక్ష కేజీబీవీ నేషనల్ హెల్త్ మిషన్ తదితర పథకాలలో వారికి మినిమం టైం స్కేల్ అమలు రిటైర్ అవుతున్న వారికి పెన్షన్ గ్రాడ్యుటి అమలు చేయాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు నష్ట కలిగించే లేబర్ కోడ్లను రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పై డిమాండ్ల సాధనకై జూలై 9న జరుగు ఒకరోజు సమ్మెను వివిధ ప్రభుత్వ శాఖలు సంస్థలు సొసైటీలు, విద్యుత్తు ఆర్టీసీ యూనివర్సిటీలు ధార్మిక సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగులు అన్ని శాఖల సంస్థల కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్న వేతనాలు సౌకర్యాలు ఇవ్వడం లేదు ఆప్కాస్ రద్దు ద్వారా కొద్దిపాటి ఉన్న భద్రతను ప్రభుత్వం తీసివేస్తుంది. అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్లగా మార్చి మన వేతనాల పైన సామాజిక భద్రతపై కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు దాడి చేస్తున్నాయి. ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ పేరిట కాంట్రాక్టు విధానానికి తిలోదకాలు ఇస్తుంది.. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు నష్టదాయకమైన లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలి ఆప్కాసును కొనసాగించాలి అవుట్సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలి వివిధ శాఖలు మరియు సంస్థలు ప్రభుత్వ పథకాలు సొసైటీలు యూనివర్సిటీలు ధార్మిక సంస్థలోని అంద రికీ ఎంటిఏ అమలు చేయాలి. ఇచ్చిన హామీ ప్రభాకర్ అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలి. రిటర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలి పై డిమాండ్ల సాధన కోసం జూలై 9నజరిగే సమ్మెలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అందరూ పాల్గొనాలని వారు కోరారు.

# కేసముద్రంలో జులై 8న కాంగ్రెస్ భారీ బహిరంగ సభ.







**ఉప ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు హాజరు.**
**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు.**
**సభా ఏర్పాట్లు పరిశీలించిన ఎంఎల్ఏ మురళీ నాయక్.**
**సభా ప్రాంగణానికి జెన్నారెడ్డి జనార్ధన్ రెడ్డి గా నామకరణం.**
**విజయవంతం చేయాలని ఎంఎల్ఏ పిలుపు.**

కేసముద్రం, జులై 05(నంది పత్రిక): జులై 8న కేసముద్రం మండల కేంద్రంలో జరగబోయే కాంగ్రెస్ భారీ బహిరంగ సభ ఏర్పాట్లను మహబూబాబాద్ శాసనసభ్యులు డా.భూక్య మురళీ నాయక్ శనివారం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, కేసముద్రం మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి తదితర నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఎంఎల్ఏ మాట్లాడుతూ సభ ప్రాంగణానికి జెన్నారెడ్డి జనార్దన్ రెడ్డి ప్రాంగణంగా పేరు ప్రకటించారు. కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు జులై 8న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, కొండ సురేఖ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి లు హాజరవుతారని తెలిపారు. కేసముద్రం మండలంతో పాటు మహబూబాబాద్ మండలంలో నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్లను, హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కేసముద్రం పట్టణాన్ని రెండవ అతిపెద్ద పట్టణంగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారుడు, మహబూబాబాద్ మాజీ ఎంఎల్ఏ వేం.నరేందర్ రెడ్డి కృషి చేస్తున్నారని, వేం.నరేందర్ రెడ్డి కృషితో 133/11, రెండు 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్లు, 50 పడకల ఆసుపత్రి, పట్టణంలో రెండు రోడ్ల విస్తరణ, ఆదర్శ నగర్, ఎర్రగడ్డ కాలనీ, బ్రహ్మంగారి గుడి తండా కాలనీ బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారని, ఆ పనులకు ఈనెల 8న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండి, మానుకోట నియోజకవర్గంలో అధిక శాతం ఎంపిటిసి, జడ్పిటిసి స్థానాల్లో పార్టీ అభ్యర్థులు గెలుపొందే విధంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ సభ విజయవంతం చేసి రాబోయే స్థానిక సంస్థలలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలన్నారు. ఈ సభకు నియోజకవర్గ పరిధి నుంచి 15, 20వేల మందికి తగ్గకుండా జన సమీకరణ చేయాలని జిల్లా, మండల, పట్టణ, గ్రామ నాయకులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఏ మెంబర్ రావుల మురళి, సొసైటీ మాజీ చైర్మన్ బండారు వెంకన్న, మాజీ పీసీసీ సభ్యులు దస్రు నాయక్, ఇనుగుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కూరెల్లి సతీష్, బానోతు చిన్న వెంకన్న, ఘనపురం అంజయ్య, మార్కెట్ డైరెక్టర్లు, జిల్లా, పట్టణ, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకుడు మృతి మాజీ ఎమ్మెల్యే నివాళి



శిరివెళ్ల : (నంది పత్రిక) సిరివెళ్ల మండల పరిధిలోని గోవిందపల్లి గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లి పుల్లారెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల బీజేంద్ర రెడ్డి శనివారం నివాళులు అర్పించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శిరివెళ్ల మండల కన్వీనర్ ఇందూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే గంగుల వెంట వెళ్లి పుల్లారెడ్డి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు గంగుల కుటుంబం ఎల్లవేళలా అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే ఓదార్చారు.

## అహోబిలం లక్ష్మి నరసింహ స్వామివారిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర హైడ్రా కమిషనర్ ఏ వి రంగనాథ్ సతీమణి లక్ష్మీ లావణ్య..

**- స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉంది : లక్ష్మీ లావణ్య**



ఆళ్లగడ్డ, ప్రతినిధి జులై 5 నంది పత్రిక ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం లక్ష్మి నరసింహ స్వామివారిని శనివారం తెలంగాణ రాష్ట్ర హైడ్రా కమిషనర్ రంగనాథ్ సతీమణి లక్ష్మీ లావణ్య దర్శించుకున్నారు. ఆమెకు కర్నూల్ ఉమ్మడి జిల్లా మాజీ టిడిపి ఉప అధ్యక్షుడు గూడూరు సంజీవరాయుడు స్వాగతం పలికారు. ఆలయంలో ఆమె పూజలు చేసి మొక్కులు చెల్లించు కున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అహోబిలం లక్ష్మి నరసింహ స్వామివారిని దర్శిం చుకోవడం సంతోషంగా ఉందన్నారు. స్వామివారి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

## ఇసుక అక్రమ రవాణాపై అధికారులు చర్యలు తీసుకోవాలి.

**బిజెపి ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పరికిపండ్ల అశోక్.**



కేసముద్రం, జులై 05(నంది పత్రిక): ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఉచిత ఇసుక లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని బీజేపీ ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరికిపండ్ల అశోక్ కోరారు. శనివారం కేసముద్రం మండలంలో పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ కేసముద్రం మండలంలోని కాట్రపల్లి, అర్పణపల్లి, ఉప్పరపల్లి గ్రామాల గుండా ప్రవహించే వట్టి వాగు నుండి అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని, కొంతమంది వ్యక్తులు రాత్రి వేళల్లో గుట్టుచప్పుడు కాకుండా జెసీబీలతో ఇసుకను బయటకు తీస్తున్నారని పేర్కొన్నారు. ఒక్కో ట్రిప్పుకు ఐదు వేల నుంచి ఆరు వేల వరకు విక్రయిస్తున్నారని తెలిపారు. ఒకపక్క ప్రభుత్వం ఇసుకను ఇందిరమ్మ ఇండ్లకు ఉచితంగా పంపిణీ చేయాలని ఆదేశాలున్నా మరోపక్క ఇసుక బకాసురులు ఇసుకను తోడేస్తూ ఇందిరమ్మ ఇండ్లకు అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు.

## 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ.



కేసముద్రం, జులై 05(నంది పత్రిక): కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని పూలే సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు సిఐటియు, తెలంగాణ రైతు సంఘం, ఆల్ ఇండియా వ్యవసాయ కార్మిక సంఘం, ఏఐసిటియు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను విడనాడాలని, కార్మికులను కట్టు బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడులను తక్షణమే రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల తొమ్మిదిన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కావటి నర్సయ్య, గొడిశాల వెంకన్న తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు నీరుటి జలంధర్, ఏఐసిటియు జిల్లా కార్యదర్శి మంత్రిపల్లి మొగిలి, సోమారపు ఎల్లయ్య, జాటోత్ మంగీలాల్, ధరావత్ శ్రీను, యాకయ్య, జాటోతు బిచ్చ నాయక్ పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులందరూ పాల్గొనాలి.



కేసముద్రం, జులై 05(నంది పత్రిక):కేసముద్రం మండలం లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో శనివారం రాణి రుద్రమదేవి మినీ గూడ్స్ యూనియన్ సమావేశం అధ్యక్షులు అజ్మీర రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐసిటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ ఈనెల 9 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ఉన్నందున కార్మికులందరూ సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వము 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చిందని, కార్మికులు కొట్లాడి సాధించుకున్న చట్టాలను పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేయడానికి చట్టాలను మార్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం జరుగుచున్న విధానమును మార్చుకోవడానికే సమ్మె అని తెలిపారు. అసంఘటితరంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకపోవడాన్ని, అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం ఏర్పాటు చేయకపోవడాన్ని నిరసిస్తూ సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కాసు సాయి యాదవ్, కార్యదర్శి బానోతు యాకూబ్, కోశాధికారి కొడాలి సాగర్, మాజీ అధ్యక్షులు బండి సంతోష్ తో పాటు కంచ రాములు, కె.నరేష్, శ్రావణ్, గణేష్, ఎండి అమీర్, విజయ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వేముల వెంకట్ రెడ్డికి నివాళులర్పించిన నాయకులు.



కేసముద్రం, జులై 05(నంది పత్రిక):కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కేసముద్రం విలేజ్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, గతంలో నీటి తిరువా అధ్యక్షులుగా పనిచేసిన వేముల వెంక రెడ్డి దశదిన కర్మకు హాజరైన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, కేసముద్రం విలేజ్ ఉపాధ్యక్షులు కత్తెరసాల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు బైరు వెంకన్న, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు సొసకండ్ల సుభాష్ రెడ్డి తదితరులు నివాళులర్పించి, వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## వివో ఏ ఉమాదేవి పార్థివ దేహానికి నివాళు లర్పించారు... ఏపిఎం అంబమ్మ



జూపాడుబంగ్లా జులై 5 (నంది పత్రిక) మండల పరిధిలోని మండ్లేము గ్రామమునకు చెందిన మౌనిక గ్రామైక్య సంఘానికి వివో ఏ గా పని చేస్తున్నది. వివో ఏ ఉమాదేవి శనివారం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న ఏపిఎం అంబమ్మ నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో సీసీలు గాంధీ, బి నాగేశ్వరరావు, దన్ సింగ్ నాయక్, అకౌంటెంట్ రమేష్, కరుణాకర్, నాగేశ్వరరావు వివో ఏలు, తదితరులు పార్థివదేహానికి నివాళు లు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది.

## గ్రామాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం

**ఎంపీడీవో ఫణి రాజకుమారి**

సిద్ధవటం నంది పత్రిక జూలై 5 గ్రామాలను పరిశుభ్రంగా పెట్టుకునే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని గ్రామ ప్రజలకు అవగాహన నిర్వహించారు మండలంలోని భాకరాపేట గ్రామంలో శనివారం ఎంపీడీవో ఫణి రాజకుమారి మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా పెట్టుకునే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని గ్రామం పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యంగా ఉంటామని చిరు దుకాణాల వ్యాపారస్తులు ప్లాస్టిక్, వంటి పదార్థాలు డస్ట్ పిన్ లో వేసి గ్రామంలోకి వచ్చే గ్రీన్ అంబాసిడర్ వాహనం, లో వెయ్యాలని ఆమె సూచించారు శివునిపల్లి, మిట్టపల్లి, పేరయ్య గారి పల్లె బాకరాపేట గ్రామాల్లో పరిశుభ్రతను పాటించే విధంగా బ్లీచింగ్ పిచికారీ చేసి ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించామని ఎంపీడీవో ఫణి రాజకుమారి తెలిపారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ పంచాయతీ సెక్రెటరీ సంధ్య, హరిత రాయబారులు పాల్గొన్నారు

## ఎండిన కుందూనది... నీటికోసం రైతుల ఎదురుచూపు

**శ్రీశైలం జలాశయంలో 870 అడుగులకు చేరిన నీటి మట్టమ్**

**అయినా తెరచుకొని పోతిరెడ్డి పాడు గేట్లు**



బనగానపల్లె జులై 5 నందిపత్రిక కుందూనది నీరులేక ఎండిపోయింది. దింతో రైతులు నారుమాళ్ళు పొసేందుకు నీటికోసం ఎదురుచూస్తున్నారు ప్రస్తుతం శ్రీశైలం జలాశయం లో పోతిరెడ్డిపాడు గేట్లు ఎత్తే నీరు వచ్చినప్పటికి గేట్లు మాత్రం ఎత్తడంలేదు. ఈ ఏడాది జూన్ నెలనుండే మహారాష్ట్ర, కరా?టక రాష్టాల్లో వర్షాలు కురియడంతో పైనున్న ఆల్మట్టి, నారాయణపూర్,జూరాల ప్రాజెక్టు లు నిండాయి. దింతో పైనినుండి వస్తున్న వరదను కిందికి వదలు తున్నారు. దింతో శ్రీశైలం జలాశయం ప్రాజెక్ట్ జులై మొదట్లోనే నిండుకుండల మారింది. శ్రీశైలం జలాశయంలో నీరు ఉన్నప్పటికీ రాయలసీమ ప్రాజెక్టులకు నీరు విడుదల చేయడం లేదని రైతులు వాపోతున్నారు.నారుమళ్లు వేసే సమయంలో నీరు వదలాలి అని రైతులు కోరుతున్నారు.

## విద్యుత్ షాక్ తో దున్నపోతు మృతి



అమరాపురం (నంది పత్రిక) జులై 05: మండల పరిధిలోని కెంకెర గ్రామం ఎస్సీ కాలనీ నందు విద్యుత్ షాక్ తో దున్నపోతు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు విద్యుత్ స్తంభం నుండి నేలకు ఉన్న స్టే (బిగి) వైరు కు దున్నపోతు కొమ్మును ఆనుంచి విద్యుత్ షాకుకు గురి అయి ఉంటుందని స్థానికులు తెలియజేశారు. ఏది ఏమైనప్పటికీ ఓ మూగ జీవి విద్యుత్ షాక్కు గురైంది. మృతి చెందిన విషయం తెలుసుకున్న స్థానికులు మనిషి ప్రాణాలు విద్యుత్ శాక్ కు గురి అయి ఉంటే ఓ పెద్ద ప్రణాపాయం జరిగి ఉండేదన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాల పై విద్యుత్ అధికారులు ఎప్పటికప్పుడు ఇలాంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు చేపట్టి వన్య ముగ, మానవ ప్రాణాలు కాపాడాలని స్థానికులు తెలిపారు.

## టిడిపి కె ఎస్ ఎస్ ఎంపిక సమావేశం



ఒంటిమిట్ట నంది పత్రిక జూలై 5 టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీలో కుటుంబ సాధికార సారధుల పేరట కొత్త వ్యవస్థకు శ్రీకారం చుట్టిందని రాజంపేట నియోజకవర్గం రెగ్యులర్ అబ్జర్వర్ చిట్టిబాబు అన్నారు. మండల కేంద్రమైన ఒంటిమిట్ట మయూర గార్డెన్స్ నందు శనివారం ఒంటిమిట్ట తెలుగు తమ్ముళ్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో అందరికీ సమన్యాయం ఉంటుందని, ఒకరు పెద్ద ఒకరు చిన్న కాదని అన్నారు. సమన్వయంగా వ్యవహరించి సమావేశాన్ని విజయవంతం చేశారు. పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వారికే ప్రాధాన్యత ఉంటుందన్నారు. ప్రతి 25 కుటుంబాలకు ఈ సాధికార సారధులు ఇన్చార్జిలుగా వ్యవహరిస్తారన్నారు. ఇకపై పార్టీలో ఉన్న సెక్షన్ ఇన్చార్జి అందరినీ కుటుంబ సాధికార సారదులుగా పిలుస్తారని తెలిపారు. సాధికార సారదులుగా మహిళలకు సమ ప్రాధాన్యం ఇస్తామని అధినేత చంద్రబాబు నాయుడు వెల్లడించాలన్నారు. ఆర్థిక అసమానతలు తొలగించేలా ఈ సారథులు పని చేస్తారని అన్నారు. పార్టీలో ఉన్న సెక్షను ఇన్చార్జులు అందరినీ కుటుంబ సాధికార సారదులుగా పిలుస్తామని తెలిపారు. ప్రతి కుటుంబానికి న్యాయం చేసేందుకే ఈ విభాగం పని చేస్తుందని పేర్కొన్నారు. 25 వేల ఓట్లకు ఓ క్లస్టర్ గా తీసుకుంటామని, 5వేల ఓట్లకు ఒక యూనిట్ గా నిర?యిస్తామని తెలిపారు. 50 నుంచి 100 ఓట్ల కోసం ఓ కుటుంబ సాధికార సారధిగా నియమించే ప్రయత్నాలు చేస్తున్నట్లు వారు వెల్లడించారు. ఒంటిమిట్ట మండలంలోని టిడిపి నేతలు అందరూ కలిసికట్టుగా పని చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వారికి కేసీసీలో ప్రాధాన్యత లభించడం జరుగుతుందని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు అన్నారు. సమావేశానికి హాజరైన తెలుగు తమ్ముళ్లు అడిగిన ప్రశ్నలకు అబ్జర్వర్ చిట్టిబాబు కూలంకుషంగా ప్రతి విషయాన్ని వివరించారు. సమావేశానికి హాజరైన తెలుగు తమ్ముళ్లు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి, మండల అబ్జర్వర్ ఈశ్వరప్ప, టిడిపి మండల అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి యూనిటీ ఇన్చార్జ్ కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, క్లాస్ వన్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్ వి రమణ, మాజీ రాష్ట్ర డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య, ఎంపీపీ ప్రతినిధి నల్లగొండ వెంకటసుబ్బారెడ్డి, బొడ్డే రమణ ఒంటిమిట్ట మండల పరిధిలోని టిడిపి నేతలు పాల్గొన్నారు.

## 33 కెవి విద్యుత్తు లైన్ ఏర్పాటును మార్చండి



అమరాపురం నంది పత్రిక జులై 05: ఆదర్శ పాఠశాల సమీపంలో ఉన్న 133 కెవి విద్యుత్ స్టేషన్ నుండి వలస 33 కెవి సబ్ స్టేషన్ వరకు కేంద్ర ప్రభుత్వ నిధులతో ప్రత్యమ్నయ విద్యుత్తు లైన్ ఏర్పాటుకు నిధులు మంజూరు అయినాయి. అయితే ఇందిరమ్మ కాలనీలోని సిరా రోడ్డు ఇండ్ల మధ్యలోనే 33 కెవి లైన్ ఏర్పాటుకు సంబంధిత కాంట్రాక్టర్ పనులను ప్రారంభించారు. ప్రస్తుతం సిరా అమరాపురం ప్రధాన రహదారి గుండా తహసిల్దార్ కార్యాలయం వరకు రోడ్డు ప్రక్కనే 33 కెవి విద్యుత్ లైన్ ను ఏర్పాటు చేయడానికి అక్కడక్కడ విద్యుత్ సంపాదన వేయడం జరిగింది. భవిష్యత్తులో ప్రస్తుతమున్న డబల్ రోడ్డును ఫోర్ లైన్ రోడ్డుగా మార్చే అవకాశాలు ఉన్నందున విద్యుత్తు అధికారులు తక్షణం ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యామ్నాయ మార్గం ద్వారా విద్యుత్ లైన్ ను ఏర్పాటు చేయాలని యువకులు పేర్కొన్నారు. అధికారులు పరిశీలించేవరకు పనులను నిలిపివేయడం జరిగిందని పేర్కొన్నారు. విద్యుత్తు ఏఈ సిద్దేశ్వర మాట్లాడుతూ వలస సబ్ స్టేషన్ కు ఏర్పాటు చేస్తున్న 33 కెవి విద్యుత్ లైన్ ఏర్పాటును ఇందిరమ్మ కాలనీ వద్ద వచ్చి పరిశీలిస్తామని తెలిపారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి: డాక్టర్ భార్గవ్

అమరాపురం (నంది పత్రిక) జూలై 05: మండల పరిధిలోని హేమావతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు స్థానిక బిసి బాలుర వసతిగృహం నందు శనివారం డాక్టర్ భార్గవ్ విద్యార్థినీ విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. వారు మాట్లాడుతూ డెంగ్యూ మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ఎక్కువ అయ్యే అవకాశాలు ఉన్నాయని అలానే ఇంటి నివాసాల చుట్టూ పరిశుభ్రతను అలవర్చుకొని, ఎప్పటికప్పుడు బీచింగ్ పౌడర్ మరియు పొగ వేసుకుంటూ దోమల నివారణ చేపట్టాలని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం ప్రథమ చికిత్స కిట్స్ పెట్టెను ను బిసి హాస్టల్ నందు ఏర్పాటు చేసినట్లు వార్డెన్ వెంకటరమణ తెలిపారు. విద్యార్థులు చేతులు సబ్బుతో శుభ్రం చేసుకుని భోజనం చేయాలని, ప్రతిరోజు స్నానం చేసి ఉతికిన బట్టలు వేసుకుంటూ పరిశుభ్రత పాటించాలని వారు తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి స్వాతి, సూపర్వైజర్ ఈశ్వరమ్మ, ఆశా గీతమ్మ, హాస్టల్ అటెండర్ దాసప్ప పాల్గొన్నారు.



# ఆసరా పెన్షన్ లో 16 రూ,లు పోస్ట్ ఆఫీస్ వారు స్వాహా..

**ములుగు జిల్లా బ్యూరో ( నంది పత్రిక) జులై 5 :** ములుగు జిల్లా వ్యాప్తంగా పంపిణీ చేస్తున్న ఆసరా పెన్షన్ల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం వ ృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ప్రతి నెలా రూ. 2016 లు, శారీరక, మానసిక వైకల్యం కలిగిన వారికి రూ. 3016 లు పంపిణీ చేస్తోంది. జిల్లా వ్యాప్తంగా క్రమం తప్పకుండా పోస్టాఫీసుల ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేస్తోంది. వీటిని సక్రమంగా లబ్ధిదారులకు పంపిణీ చేయాల్సిన పోస్టల్ సిబ్బంది ఆసరా పెన్షన్లలో తమ వాటాను కట్ చేసుకుని అనధికారిక కోత విధిస్తున్నారు. అడ్డగోలుగా దోచేసుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రూ. 2016 ల పెన్షన్ డబ్బుల్లో కొందరు పోస్ట్ ఆఫీస్ సిబ్బంది పైన ఉన్న రూ. 16లు చిల్లర లేవనే కారణంతో కొందరు నొక్కేస్తుంటే మరికొందరు ఆసరా పెన్షన్లలో రూ. 16 లు తమ కోసమే నన్న హక్కుతో నొక్కేస్తున్నారు. ఆసరా పెన్షన్ దారులు పోస్టల్ సిబ్బంది చేస్తున్న దోపిడీని ప్రశ్నిస్తే మరుసటి నెల నుండి లబ్దిదారులకు ఇబ్బందులతో చుక్కలు చూపిస్తున్నారు. పెన్షన్ ఇచ్చేటపుడు వేలి ముద్రలు రావడం లేదని, డబ్బులు అయిపోయాయని, ఈరోజుకింతే మాత్రమే పంపిణీ చేస్తున్నామని సాకులు చూపుతూ ఇబ్బందులు పెడుతున్నారు. దీంతో అనవసరంగా పోస్టల్ సిబ్బందితో తంటాలెదుర్కోవడం ఎందుకనే ఉద్దేశంతో వారు ఇచ్చినంతే తీసుకుని సరిపెట్టుకుంటున్నామని కొందరు లబ్దిదారులు చెబుతున్నారు. పేరుకు రూ. 16 లు చిన్న మొత్తమే అయినప్పటికీ ప్రతినెలా జిల్లా వ్యాప్తంగా దాదాపు కొన్ని లక్షల పైచిలుకు పైనే నొక్కేస్తున్నారని అనధికారిక లెక్కల అంచనా. కొన్ని సంవత్సరాల కాలంగా ఈ ఆసరా పెన్షన్లు కోత కొనసాగుతోంది.. జిల్లాలో ఆసరా పెన్షన్లలో పోస్టల్ సిబ్బంది విధిస్తున్న అనధికారిక కోత కొత్తగా విధించడం లేదని, కొన్ని సంవత్సరాల కాలంగా ఈ కోతల కార్యక్రమం కొనసాగుతోందని ఆసరా పింఛన్ దారులు అంటున్నారు. తమకు పోస్టల్ సిబ్బందికి ఎదురు చెప్పే ధైర్యం లేదని కొందరు వ ృద్ధ మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తుండటం గమనార్హం. ఏదో కొర్రీలు పెట్టి పెన్షన్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుంటే ప్రతినెలా అవసరమైన మందులు కొనడానికి కూడా డబ్బులు ఉండకుండా ఇబ్బందులు పడుతున్నామని వారంటున్నారు. పెన్షన్లు ఇవ్వడం ఆపేస్తే ఆ నెలలో లేనిపోని ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయని అందుకే నోరు నొక్కేసుకుని ఇచ్చినంత తీసుకుంటున్నామని వ ృద్ధులు, వితంతు, ఒంటరి మహిళలు చెబుతున్నారు. మాకు కూడా అలవాటైపోయిందని, మొదట్లో కొంచెం బాధేసేదని, కోపం కూడా వచ్చేదన్నారు. కానీ,



ఇప్పుడు పోతే పోనీలే రూ. 16 లే కదా అని సరిపెట్టుకుంటున్నామని లబ్దిదారులు చెపుతుండటం గమనార్హం. రాష్ట్ర ప్రభుత్వము 2016 రూపాయలు పంపుతుందా లేదా పంపిస్తే పోస్ట్ ఆఫీస్ వారు ఎందుకు రూ 2000 పంపిణీ చేస్తున్నారు. పోస్ట్ ఆఫీస్ వారు ప్రతి లబ్ధిదారుల దగ్గర 16 రూపాయలు నొక్కేస్తుంటే ఎలా? ప్రభుత్వ అధికారులు ఏం చేస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వ అధికారులు మేల్కొని లబ్ధిదారులు న్యాయం చేయగలరని కోరుచున్నారు.

# ఈనెల 10న జిల్లావ్యాప్తంగా 'మెగా పేరెంట్స్ మీట్



### జిల్లాలోని 2,368 పాఠశాలల్లోనూ, మరియు 140 జూనియర్ కళాశాలల్లో మెగా పేరెంట్స్ మీట్ నిర్వహణ ఏర్పాట్లు కార్యక్రమంలో అందరూ భాగస్వాములై విజయవంతం చేయాలి- ప్రెస్ మీట్ లో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

**ఏలూరుచీఫ్ బ్యూరో, జులై, 5 : నంది పత్రిక** ఈనెల 10వ తేదీన ఏలూరు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నిర్వహించనున్న 'మెగా పేరెంట్స్ మీట్' ను సమాజంలోని అన్ని వర్గాలవారు భాగస్వాములై విజయవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక కలెక్టర్లోని గౌతమీ సమావేశపు హాలులో శనివారం సాయంత్రం 'మెగా పేరెంట్స్ మీట్' నిర్వహణ ఏర్పాట్లను పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ తెలియజేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో సమూల సంస్కరణలలో భాగంగా మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్(పి టి ఎం) నిర్వహణకు శ్రీకారం చుట్టిందని, జూలై 10 న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటుఎయిడెడ్, ప్రైవేట్ అన్ ఎయిడెడ్, జూనియర్ కళాశాలలో మెగా పిటిఎం 2.0 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థుల విద్యా పురోగతి కోసం ప్రజల భాగస్వామ్యం ముఖ్యంగా తల్లితండ్రుల పాత్ర మెగా పిటిఎంలో కీలకమన్నారు. మెగా పిటిఎం ద్వారా తల్లితండ్రులు, ఉపాధ్యాయులు మరియు పాఠశాలల మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి వేదికగా పనిచేస్తోందని, విద్యా పురోగతి, ప్రవర్తన సామజిక సమస్యల గురించి అవగాహన చేసుకోవడానికి మెగా పిటిఎం దోహద పడుతుందన్నారు. జిల్లాలో 1810 ప్రభుత్వ, 558 ప్రైవేట్ పాఠశాలలు మొత్తం 2,368 పాఠశాలల్లోనూ, మరియు 140 జూనియర్ కళాశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని, . 2,368 స్కూల్స్ లో నీ 2,90,545 మంది విద్యార్థులు మరియు 140 జూనియర్ కళాశాలల్లోని 35,920 మంది విద్యార్థులు పాల్గొంటారన్నారు. 'మెగా పేరెంట్స్ మీట్' లో ముందుగా విద్యార్థులతో రూపొందించబడిన ఇన్విటేషన్ తో అతిధులను ఆహ్వానించడం జరుగుతుందన్నారు. అనంతరం తల్లితండ్రులు, పిల్లలు, ఉపాధ్యాయులతో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, పిల్లలతో అమ్మ పేరుతో మొక్క నాటడం కార్యక్రమం ద్వారా లక్షా 64 వేల 170 మొక్కలను నాటించడం జరుగుతుందని, వీటిని మూడు నెలల పాటు ఆయా విద్యార్థులు పరిరక్షించడం జరుగుతుందన్నారు. మొక్కలు నాటిన విద్యార్థులకు గ్రీన్ పాస్పోర్ట్ అందించడం జరుగుతుందన్నారు. ఫోటో బూత్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, వాటిలో తల్లితండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఫోటో సెషన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అమ్మ ప్రాముఖ్యతను గొప్పతనాన్ని తెలియజేయటానికి ఏర్పాటు చేసిన తల్లికి వందన కార్యక్రమం ద్వారా విద్యార్థులు వారి తల్లుల పాదాలకు పువ్వులను సమర్పించి నమస్కారం చేసే కార్యక్రమం చేయడం జరుగుతుందన్నారు. భోజనానంతరం ఉపాధ్యాయులతో తల్లితండ్రులు విద్యార్థుల విద్యా ప్రగతి, సామజిక ప్రవర్తన, తదితర అంశాలపై చర్చిస్తారన్నారు. ఆసక్తిగల విద్యార్థులు మొక్కలు సరఫరా చేయడానికి నమోదు చేసుకోవడానికి ' ఎల్ఈఏపీ యాప్' అందుబాటులో మానసిక ఆరోగ్యం,సైబర్ క్రైమ్ పై అవగాహన, డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సందేశాలు, పిల్లల పురోగతిపై ఇంటరాక్టివ్ సెషన్లు ఉంటాయన్నారు. జిల్లలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'మెగా పేరెంట్స్ మీట్' ని అన్ని వర్గాల వారు విజయవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. బడిబయట పిల్లలను బడిలో చేర్పించేందుకు రానున్న 15 రోజులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. ఇందుకోసం గ్రామ,మండల, జిల్లా స్థాయిలలో కమిటీలను ఏర్పాటుచేయడం జరిగిందని, గ్రామ, మండల స్థాయిలలో విద్యా శాఖ, రెవిన్యూ, ఎంపిడిఓ లకు బాధ్యత అప్పగించడం జరిగిందన్నారు. గత సంవత్సరం అంగన్వాడీ కేంద్రాల నుండి 5 సంవత్సరాల వయస్సు నిండిన పిల్లలు ఏ ఏ పాఠశాలలో ప్రవేశం పొందారో తెలుసుకుని, ఇంకా ప్రవేశం పొందని వారి వివరాలు తీసుకుని, వారిని కూడా పాఠశాలకు పంపించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతి గ ృహాలలో టాయిలెట్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. బాలకార్మికులు , వీధి బాలలను గుర్తించి వారిని కూడా వారి వయస్సును అనుసరించి ఆయా తరగతులలో చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వెట్రిసెల్వి తెలియజేసారు. ఈ సమావేశంలో ఆర్ఐ ఓ యోహాన్, సమగ్ర శిక్షా అభియాన్, విద్యా శాఖకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన




**ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 5, నంది పత్రిక** కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా సూచనలతో ప్రతి శనివారం రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం లో భాగంగా ఆళ్లగడ్డ డీఎస్పీ కే. ప్రమోద్ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ సబ్డివిజన్ పరిధిలో శనివారం రోడ్డు భద్రత అలాగే ట్రాఫిక్ అవగాహన సమావేశం, కార్యక్రమాలు నిర్వహించారు. ఆళ్లగడ్డ పట్టణం లోని ప్రజ్ఞ కళాశాలలో పట్టణ సీఐ యుగంధర్ విద్యార్థిని, విద్యార్థులకు రోడ్డు భద్రత అలాగే ట్రాఫిక్ నియమ నిబంధనల పై అవగాహన కల్పించారు. అలాగే ఆళ్లగడ్డ రూరల్ ఎస్సై వర ప్రసాద్ హైవేపై ప్రయాణికులకు హెల్మెట్ ధరించడంపై అలాగే రోడ్ సేఫ్టీ జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. సిరివెళ్ళ సీఐ దస్తగిరి బాబు, ఎస్సై చిన్న పిరయ్య లు హైవేపై వాహనదారులకు హెల్మెట్ అవసరం, ప్రయాణ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా వారు ప్రజలకు ట్రాఫిక్ నియమాలు, మోటార్ వెహికల్స్ చట్టం, అలాగే ప్రయాణ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ప్రత్యేకంగా అధిక ప్రయాణికులతో ఆటోలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించ్చారు.

## సి ఎం రిలీఫ్ ఫండ్ బాధితులకు వరం ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ



**ఆళ్లగడ్డ చీప్ బ్యూరో జులై 5, నంది పత్రిక** సీఎం రిలీఫ్ ఫండ్ బాదితులకు వరం లాంటిదని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ అన్నారు. శనివారం తమ కర్యాలయం లో బాధితులకు సి ఎం సహాయక నిధి కింద నారా చంద్రబాబు నాయుడు మంజూరు చేసిన లక్ష రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబాలకు పంపిని చెశారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, సీఎం నారా చంద్రబాబు నాయుడు లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పి జి ఆర్ ఎస్ ) మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిలకు విస్తరణ



**ఏలూరుచీఫ్ బ్యూరో, జూలై 5: నంది పత్రిక** ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజల ద ృష్టికి మరింత చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీర్స్) సేవలను సోమవారం 7.7.2025 మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో జూలై 7వ తేదీ సోమవారం ఉదయం 10.00 గంటల నుంచి యధావిధిగా పిజి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించబడుతున్నారు. ఇప్పటివరకు జిల్లా స్థాయిలో అమలవుతున్న ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను ప్రభుత్వం ఇప్పుడు వికేంద్రీకరించింది. ఇది ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల కార్యాలయాల్లో, డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చు. అలాగే, ఇంటి నుంచే ఆన్లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్సైట్: ఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే, 1100 (డబుల్ వన్ డబుల్ జీరో) టోల్ఫ్రీ నంబర్కు కాల్ చేయవచ్చు. ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, సమయానుకూలంగా పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు గుర్తించి పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని ఆమె కోరారు.

## ములుగు జిల్లా కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద డివైఎఫ్ఐ నాయకుల నిరసన

### డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కలువల రవీందర్




**ములుగు జిల్లా బ్యూరో ( నంది పత్రిక) జూలై 5 :** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేయాలని రాష్ట్ర సచివాలయం ను ముట్టడించించిన డి వై ఎఫ్ ఐ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నేడు (డివైఎఫ్ఐ) భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన తెలియజేయడం జరిగినది. అనంతరం డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కలువల రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలులోకి వచ్చే ముందు యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నిస్తే యువకులను అరెస్టులు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సమంజసం కాదని అదేవిధంగా అన్ని ప్రభుత్వ రంగాలలో ఉన్నటువంటి ఖాళీలను జూన్ రెండు లోపు జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేసి డిసెంబర్ 31 లోగా ఖాళీలను భర్తీ చేస్తామని చెప్పి నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భ ృతి 4000 ఇస్తామని చెప్పి ఇప్పుడు యువతకు ఇచ్చిన హామీల తుంగలో తొక్కుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి భవిష్యత్తులో యువత కచ్చితంగా బుద్ధి చెప్తారని ఆయన అన్నారు ప్రశ్నించే గొంతుకలను నొక్కడం సరికాదని ప్రశ్నించడం లేకపోతే అభివ ృద్ధి అనేది ఆగుతుందని ఇది తెలియకపోవడం ప్రభుత్వానికి సిగ్గుచేటు ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు చింతరాజు, మండల కమిటీ సభ్యులు కోడెపాక చంటి, బల్గూరి హరీష్, మండపల్లి భరత్, రాజు, కన్ని తదితరులు పాల్గొన్నారు.

## ట్రంప్ సుంకాల ఎఫెక్ట్.. రాహుల్ గాంధీకి పీయూష్ గోయల్ కౌంటర్

అమెరికా విధించనున్న సుంకాల గడువు సమీపిస్తున్న వేళ ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ మధ్య రాజకీయ వేడి రాజుకుంది. ప్రధాని మోదీ ఈ విషయంపై మౌనంగా ఉన్నారంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన విమర్శలపై కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ తీవ్రంగా స్పందించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాలు జాతీయ ప్రయోజనాలను పక్కన పెట్టి ఇతర దేశాలతో ఒప్పందాలు చేసుకున్నాయని ఆయన ఆరోపించారు. శనివారం పీయూష్ గోయల్ మాట్లాడుతూ "ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి దేశ ప్రయోజనాలే అత్యంత ముఖ్యం. బలహీనంగా ఉన్న దేశాన్ని బలమైన, అభివ ృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు ప్రధాని కృషి చేస్తున్నారు.

## ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే

### బహుజన్ సమాజ్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాడపాక రాజశేఖర్ వర్మ

**ములుగు జిల్లా బ్యూరో ( నంది పత్రిక) జూలై 5 :** గోవిందరావుపేట మండలం,చల్వాయి గ్రామానికి చెందిన చుక్క రమేష్ ది ప్రభుత్వ హత్యేనని అన్నారు. చల్వాయి సమాచారం గ్రూప్ లో గత 2 నెలల నుండి ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు రాలేదని అడుగగా కొంతమంది కాంగ్రెస్ నాయకులు ఫోన్ చేసి భయపెట్టడం,వేధించడం ద్వారానే మనస్తాపంతో మరణించాడు.. ఉదయాన్నే అతడు చనిపోయిన సమాచారాన్ని పోలీస్ లు తెలుసుకొని ఎంక్వైరీ చేయగా. కాంగ్రెస్ బడా నాయకులు అధికార దాహం లో ఉండి సామాన్య ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు... అలాగే అప్రకటిత ఎమర్జెన్సీ ప్రకటించడం విడ్డూరం అని అన్నారు. కాంగ్రెస్ తో పాటు %దీ=ా,ఎయిజూ% పార్టీలు కూడా రమేష్ చావుకు కారణం అని రాజశేఖర్ వర్మ అన్నారు.. ఇన్నిరోజు మాట్లాడని పార్టీలు రమేష్ మరణించాక వారి రాజకీయ లబ్ధికోసం మాట్లాడుతున్నారని అన్నారు. వారికి %దీ=ా,దీభీ% పార్టీలకు నిజంగా ప్రజలపై ప్రేమ ఉంటే అర్హులకు ఇండ్లు రాలేదని ఎందుకు ఉద్యమాలు చేయలేదో సమాధానము చెప్పాలని అన్నారు.. అప్పుడే పేదల గురించి మాట్లాడితే ఈ రోజు రమేష్ చనిపోకపోయేవాడు కాదు అని వాటికి %దీ=ా%,బీజేపీ కూడా కారణమే అని రాజశేఖర్ వర్మ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇస్తుంది. చనిపోయిన రమేష్ కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందచేసి ఆ యొక్క కుటుంబానికి పక్కా ఇల్లు కట్టించి న్యాయం చేయాలని కోరారు. లేని యెడల మీరు 7 వ తారికున చేసే కార్యక్రమాన్ని అడ్డుకొని తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. అసలైన నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని అన్నారు.. ఈ కార్యక్రమం లో బహుజన్ సమాజ్ పార్టీ(%దీ=ూ%)జిల్లా ఇంచార్జి మైస సతీశ్,జిల్లా ఉపాధ్యక్షులు యాసం సిద్దార్థపూలే,,జిల్లా కార్యదర్శి కలువల నరేష్,పుల్యాల క ృష?,,బహుజన కళాకారుడు పోరిక శ్యామలా నాయక్,జిల్లా నాయకులు సమ్మయ్య,అర్జున్ పాల్గొన్నారు...



## వినూత్న అగ్రిటెక్ వారి నాణ్యత మైన ఉత్పత్తులు భూమికి బలం రైతుకు లాభం

**ఎమ్మిగనూరు నంది పత్రిక జూలై 5** పంట సాగులో రసాయనిక ఎరువులు అధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం అవుతున్నాయి. రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె.కిరణ్ కుమార్ పెర్కొన్నాడు. కర్నూల్ జిల్లా, ఎమ్మిగనూరు మండలంలోని ఎర్రకోట, కడిమెట్ల గ్రామాలలో ఆయన " రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ %జమీా%, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ %××%, టర్బో %××, ఖ+ఖీ%6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (%గ33%యా%15%), అవనీ న్యూట్రిసోల్ (%ఖమీా%-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివ ృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెకెఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అయిన %+వీ% శ్రీనివాస రెడ్డి,మరియు %ూావీ% లింగన్న, %ూా% శేఖర్ %ఖ% కిరణ్ కుమార్ మరియు గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.




printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GSTIN 37AMRPM5719R1ZX EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id:nandipatrika@gmail.com